01-03Pg1exHMNWJQEBPRCKLT.qxd:01-03Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:21 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

1-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 29 పేజీలు: 16 వెల: 8.00




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయసంస్థల శంకుస్థాపన & ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న

## భారతదేశ ప్రధాన న్యాయమూర్తి

# గౌ॥ శ్రీ జస్టిస్ సూర్యకాంత్ గారికి

## రాష్ట్ర ప్రజలు, ప్రజాప్రతినిధుల తరపున హృదయపూర్వక స్వాగతం!

**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రాష్ట్ర పర్యటన వివరాలు (01-03-2026)**

**ఉదయం 10 గంటలకు**
తిరుపతిలో నూతన జిల్లా కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన

**మధ్యాహ్నం గం. 3:30 ని.లకు**
అమరావతిలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ, ఏపీ హైకోర్టు అతిథి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన
నూతనంగా నిర్మించబడిన హైకోర్టు న్యాయమూర్తుల రెసిడెన్షియల్ ఎన్‌క్లేవ్ ప్రారంభోత్సవం

**సాయంత్రం 5 గంటలకు** విజయవాడలోని Antra Luxe కన్వెన్షన్ సెంటర్‌లో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి చర్చా సమావేశం

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం




47 YEARS OF EXCELLENCE
SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS
గత JEE-MAIN ఫలితాలను శాసించి..
2026 ఫలితాల్లో అందరిని అధిగమించి...
తెలుగు రాష్ట్రాలతో పాటు ఆల్ ఇండియా నెం.1 గా నారాయణ.
JEE-MAIN 2026 SESSION-1 లో తెలుగు రాష్ట్రాల్లోని ఏ ఇతర విద్యాసంస్థకూ సాధ్యం కాని ఫలితాలు ఒక్క నారాయణకే సాధ్యం.
100 PERCENTILE SUBJECT WISE 35 STUDENTS
290 MARKS & ABOVE 5 STUDENTS
280 MARKS & ABOVE 14 STUDENTS
250 MARKS & ABOVE 98 STUDENTS
ఆంధ్రప్రదేశ్ స్టేట్ టాపర్
100 Percentile
N. MAHITH
APPL NO: 260310088709
Classroom Student
తెలంగాణ స్టేట్ టాపర్
One & Only 100 Percentile in Telangana
VIVAN SHARAD MAHISWARI
OUR OUTSTANDING PERFORMERS IN ANDHRA PRADESH
100 Percentile
99.99 Percentile
99.98 Percentile
99.98 Percentile
99.97 Percentile
99.97 Percentile
99.96 Percentile
99.96 Percentile
99.96 Percentile
99.96 Percentile
99.96 Percentile
99.96 Percentile
99.95 Percentile
99.95 Percentile
99.94 Percentile
99.94 Percentile
99.94 Percentile
99.94 Percentile
99.94 Percentile
99.93 Percentile
99.93 Percentile
99.93 Percentile
99.92 Percentile
99.92 Percentile
99.92 Percentile
99.92 Percentile
99.92 Percentile
99.91 Percentile
99.90 Percentile
99.90 Percentile
99.90 Percentile
99.90 Percentile
And Many More...
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice
తెలుగు రాష్ట్రాల్లో డాక్టర్ ఆశయం ఉన్న ప్రతి విద్యార్థి గమ్యస్థానం నారాయణ.
డాక్టర్ కలలు కనండి, నారాయణతో నిజం చేసుకోండి.
ప్రతిష్టాత్మక AIIMS, JIPMER కాలేజీల్లో సీట్లు సాధించిన తెలుగు రాష్ట్రాల నారాయణ విద్యార్థులు
రెండు తెలుగు రాష్ట్రాల టాపర్
AIR 18
1st RANK
K Jeevan Sai Kumar
App.No: 250410773906
CLASSROOM STUDENT
And Many More...
ADMISSIONS ARE IN PROGRESS FOR ALL COURSES 2026-27
JEE (MAIN+ADV.) | NEET | FOUNDATION | BOARDS
Scan QR For Admission
Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com #YourDreamsAreOurDreams

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం
fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

1-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 29 పేజీలు: 16 వెల: 8.00

కుప్పకూలిన రవాణా విమానం: 15 మంది మృతి

డిఎంకెతో కాంగ్రెస్ సీట్ల చర్చలు

5లో



అమెరికా, ఇజ్రాయెల్ దళాలు కురిపించిన బాంబుల వర్షాలకు టెహ్రాన్‌లో ధ్వంసమవుతున్న భవనాలు

# భీకర పోరు

## దద్దరిల్లిన పశ్చిమాసియా

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా మిస్సైల్ దాడులు

భారీగా ప్రతీకారదాడులు జరిపిన ఇరాన్

క్షిపణులు, యుద్ధ విమానాలతో నిండిన గగనతలం

ఇరాన్‌లోని ఓ స్కూలుపై జరిగిన దాడిలో 50 మందిపైగా విద్యార్థులు మృతి

వందలకొద్దీ పౌరులు దుర్మరణం

అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు

రక్షణమంత్రి, ఆర్మీచీఫ్‌లు హతమయ్యారని ఇజ్రాయెల్ ఐడిఎఫ్ వెల్లడి

సురక్షితంగా ఉన్నారంటున్న ఇరాన్ విదేశాంగమంత్రి

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా జరుపుతున్న దాడుల్లో భీకర పోరు కొనసాగుతోంది. శనివారం ఉదయంనుంచే దాడులు ప్రారంభించిన రెండుదేశాలు ఆపరేషన్ రోరింగ్‌లయన్ అని ఇజ్రాయెల్, ఎపిక్‌ఫ్యూరీ అని అమెరికా పేర్లుపెట్టి మరీ క్షిపణుల దాడులు చేస్తున్నాయి. మొదటి దాడి నేరుగా ఇరాన్ మత పెద్ద అయతొల్లా ఖమైనీ నివాసం, కార్యాలయం, అధ్యక్షభవనాలపైనే జరిగాయి. అయితే ఈ దాడుల్లో ఇరాన్ మతపెద్ద ఖమైనీ చనిపోయారని ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే అదేమీ లేదని తమ మతపెద్ద ఇరాన్ ఇతర రక్షణ ప్రతినిధులందరూ సురక్షితంగానే ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే ఇరాన్ రక్షణమంత్రి అజీజ్‌నాసర్ జాదే, ఆర్మీచీఫ్ అమీర్ హాతామీ ఇంకా

>>6



ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హతమైనట్లు ఇజ్రాయెల్ ప్రకటన

ఖండించిన ఇరాన్



## ఇరాన్‌ను నాశనం చేస్తాం

ట్రంప్ తీవ్ర హెచ్చరిక

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై యుఎస్-ఇజ్రాయెల్ చేపట్టిన సంయుక్త దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. తాము ఎన్ని

>>6

# బతుకులు బుగ్గి

## బాణాసంచా తయారీకేంద్రంలో భారీ పేలుడు



శనివారం కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో సంభవించిన విస్ఫోటం

25 మంది దుర్మరణం

మంటల్లో 20 మంది, ఆస్పత్రిలో ఐదుగురు మృతి

మరికొందరి పరిస్థితి విషమం

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో మహావిషాదం

ఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఎం చంద్రబాబు

పూర్తిగా ఆదుకొంటామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28ప్రభాతవార్త:** సామర్లకోట సమీపంలో శనివారం విషాదం చోటుచేసుకుంది బ్రతుకుతెరువు కోసం బాణసంచా తయారీ కేంద్రంలో పనిచేస్తున్న కార్మిక కార్మికులు 25 మంది కేంద్రంలో జరిగిన పేలుళ్ల మృతి చెందారు. ఎప్పటిలాగే కార్మికులు అతి సున్నితమైన ప్రమాదకరమైన బాణసంచా తయారు చేస్తుండగా శనివారం మధ్యాహ్నా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. దింతో ఆ ప్రాంతమంతా హాహా కారాలతో, అర్థనాదాలతో నిండిపోయింది. ఒక్కసారిగా భగ్గుమని ప్రమాదం సంబవించింది. మంటల్లో నుంచి తప్పించుకోలేక 20 మంది మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. కాకినాడజిల్లా, సామర్లకోట మండలం వేట్లపాలెం

>>6



బాధితులను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు



ఉత్తరాంధ్ర అభివృద్ధికి

## 'బ్లూ జెట్ హెల్త్ కేర్'

అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

**అనకాపల్లి. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ ఏర్పాటు మైలురాయి అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం వద్ద ఇండస్ట్రియల్ పార్క్ లో ప్రముఖ ఫార్మా సంస్థ బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన చేసిన చేసిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లా రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో బ్లూ జెట్ హెల్త్‌కేర్ గ్రీన్‌ఫీల్డ్ ఔషధ తయారీ యూనిట్‌కు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తూ.. ఆధునిక ఫార్మాస్యూటికల్ తయారీలో ఆంధ్రప్రదేశ్‌ను కీలక గమ్యస్థానంగా మరింత బలపరుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు పెట్టుబడులు పెట్టాలో మూడు బలమైన కారణాలు ఉన్నాయి. మొదటిది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒక్కసారి మాతో ఒప్పందం చేసుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా సొంత ప్రాజెక్ట్ గా భావిస్తాం. పెట్టుబడిదారులను బయటి వ్యక్తులుగా కాదు, అభివృద్ధి భాగస్వాములుగా చూస్తాం. మాట ఇస్తే నిలబెట్టుకుంటాంరెండో కారణం.. విశ్వసనీయత, ప్రపంచ పెట్టుబడిదారుల నమ్మకం. మా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వానికి దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయత ఉంది. ఆంధ్రప్రదేశ్ మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది అని పెట్టుబడిదారులు నమ్ముతున్నారు. అదే మా అతి పెద్ద బలం. మూడోది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. రాష్ట్రంలో, కేంద్రంలో బలమైన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ వేగంగా, స్థిరత్వంతో, వ్యూహాత్మక స్పష్టతతో ముందుకు సాగుతోంది. ఈ సమన్వయం ప్రాజెక్టులు కాగితాలపై మాత్రమే కాకుండా,

>>6



# బాలికల సంరక్షణే ధ్యేయం

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**చీపురుపల్లి (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బాలికల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా, భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించే లక్ష్యానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చీపురుపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన హెచ్.పి.వి వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్చువల్‌గా పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా 14 ఏళ్ల బాలికలు ఎ.పావని, పి.కౌశల్యకీర్తి, కె .లావణ్య, పి.జోషిక లకు వాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ" సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్యం కుటుంబానికి ప్రాణమని, గర్భాశయ క్యాన్సర్ కారణంగా ఏ ఒక్క మహిళ ప్రాణం కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. 9 నుండి 14 ఏళ్ల మధ్య వయస్సు గల బాలికలకు మొదటి విడతలో ఈ టీకాను ఉచితంగా పంపిణీ చేస్తామని, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఈ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. ఈ వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను 90 శాతం వరకు నివారించవచ్చని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3.45 లక్షల మంది బాలికలు ఉండగా, విజయనగరం జిల్లాలోనే 11,985 మంది ఉన్నారని తెలిపారు. వ్యాక్సిన్ నిల్వ కోసం 1,648 కోల్డ్ చైన్ పాయింట్స్ ఏర్పాటు చేశామని, కేంద్రం దీనిని యువిన్ యాప్ ద్వారా పర్యవేక్షిస్తుందని వివరించారు. టీకా వేసిన తర్వాత 30 నిమిషాల పాటు వైద్యుల పర్యవేక్షణ ఉంటుందని, దీనివల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి 6 శాతం (రూ. 19,300 కోట్లు) కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలందరికీ రూ. 2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా అందించే ప్రణాళికతో పాటు, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు రూ. 25 లక్షల వరకు బీమా

>>6

# 'శ్రీవారి ముడుపుపత్రం' ఓకే



రూ.120కోట్లతో అత్యాధునిక సాంకేతిక వంటశాల

టిటిడి విద్యాసంస్థలకు రూ.118.89కోట్లు

ఒంటిమిట్టలో జాంబవంతుడు విగ్రహానికి రూ.20.17 కోట్లు

పార్వతీపురంలో శ్రీవారి దివ్యక్షేత్రానికి రూ.14.25 కోట్లు

టిటిడి బోర్డుకీలక నిర్ణయాలు

**తిరుమల,పిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల్లో కానుకల చెల్లింపులకు బదులు యుపిఐ ద్వారా చెల్లింపులు చేస్తే "శ్రీవారి ముడుపుపత్రం పథకం"అమలుకు టిటిడి బోర్డు ఆమోదించింది. ఇకపై భక్తులు తమ ఫోన్‌ద్వారా, క్రెడిట్‌డెబిట్‌కార్డుల ద్వారా యుపిఐ చెల్లింపులు చేస్తే ఆ పత్రంను శ్రీవారి హుండీలో వేసుకునే అవకాశం కలిగింది. భక్తుల విజ్ఞప్తి మేరకు దేవునికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం ఈ ముడుపు పత్రం పథకం" ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం భక్తులు మొక్కుల రూపంలో శ్రీవారి హుండీలో కానుకలు సమర్పించుకుంటున్నారు. ఇకపై దీనికి బదులుగా తిరుమలలో ఏర్పాటు చేసే కౌంటర్లలో యుపిఐ ద్వారా చెల్లింపులు చేస్తే అందుకు తగిన ముడుపు పత్రాలు అందజేస్తారు. వాటిని నేరుగా శ్రీవారి హుండీలో సమర్పించుకోవచ్చు. దీనివల్ల భక్తులు నగదు, నాణేలు తీసుకువచ్చేందుకు ఉన్న ఇబ్బందులు తొలగిపోతాయి. శనివారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు వి.వీరబ్రహ్మాం, డాక్టర్ ఎ.శరత్‌తో కలసి మీడియాప్రతినిధులకు వివరాలు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు సూచనలతో టిటిడి చరిత్రలో తొలిసారిగా టిటిడి విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు 118.89 కోట్లు రూపాయలు కేటాయించారు. ఈ నిధులతో డిజిటల్ తరగతి గదులు, అదనపు హాస్టల్ బ్లాకులు, వంట గదుల ఆధునీకరణ, ఇతర మౌళిక సదుపాయాలు వంటి సమూలమైన మార్పులు చేపట్టేందుకు ఆమోదించారు. భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో అన్న ప్రసాద భవనం, ఆధునిక వంటశాలను అత్యాధునిక సాంకేతికతతో నిర్మించేందుకు రిలయన్స్ సంస్థ 100 కోట్ల నుండి 120 కోట్లు రూపాయలు విరాళం అందించి, పనులు ప్రారంభించేందుకు ఆమోదించారు. దేశవ్యాప్తంగా ఆలయాలు, ప్రాకారాలు, రాజ గోపురాలు తదితర నిర్మాణాలకు అయ్యే ఖర్చును దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా శ్రీవాణి ట్రస్టు మార్గదర్శకాలను మార్పు చేసేందుకు నిర్ణయించారు. కడపజిల్లా ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం ఏర్పాటుకు , డ్రై ఐల్యాండ్ నిర్మించేందుకు 20.17 కోట్లతో పనులకు ఆమోదం తెలిపారు. కోయంబత్తూరు, గౌహతి, బెలగావి, పాట్నా వద్ద మోకామ నగరంలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు టిటిడికి కేటాయించిన భూమిని తీసుకునేందుకు ఆమోదించారు. తిరుపతి రూరల్‌లోని వకుళమాత ఆలయంలో అక్షర గోవిందం పేరుతో అక్షరాభాస్య కార్యక్రమం ప్రారంభించాలని నిర్ణయించారు. ఒంటిమిట్ట కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1వ తేదీ జరిగే సీతారాముల కల్యాణానికి విచ్చేసే దాదాపు 70 వేల మంది భక్తులకు ఈ ఏడాది అదనంగా 50 రూపాయలు విలువైన శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందించాలని నిర్ణయించారు.

>>6

# ప్రాథమిక విద్యను మాతృభాషలో చదవండి



శనివారం అమలాపురంలో ప్రపంచ తెలుగు మహాసభలను ప్రారంభిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## తెలుగు మాట్లాడండి.. ఆస్వాదించండి

3వ ప్రపంచ తెలుగుమహాసభలలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు

పాల్గొన్న గరికపాటి, చాగంటి, యార్లగడ్డ ప్రభృతులు

అమలాపురంలో రెండురోజులపాటు ఘనంగా తెలుగుసభలు

**అమలాపురం, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:**ప్రాథమిక విద్యను మాతృభాషలోనే నేర్చుకోవాలని, తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ఆవరణలో అమలాపురం కిమ్స్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ చైతన్యరాజు గతంలో రెండు ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారని,అదే అంకిత భావంతో మూడవ మహాసభలు ముందుండి నిర్వహించడం అత్యంత ప్రశంసనీయమైనదన్నారు. తెలుగు భాషాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న ఈ నిరంతర తపనకు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానన్నారు. గోదావరి తీర ప్రాంతంలో పచ్చని వరి చేలల పరి పూర్ణంతో సహజసౌందర్యంతో వెలిగే ఈ కోనసీమ భూమి తెలుగు భాషా సంస్కృతికి

>>6

## పాక్‌పై దాడులకు ఆత్మాహుతి దళాలు!

**కాబూల్, ఫిబ్రవరి 28:** అఫ్గనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. తాలిబన్లే లక్ష్యంగా అఫ్గన్‌లోని అనేక పెద్ద నగరాలపై పాక్ సైన్యం వైమానిక, బాంబు దాడులకు దిగింది. బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు పాకిస్తాన్ ప్రకటించింది. సరిహద్దుల వెంబడి వివిధ విభాగాల్లో తాలిబన్ పోస్టులు, ప్రధాన కార్యాలయాలు, ఆయుధ డిపోలపై వైమానిక, భూ దాడులను నిర్వహించినట్టు పాకిస్థాన్ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమ సైన్యం భీకర దాడులతో భయపడిపోయిన తాలిబన్లు తమ పోస్టుల వద్ద తెల్లజెండాలు పట్టుకుని ఊపారని నివేదించింది. అంతకు ముందు గురువారం రాత్రి పాకిస్థాన్‌పై తాలిబన్ సైన్యం భీకర దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, పాక్ దాడులతో రగిలిపోయిన తాలిబను

>>6

01-03Pg8exHMNWJQE.qxdo/p:01-03Pg8exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1



## ఎపిలో మార్చినెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

### ఒక రోజు ముందుగా పంపిణీ

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మార్చినెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ఒక రోజు ముందుగా శనివారమే శరవేగంగా సాగుతోంది. మార్చి1ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే ఈరోజు శనివారం పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. ఉదయం 11 గంటల నాటికి సుమారు 82 శాతం మేర పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం 62.76 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 2,725 కోట్లు విడుదల చేసింది. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి పింఛన్లు పంపిణీ అయ్యాయి. స్వర్ణవార్డు, స్వర్ణగ్రామ సిబ్బంది.. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదుగా అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలస గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసారు.మొత్తమ్మీద నేటి సాయంత్రానికి దగ్గదగ్గర 60లక్షల ఫించను పంపిణి చేసారు.

### స్నేహితులే కాలయములై..

## యువకుడి దారుణ హత్య

### రెండు నెలల తర్వాత వెలుగులోకి..

**మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మదనపల్లెలో వరుస హత్యలు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. నీరుగట్టు వారిపల్లిలో ఏడేళ్ల చిన్నారి హత్య ఘటన మరువకముందే, మరో యువకుడు దారుణ హత్యకు గురైన ఉదంతం శనివారం వెలుగు చూసింది. మాట్లాడాలని పిలిచి, మద్యం మత్తులో ముంచి, స్నేహితులే ప్రాణాలు తీసినట్లు తెలుస్తోంది. పోలీసుల కథనం మేరకు .. మండలంలోని వలసపల్లి పంచాయతీ, అరవవాండ్లపల్లికి చెందిన పూల దివాకర్ (26) బెంగళూరులో బిఎస్ఎన్ఎల్ కేబుల్ నెట్వర్క్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. డిసెంబర్ 28న స్వగ్రామానికి వచ్చాడు. ఇతనికి భార్య ఉత్తర ఎల్లమ్మ అలియాస్ మోనిక ఉంది. జనవరి 4వ తేదీ సాయంత్రం స్నేహితులను కలిసి వస్తానని వెళ్లిన దివాకర్, ఆ తర్వాత తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు జనవరి 15 తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటినుంచి కొద్ది రోజులు గాలించిన తాలూకా పోలీసులు ఫిబ్రవరి 10వ తేదీ అదృశ్యం కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో పూల దివాకర్ నాలుగో తేదీ అదే ఊరికి చెందిన యువకులతో వెళ్లినట్లు పోలీసులకు తెలియడంతో ఆ కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం వలసపల్లి వీఆర్వో నాగేశ్వర్‌కు అందిన సమాచారం మేరకు, తాలూకా పోలీసులు హంద్రీనీవా కాలువ సమీపంలోని పూల కృష్ణప్ప బీడు భూమిలో తనిఖీలు చేపట్టారు. అక్కడ గజ్జెల గోపాల్ మామిడి తోపు సమీపంలోని పొదల్లో ఓ గుంతలో పాతిపెట్టిన మృతదేహాన్ని గుర్తించారు. ప్రాథమిక విచారణ అనంతరం అది కనిపించ కుండా పోయిన దివాకర్‌దేనని ధృవీకరించారు.

## ముందు వెళ్తున్న కారును మరొక కారు ఢీ

### దంపతులు దుర్మరణం - ముగ్గురికి గాయాలు

**చంద్రగిరి(తిరుపతి జిల్లా), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ముందు వెళుతున్న కారును వెనుక నుండి మరో కారు అతి వేగంగా ఢీ కొట్టడంతో ముందు వెళ్తున్న కారు గాల్లోకి ఎగిరి అవతలివైపు రోడ్డుపై బోల్తాపడింది. సిఐ సురేష్ కుమార్ వెల్లడించిన వివరాల మేరకు.. పూతల పట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం అరుణాచలం నుండి హైదరాబాద్‌కు వెళుతున్న డ్రైవర్ సాయికిరణ్ నిర్లక్ష్యంగా కారును నడిపి చంద్రగిరి మండలం ఐతేపల్లి సమీపంలో ముందు వెళుతున్న కారును అతివేగంగా ఢీకొట్టాడు. దీంతో ఒక్కసారిగా ముందు వెళ్తున్న కారు గాల్లోకి ఎగిరి అవతలివైపు రోడ్డుపై పడింది.ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన చంద్రకళ (63) మృతి చెందినది. చంద్రకళ భర్త అశోక్ హాస్పిటల్‌కు తరలించే క్రమంలో మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి గాయాల య్యాయి. ఇద్దరికీ ఎటువంటి గాయాలు కాలేదు



## ఎమ్మెల్యే వెంట కార్యకర్తలకు ఓకే.. మీడియాకు నో

### గురుకులంలో అధికారులు తీరు

**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఈ విషయం పాఠకులకు విదితమే.ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాఠశాలను శనివారం కార్యకర్తలతో సహా సందర్శించారు. బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి సంబంధిత అధికారులతో చర్చించినట్లు సమాచారం. కాగా ఎమ్మెల్యే తో సహా వచ్చిన కార్యకర్తలకు ప్రాంగణం లోపలకు వెళ్లేందుకు ఒకే అంటూ,పాఠశాల ప్రాంగణంలోకి మీడియా ప్రతినిధులను అనుమతించకపోవడం వివాదాస్పదంగా మారింది. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ దాలమ్మను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే మీడియాకు ప్రవేశం కల్పించలేదని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఆందోళన నెలకొన్న సమయంలో మీడియాను లోనికి అను మతించకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.



ఒంటిమిట్ట శ్రీరామ బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ రవిచంద్ర

### ఒంటిమిట్టలో 27 నుంచి

## శ్రీరామ బ్రహ్మోత్సవాలు

### ఏప్రిల్ 1న సీతారాముల కల్యాణం

**రాజంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఒంటిమిట్టలో మార్చి 27 నుంచి శ్రీరామ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ,ఈవో ఎం రవిచంద్ర తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేది వరకు ఒంటిమిట్ట శ్రీ కోందండరామాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదిన రాష్ట్ర పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో మురళీకృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొత్త సిఎస్ సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకారం

**విజయవాడ, ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు సిఎస్ గా పని చేసిన కె.విజయానంద్ శనివారం పదవీ విరమణ చేస్తుండడంతో ఆయన నుండి సాయి ప్రసాద్ సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాల వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ఉ.11.33 గం.లకు సిఎస్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎస్.రావత్, యం.టి.కృష్ణ బాబు,ఎక్స్ అఫిషియో స్పషల్ సిఎస్ బి. రాజశేఖర్ తదితర ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు శ్యామల రావు,ముఖేశ్ కుమార్ మీనా,కాంతిలాల్ దండే తదితర ముఖ్య కార్యదర్శులు, ఎస్.సత్య నారాయణ, ఎంఎం నాయక్,ప్రతిభాదేవి తదితర కార్యదర్శులు, వివిధ శాఖాధిపతులు,రాష్ట్ర సచివాలయం సహా వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిథులు సిఎస్ కు పుష్పగుచ్చాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు.అలాగే రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ సహా వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు సిఎస్ సాయి ప్రసాద్ కు శుభా కాంక్షలు తెలిపారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్‌గా,

1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా పని చేశారు.



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జి.సాయి ప్రసాద్, పక్కన మాజీ సీఎస్ విజయానంద్

# ట్రంప్ చేతిలో మోడీ కీలు బొమ్మ

## ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి కోసమే కేజ్రీవాల్‌పై మద్యం కేసు

### సిపిఐ నారాయణ ధ్వజం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** అమెరికా విధానాలకు, ట్రంప్ వ్యవహారిస్తున్న తీరు వల్ల దేశంలోని వ్యవసాయ, చేనేత రంగం నాశనం అయిపోతుందని ట్రంప్ చేతిలో మోదీ కీలు బొమ్మగా మారారని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె నారాయణ విమర్శించారు ధ్వజమెత్తారు.. ట్రంప్ విధానాలకు సాగిలాపడి ప్రధాని మోడీ బానిసగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. శనివారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేసి వాళ్లకు కోట్లాది రూపాయలను రుణాలు మాఫీ చేస్తుందన్నారు. బ్యాంకులకు తాకట్టు పెట్టిన వారిలో 26 మంది ఉండగా వారిలో 27మంది గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారిని సుమారుగా వారికి 27 లక్షల కోట్ల రూపాయల రుణాలను ఎగ్గొట్టారన్నారు. వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆ రుణాలను మాఫీ చేస్తుందన్నారు. ప్రపంచానిని కుదిపి వేసిన ఎప్స్టీన్ ఫైల్స్లో మోడీ పేరు రావడంతోనే ఆయన అమెరికాకు సాగిల పడి దేశ పరువు తీసారన్నారు. కార్పొరేట్ల మేలు కోసం అటవీ చట్టాలను మార్పు చేసి అడవి సంపదను వారికి దోచిపెడుతున్నారన్నారు. ఆదివాసికి చెందిన రాష్ట్రపతితో అటవీ చట్టాన్ని మార్పు చేసి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టి ఆపరేషన్ కాగర్ రాష్ట్రంలో అన్ని పార్టీలు బీజేపీతోనే ఉన్నాయని వీరి పోరాటం రాష్ట్రంలో కూటమి, వైసీపీలుగా ఉన్నా ఢిల్లీలో మాత్రం కలిసి ఉంటున్నారని చెప్పారు.

బిల్ గేట్స్‌ను తీసుకువచ్చి అమరావతిలో అరటి తోటలను చూపించిన సీఎం చంద్రబాబు కేంద్రంలో వ్యవసాయ రంగానికి మోసం చేస్తున్న మోడీని మాత్రం నిలువరించడంలో భయపడుతున్నట్లు చెప్పారు. పేరుతో నక్సల్స్ పేరు పెట్టి గిరిజనులను చంపేస్తున్నారన్నారు.

## రియాద్ లో దారుణం.. ఆన్ లైన్ గేమ్స్ వ్యసనంతో

### తల్లి తండ్రుల హత్య.. అతడు ఆత్మహత్య

### మృతులు రాజమండ్రి వాసులు..

**రాజమహేంద్రవరం రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** రియాద్ లో దారుణం జరిగింది... జన్మనిచ్చిన తల్లిదండ్రులనే కడ తీర్చాడు కసాయి కొడుకు. ఆన్ లైన్ గేమ్ లో మునిగితేలుతున్న కొడుకును మందలించడంతో తల్లిదండ్రులపై ద్వేషం పెంచుకొని వారిని హత్య చేయడంతో పాటు తాను కూడా ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన ఇది తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన గాలి రవి (49), శ్రీదేవి (43) దంపతులు రియాద్‌లోని హారా ప్రాంతంలో నివసిస్తున్నారు. వీరి ఒక్కగానొక్క కుమారుడు యెఱ్ర ప్రభాకర్ స్థానిక భారతీయ పాఠశాలలో ప్లస్ 2 చదువుతున్నాడు. ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసైన ప్రభాకర్‌తో తల్లిదండ్రులకు తరచూ గొడవలు జరుగుతున్నాయి. చదువును నిరక్ష్యం చేస్తున్నాడని వారు మందలిస్తూ వచ్చారు. గురువారం రాత్రి చదువులు పక్కనపెట్టి ఆన్లైన్ గేమ్ లో మునిగితేలుతున్న కుమారుడును తల్లిదండ్రులు మందలించారు. దింతో ఆగ్రహంతో ఊగిపోయిన ప్రభాకర్, విచక్షణ కోల్పోయి తల్లిదండ్రులను కత్తితో పొడవడం వారు అక్కడికక్కడే మృతి చెందారు అనంతరం ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేసి తిన్నాడు. కొంతసేపటికి తాను నివసిస్తున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గాలి రవి ఓ బ్యాంకులో, శ్రీదేవి ఓ పాఠ శాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ అందరితో స్నేహంగా ఉండేవారని స్థానిక ప్రవాసీయులు గుర్తు చేసుకున్నారు.

## ఇక రద్దీ సమస్య రాని టోల్‌ప్లాజాలు

### వాహనాలు ఆపకుండానే టోల్‌ప్లాజాలు దాటవచ్చు -విజయవాడ - గుంటూరు మధ్య ఉన్న కాజ, విజయవాడ బైపాస్ లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్ ప్లాజాల్లో అమలు !

**విజయవాడ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ రహదారులపై టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు గంటల తరబడి నిరీక్షించే అవసరం లేదు.ట్రాఫిక్ సుడిలో చిక్కి ఇబ్బంది పడే పనిలేదు.జాతీయ రహదారులపై వాహనాల ఎంత వేగంగా దూసుకుని వెళ్ళినా టోల్‌ఫ్లాజా వద్ద ఆగిపోవాల్సిన పరిస్దితి.సాధారణంగా పండగ సెలవులు అప్పుడు వాహనదారులు టోల్ ప్లాజా దాటడానికి ఎక్కువ సమయం నిరీక్షించక తప్పడం లేదు. అయితే వాహనం ఇకపై ఆపాల్సిన అవసరం లేకుండానే దూసుకెళ్లి పోయేందుకు మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో విధానాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (విబీతి) త్వరలో అమలు చేయనుంది. ఈ నూతన విధానాన్ని కోల్ కతాచెన్నై హైవేలో విజయవాడ -గుంటూరు మధ్య ఉన్న కాజ టోల్ ప్లాజాతో పాటు విజయవాడ బైపాస్ లో వెంకటపాలెం వద్ద ఉండే టోల్ ప్లాజాల్లో అమలు చేయనున్నారు. కాజ టోల్ ప్లాజాలో ప్రస్తుతం ప్రతి లైన్‌కు బూత్, బారియర్ ఉన్నాయి. మున్ముందు వీటిని తొలగించ నున్నారు. విజయవాడ బైపాస్ మార్చి ఆఖరుకు పూర్తి స్థాయిలో అందు బాటులోకి వచ్చిక టోల్‌ఫీజువసూలు చేయనున్నారు. ఇందులో వెంకటపాలెం సమీపంలో బూత్ లెస్ ప్లాజా ఏర్పాటు చేశారు. కేవలం బారియర్స్ మాత్రమే ఉన్నాయి. మున్ముందు అదీ తొలగించనున్నారు. కొత్త విధా నం అమలు చేసే ప్లాజాలో ఇకపై టోల్ బూత్స్, బారియర్స్ ఉండవు. టోల్ ప్లాజాలో పైన శాటిలైట్ ఆధారిత జీపీఎస్, ఆర్ ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్, ఆటోమేటేడ్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (తివిశిలి) కెమెరాలు అమరు స్తారు. వాహనం ప్లాజా లోపలికి వస్తుండగానే కొంత దూరం నుంచే దాని నంబరు ప్లేట్ ను ఏఎన్ పీఆర్ కెమెరా గుర్తు పట్టేస్తుంది. ఆర్ఎఫ్ఐడీ ఫాస్టాగ్ రీడర్ ఆ వాహన ఫాస్టాగ్‌ను రీడ్ చేసి, టోల్ ఫీజును వసూలు చేస్తుంది.



జాతీయ సైన్స్ దినోత్సవంలో ప్రదర్శన వీక్షిస్తున్న విద్యార్థులు

## వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం

### ఐసర్‌లో జాతీయ సైన్స్ సదస్సులో వక్తలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తిరుపతి ఐసర్(ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ రిసెర్చ్ విద్యాసంస్థ) మెగా జాతీయ సైన్స్ సదస్సుకు విశేష స్పందన వచ్చింది. మొదటి రోజు చుట్టుపక్కల పాఠశాలల నుంచి జాతీయ స్థాయి నుంచి 7వేల మంది పాల్గొన్నారు. వచ్చిన వారికి చక్కటి ఏర్పాట్లను ఐసర్ ఏర్పాటు చేసారు.ఇక్కడ ఐసర్ ఏర్పాటు చేసి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా నిర్వాహకులు 2026 జాతీయ సైన్స్ దినోత్సవంను నిర్వహించదలచారు.ఈమేరకు మూడు రోజుల పాటు ఇక్కడ సంబరాలు ఏర్పాటు చేసారు.వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పలువురు వక్తలు వివరించారు. శాస్త్రియ పద్దతులను ముందుకు తీసుకెళ్ళటంలో మహిళ భాగస్వామ్యం ఎంతో ఉందనే లక్ష్యంతో ఈ సదస్సును ఏర్పాటు చేసినట్లు వివరించారు. తిరుపతి ఐసర్‌లో విద్యార్థులకు ఉపయోగపడే శాస్త్రీయ విధానాలకు సంబంధించి అవగాహనకల్పించటంలో పలు సమావేశాలు నిర్వహిస్తున్నారు.

### పెదమైనవాని లంకలో మత్స్యకార కుటుంబాలకు రూ.70 లక్షల విలువైన బోట్లు, వలలు పంపిణీ

**నరసాపురం రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** నరసాపురం తీర ప్రాంత గ్రామాల్లోని మత్స్యకారుల కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొంది. మొంథా తుఫాన్ పునరావాస ప్రాజెక్టు 202526 క్రింద రాజమండ్రి రామకృష్ణ మిషన్ ఆర్థిక సహాయం రూ.70 లక్షల వ్యయంతో పేద మత్స్యకారులకు పడవలు, వలలు సమకూర్చగా, శనివారం పెద్దమైనవానిలంక గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 100 బోట్లు, వలలు ఉచిత పంపిణీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, రామకృష్ణ మిషన్ బేలూరు మఠ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ స్వామి సత్యేష్‌ఆనంద్ జీ మహారాజ్ చేతులు మీదుగా అట్టహాసంగా శనివారం జరిపారు . కార్యక్రమానికి రామకృష్ణ మిషన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ స్వామి సత్యేష్‌ఆనంద్ జీ మహారాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే మత్స్యకారులకు ఉగాది పండుగ ముందుగానే వచ్చినట్టుగా ఉందన్నారు. మొంథా తుఫాను వల్ల మత్స్యకారులకు అపారనష్టం కలిగిందన్నారు. ఈ నష్టాన్ని భర్తీ చేసే దిశగా మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు, జీవనభృతికి రాజమండ్రి రామకృష్ణ మిషన్ వారిని సంప్రదించి మత్స్యకారులకు పడవలు, వలలు అందించినట్లయితే ఎంతో మేలు జరుగుతుందని చెప్పడం జరిగిందన్నారు. రామకృష్ణ మిషన్ వెంటనే స్పందించి మత్స్యకారులను ఆదుకునేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. 300 మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని వారిని కోరగా ముందస్తుగా వారు రూ.70 లక్షలు ఖర్చు చేసి నేడు 100 మంది మత్స్యకారులకు బోట్లు, వలలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు రామకృష్ణ మిషన్ వారు అందించిన బోట్లు, వలలు భగవంతుని ప్రసాదంగా భావించి జీవనోపాధి ద్వారా ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకోవాలని కోరారు.

# తిరుమల సమాచారం

## ఉగాది పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాత వార్తప్రతి నిధి:** తెలుగు ఉగాది పర్వదినం పురస్కరించుకుని ముందుగానే పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఆవిష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం పంచాంగం ఆవిష్కరించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో పరాభవ నామ సంవత్సరంలో మనందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల ఐశ్వర్యాలు సమకూరాలని ఆకాంక్షిస్తున్నాట్లు చెప్పారు.

### పూర్తిస్థాయి టిటిడి ఇఒగా ముద్దాడ



**తిరుమల ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఇఒగా పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వహించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. శనివారం ఆయన్ను సిఎంఒ ముఖ్యకార్యదర్శి అదనపు బాధ్యతల నుండి బదలీ చేసింది. ఇకపై ఇఒగా ముద్దాడ రవిచంద్ర పూర్తిస్థాయి బాధ్యతలు టిటిడిలోనే నిర్వర్తిస్తారు. శనివారం జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో ఇఒగా రవిచంద్రను ఛైర్మన్ బిఆర్‌నాయుడు బోర్డు సభ్యులకు పరిచయం చేశారు. అందరికీ ఆయన అభివాదంచేశారు. భక్తుల సేవకు అందరూ కలసి పనిచేద్దామని తెలిపారు.

## తెప్పపై మలయప్ప



**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** మాఘ మాసంలో శ్రీవారి ఉత్సవమూర్తులు పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తూ సేదదీరడానికి ఐదురోజులు జరిపించే సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడవరోజు శనివారం రాత్రి మలయప్పస్వామి ఉభయదేవేరులతో అభయమిచ్చారు.. సాయంత్రం నిత్య కైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుండి శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి మాఢవీధుల్లో ఊరేగుతూ తెప్పపై మూడుచుట్లు విహరించాడు. పెద్దజీయంగారు,చిన్నజీయంగారు, అర్చకులు కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. భక్తులు గోవిందనామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో పవిత్రమైన తీర్థంలో కదిలింది.

### మార్చి 27నుండి ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు - బుక్‌లెట్ ఆవిష్కరణ



**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని రాష్ట్ర ఏకశిలానగరం ఒంటిమిట్ట కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 27నుండి నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలిసి ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం జరిగిన బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం చేపట్టారు. మార్చి 27 వతేదీ నుండి ఏప్రిల్ 5వ తేది వరకు ఒంటిమిట్ట కోందండరామాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

### నేటి నుండి రెండురోజులు టోకెన్ల జారీ రద్దు - 3న విఐపి బ్రేక్ రద్దు

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి 3వ తేదీ చంద్ర గ్రహణం కారణంగా నేడు,రేపు రెండురోజులు శ్రీవారి దర్శనంలో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీని టిటిడి నిలుపుదలచేసింది. తిరుపతిలో జారీ చేసే స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు 1,2తేదీల్లో జారీ చేయబడవ మార్చి 4వ తేది దర్శనానికి సంబంధించి టైమ్‌స్లాట్ టోకెన్లను 3వ తేది జారీ చేస్తారు. మార్చి 3వ తేది వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా రద్దు చేశారు.

## అమరావతిలో జ్యుడీషియల్ అకాడమి

### నేడు శంకుస్థాపన చేయనున్న సుప్రీం సిజె సూర్యకాంత్

### రూ.165 కోట్లతో 6.5 ఎకరాల్లో నిర్మాణం

**విజయవాడ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఆదివారం జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు మండలం దొండపాడు సమీపంలోని ఈ 4,ఎన్16 జంక్షన్ వద్ద 6.5 ఎకరాల్లో రూ165 కోట్ల వ్యయంతో జుడీషియల్ అకాడమీ నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం మంగళగిరిలోని అద్దె భవనంలో జ్యుడీషియల్ అకాడమీ కొనసాగుతోంది. హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్,సీఎం చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్,ఇతరులు హాజరుకానున్నారు. అకాడమీ శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లలో ప్రభుత్వం యంత్రాంగం నిమగ్నమైంది. ఇక ప్రజారాజధాని అమరావతిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్‌గా ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణ పనులు సి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో మొదలుకానున్నాయి. అమరావతిలోని పిచ్చుకలపాలెం గ్రామ పరిధిలో 4.83 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రతిష్టాత్మక అకాడమీ నిర్మితమవుతోంది. ఈ అకాడమీ నిర్మించేందుకు రూ.165 కోట్లకు పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ 2026 జనవరి 12న రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను విడుదల చేసింది.అకాడమీ భవన సముదాయం ఆధునిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించ బడుతోంది. అకడమిక్ బ్లాక్ బేస్‌మెంట్‌తో పాటు జి+3 తరహాలో ఈ అకాడమీ భవనాలు నిర్మిస్తుండగా, హాస్టల్ బ్లాక్ జి+8 తరహాలో నిర్మితమవుతోంది. ఇండోర్ స్పోర్ట్స్ అతిథుల సౌకర్యార్థం నిర్మించే బ్లాక్ జి+3 తరహాలో రూపుదిద్దుకుంటోంది. సుమారు 2.05 లక్షల చదరపు అడుగుల బిల్ట్ అప్ ఏరియాలో, బేస్‌మెంట్‌తో కలుపుకుంటే మొత్తం బిల్ట్ అప్ ఏరియా 2.48 లక్షల చదరపు అడుగులుగా ఉంది. అకాడమీలో ఒకేసారి 120 మంది ట్రైనీ న్యాయమూర్తులకు శిక్షణ ఇవ్వగల సామర్థంతో పాటు 60 మంది ఫ్యాకల్టీ ఇతర సిబ్బందికి వసతులు కల్పించేలా రూపొందించబడుతుంది. అకాడమీ ప్రాంగణంలో 31 శాతం భూమి భవనాల కోసం వినియోగించబడుతుండగా, 69 శాతం విస్తీర్ణం పచ్చదనానికి కేటాయించబడింది. సౌకర్యవంతమైన, ప్రశాంతమైన వాతావరణం ఉండేలా ఈ అకాడమీ ని సి ఆర్ డి ఏ నిర్మిస్తోంది.

## వడ్డీకాసుల వెంకన్న సంపన్నదేవుడు!

### - దశాబ్దకాలంలో రికార్డుస్థాయిలో రూ.900కోట్ల నుండి రూ.1,880కోట్లపైమాటే

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిచెందాడు.ఆపదమొక్కుల స్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించుకుంటున్న కానుకలు ఏటేటా అనూహ్యంగా రెట్టింపవుతోంది. హుండీ ఆదాయం పరిగణలోనికి తీసుకునే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి వార్షిక బడ్జెట్‌ను కూడా రూపొందిస్తుంది. గత దశాబ్ధకాలంలో వడ్డీకాసులవాని హుండీ ఆదాయం విశేషంగా పెరగడం భక్తుల ప్రగాఢవిశ్వాసానికి నిదర్శనం.శనివారం తిరుమలలో ఆమోదించిన ఈ ఏడాది వార్షిక బడ్జెట్‌లో 1,880కోట్ల రూపాయలు హుండీ ఆదాయం సమకూరుతుందని అంచనా వేయడం విశేషం. గత ఏడాది బడ్జెట్‌లో 1,738కోట్ల రూపాయలు ఆదాయం లభించింది.దాన్ని పరిగణనలోనికి తీసుకుని హుండీ ద్వారా 142కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం రావచ్చని భావిస్తూ 1,880కోట్లు అంచనాతో ఆమోదించారు. 2015-16 ఆర్థికసంవత్సరంలో 2,530.10కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ అంచనాలో హుండీ కానుకల ద్వారానే 905కోట్ల రూపాయలు రాబడిగా పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో పలురకాల డిపాజిట్లపై వడ్డీ రూపేణా 744.91కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 145కోట్ల రూపాయలు అంచనా వేశారు. అయితే అప్పట్లోనే బడ్జెట్ అంచనాలు మించి టిటిడి ఆదాయం గడించింది.

### అనకాపల్లి రాంబిల్లి మండలంలో

## బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

**అనకాపల్లి, ఫిబ్రవరి 28: ప్రభాతవార్త:** రూ.2,300 కోట్ల పెట్టుబడి, 1,750 మందికి ఉద్యోగాలు కల్పించనున్న బ్లూ జెట్‌అనకాపల్లి: కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు అంకురార్పణ జరిగింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలోని సీతపాలెం వద్ద ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్) లో ప్రముఖ ఫార్మా కంపెనీ బ్లూ జెట్ హెల్త్ కేర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా రాంబిల్లి మండలంలోని సీతపాలెం ఇండస్ట్రియల్ పార్క్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు కంపెనీ ప్రతినిధులు, కూటమి నేతలు మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. రాంబిల్లి మండలం ఇండస్ట్రియల్ పార్క్ లో బ్లూ జెట్ పరిశ్రమ ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియట్లు, కాంట్రాక్ట్ డెవలప్ మెంట్ తయారీ యూనిట్ ను ఏర్పాటుచేయనుంది. ఇందుకు రూ.2,300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 1,750 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ప్రత్యేక ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన బ్లూజెట్ పరిశ్రమకు కూటమి ప్రభుత్వం 102.48 ఎకరాలను కేటాయించింది. మూడు దశల్లో ఫార్మా కంపెనీని నిర్మించనున్నారు.

01-3Pg5exHMNWJQERP.qxdO-P:01-3Pg5exHMNWJQERP.qxd 1/1/02 6:31 AM Page 1



# కుప్ప కూలిన రవాణా విమానం



## బొలీవియాలో ఘోర ప్రమాదం
## 15మంది దుర్మరణం
## మరో 30 మందికిపైగా తీవ్రగాయాలు
## రోడ్డుపై చెల్లాచెదురైన కరెన్సీ నోట్లు

**లాపాజ్, ఫిబ్రవరి 13:** బొలీవియాలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. బొలీవియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ది130 హెర్క్యులస్ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ గతరాత్రి ఎల్ ఆల్టో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో కూప్పకూలింది. ఈ ప్రమాదంలో ప్రస్తుత అధికారిక లెక్కల ప్రకారం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బొలీవియా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేశ కేంద్ర బ్యాంకుకు చెందిన కొత్త కరెన్సీ నోట్లను తరలిస్తున్న హెర్క్యులస్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎల్ ఆల్టో ఎయిర్‌పోర్టు సమీపంలో జనసంచారం ఎక్కువగా ఉండే ప్రధాన రహదారిపై కుప్పకూలింది. రద్దీగా ఉండే కోస్టనెరా అవెన్యూ రహదారిలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న పలు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. విమానం రెక్కలు పూర్తిగా విరిగిపోయి తీవ్రంగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. భయంతో జనం పరుగులు తీశారు. విమానం కూలిన సమయంలో అందులోని కరెన్సీ నోట్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడపోయాయి. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. కొందరు వ్యక్తులు నేలపై పడిన నోట్లను ఏరుకోవడానికి ప్రయత్నించారు. సహాయక చర్యలకు ఆటంకం కలగడంతో ప్రజల్ని నియంత్రించేందుకు పోలీసులు జలఫిరంగులు, టియర్ గ్యాస్‌ను ఉపయోగించాల్సి వచ్చింది.

ఇక చనిపోయిన వారిలో విమాన సిబ్బందితో పాటు రోడ్డుపై ప్రయాణిస్తున్న వారు కూడా ఉన్నట్లు తెలిసింది. గాయపడిన వారిని సమీపంలోని డెల్ నార్టే హాస్పిటల్‌కు తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విమానం ప్రమాదం నేపథ్యంలో ప్రస్తుతం ఎల్ ఆల్టో ఎయిర్‌పోర్టును అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ప్రస్తుతానికి తెలియరాలేదు. ప్రమా దం జరిగిన సమయంలో వాతావరణం అను కూలించలేదని, ప్రతికూల వాతావరణ పరిస్థి తుల వల్లే విమానం కూలిపోయి ఉంటుందని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి. ఈ ఘటనపై బొలీవియా రక్షణ మంత్రిత్వ శాఖ దర్యాప్తు కొనసాగుతోంది. త్వరలోనే ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు. సెంట్రల్ బ్యాంక్ నుంచి కొత్తగా ముద్రించిన కరెన్సీని తరలిస్తుండగా ఈఘటన జరిగిందని బొలీవియా రక్షణశాఖమంత్రి మార్కెలో సాలినాస్ వెల్లడించారు.

ఈ విమాన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలుసోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. విమానం క్రష్‌అయిన సమయంలో నేలపై చెల్లాచెదురుగా పడిపోయిన కరెన్సీ నోట్లను ప్రజలు ఏరుకునేందుకు పోటీపడ్డారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయితే, ప్రమాదంలో చెల్లాచెదురైన కరెన్సీ నోట్లపై సీరియల్ నంబర్లు లేవని ఆ నోట్లు ఇంకా చట్టబద్ధమైన కరెన్సీగా మారలేదని సెంట్రల్‌బ్యాంక్ అధ్యక్షుడు డేవిడ్ ఎస్పినోజా స్పష్టం చేశారు. ఆ కరెన్సీని చలామణీలోకి తీసుకొచ్చే ముందు లాపాజ్‌కు తరలిస్తున్నట్లుగా వెల్లడించారు.



## ఇది మీదేశం మీరే స్వాధీనంచేసుకోండి
### ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని కూల్చివేయడమే లక్ష్యంగా అమెరికా సైనిక దాడులు జరుగుతున్నాయని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది చారిత్రక అవకాశం, మీ ప్రభుత్వాన్ని చేజిక్కించుకోండి అంటూ ఇరాన్ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఇరాన్‌లో సైనిక చర్యను ధృవీకరిస్తూ ఆయన 8 నిమిషాల నిడివి గల ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈ సందేశంలో ఇరాన్ భద్రతా దళాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూనే, ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఇరాన్ ప్రజలకు కూడా ట్రంప్ ఒక సందేశం ఇచ్చారు. దాడుల సమయంలో ప్రజలందరూ ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. గర్వించదగ్గ ఇరాన్ ప్రజలారా, మీ స్వేచ్ఛకు సమయం ఆసన్నమైంది. బయట చాలా ప్రమాదకరంగా ఉంది, బాంబులు అన్నిచోట్లా పడతాయి. మేము దాడులు పూర్తి చేశాక, మీ ప్రభుత్వాన్ని మీరే స్వాధీనం చేసుకోండి. అది మీ సొంతం అవుతుంది. తరతరాలుగా బహుశా మీకు లభించే ఏకైక అవకాశం ఇదే అని ట్రంప్ పేర్కొన్నారు. చాలా ఏళ్లుగా ఇరాన్‌లోని కొన్ని వర్గాలు అమెరికా సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని, కానీ అది ఎప్పుడూ అందలేదని ట్రంప్ గుర్తుచేశారు. మీరు ఎన్నో ఏళ్లుగా అమెరికా సహాయం కోరారు. ఇప్పుడు మేం మీకు అండగా నిలుస్తున్నాం. మా అపారమైన, విధ్వంసకర బలంతో మీకు మద్దతిస్తున్నాం. దీనిపై మీరు ఎలా స్పందిస్తారో చూస్తామని ఆయన అన్నారు. తన ప్రసంగాన్ని ముగిస్తూ, మీ భవిష్యత్తును మీరే నిర్దేశించుకోవడానికి ఇదే సరైన సమయం. వెంటనే రంగంలోకి దిగండి. ఈ అవకాశాన్ని జారవిడుచుకోవద్దని ట్రంప్ పిలుపునిచ్చారు.

# ఇరాన్ స్కూళ్లపై మిసైల్ దాడులు
## 50 మందిపైగా మృతి.. డజన్ల విద్యార్థులకు గాయాలు

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికా జరిపిన దాడుల్లో ప్రాణనష్టంపై తొలి నివేదిక వచ్చింది. మినాబ్‌లోని బాలిక స్కూల్‌పై జరిపిన దాడిలో 50 మంది విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు ధ్రువీకరించారు. మినాబ్‌లో ఇరాన్ పారామిలటరీ రివల్యూషనరీ గార్డ్ స్థావరం ఉండటంతో దానిపై దాడి జరిగింది. దీనికి సమీపంలోనే బాలికల పాఠశాల ఉండటం వల్ల ఇజ్రాయెల్ వైమానిక దాడులకు ప్రభావితమైంది. ఇప్పటి వరకు 50 మంది పిల్లలు బలికాగా డజన్ల కొద్దీ గాయపడినట్టు తెలుస్తోంది. ఇరాన్‌పై దాడుల తర్వాత, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ మీ విధిని మీరే నిర్దేశించుకో వాలని, 1979 నుంచి దేశాన్ని పాలిస్తున్న ఇస్లామిక్ నాయకత్వానికి వ్యతిరేకంగా గళమెత్తాలని ఇరాన్ పౌరులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలో సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయం సమీపంలో మొదటి దాడులు జరిగాయి. ఆ తర్వాతే ఇరాన్ వ్యాప్తంగా దా డులు జరిగినట్టు ఆ దేశ మీడియా నివేదించింది. దాడుల అనంతరం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పందిస్తూ ధైర్యవం తులైన ఇరాన్ ప్రజలు తమ విధిని తమ చేతుల్లోకి తీసుకునేందుకు మా సంయుక్త ఆపరే షన్ అనువైన పరిస్థితులను సృష్టిస్తుంద్థి అని అన్నారు. అణు ఒప్పందం విషయంలో ప్రతిష్టంభనతో ఇరాన్, అమెరికాల మధ్య ఉద్రిక్తతలు క్రమంగా పెరుగుతున్నాయి. అమెరికా తన యుద్ధ నౌకలను పశ్చిమాసియా దిశగా తరలించింది. ఈ సమయంలో ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులు నిర్వహించింది. ఈ దాడులకు ఇరాన్ కూడా ధీటుగానే ప్రతిస్పందించింది. తమ దేశంపై దాడిచేస్తే పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను చట్టబద్ధమైన లక్ష్యాలుగా చేసుకుంటామని ఇంతకు ముందే ఇరాన్ హెచ్చరించింది. ముందునుంచి చెప్పినట్టుగానే బహ్రెయిన్, కువైట్, ఖతార్, ఇరాక్, జోర్డాన్, యూఏఈ, సహా 10 దేశాల్లోని అమెరికా స్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. ఈ పరిణామాలతో ఇరాన్, ఇజ్రాయెల్ సహా పశ్చిమాసియాలోని పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. ప్రతిస్పందనకు తాము వెనుకాడబోమని తేల్చిచెప్పింది. సోషల్‌మీడియాలో ఇరాన్ విదేశాంగ శాఖ చేసిన ఒక ప్రకటనలో, మాతృభూమిని రక్షించుకోవడానికి, శత్రువు సైనిక దాడిని ఎదుర్కోవడానికి సమయంఆసన్నమైందని పేర్కొంది.



## ఇరాన్ ఐఆర్‌జిసి చీఫ్ కమాండర్ హతం

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ (ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్) చీఫ్ కమాండర్ మొహమ్మద్ పాక్పోర్ హతమయ్యాడు. అయితే, అతడి మరణాన్ని ఇరాన్ ఇంకా ధృవీకరించలేదు. పాక్పోర్ ఇరాన్‌లో కీలక నేత. ఆయన ఐఆర్ జీసీకి 260 రోజులుగా నాయకత్వం వహిస్తున్నాడు. అంతకు ముందు అతడు మేజర్ జనరల్‌గా ఉండేవారు. గతేడాది అతడిని ఐఆర్‌జీసీ చీఫ్‌గా నియమిస్తూ ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ 2025లో ఆదేశాలు జారీ చేశారు. అంతకు ముందు ఈ స్థానంలో ఉన్న హుసేన్ సలామి కొనసాగాడు. హుసేన్ మరణం తర్వాత పాక్పోర్ బాధ్యతలు తీసుకున్నాడు. ఐఆర్‌జీసీ బలోపే తమే లక్ష్యంగా అతడు పనిచేశాడు.

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం రాజస్థాన్‌లో అజ్మేర్‌లో ప్రధాని నరేంద్రమోడీ దీనిని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌తో పాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఆరోగ్యకేంద్రాల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పివి టైప్ 16, 18తో పాటు టైప్ 6,11 రకాల నుంచి ఇది రక్షణ కల్పించనున్నట్లు కేంద్రం తెలిపింది. గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రపంచ స్థాయి వ్యూహంలో భాగంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్ చేపట్టాలంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సిఫార్సు మేరకు కేంద్రం దీనిని ప్రారంభించింది. ప్రతి ఏటా 1.15 కోట్ల వ్యాక్సిన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ వ్యాక్సిన్ 2006లో అందుబాటులోకి రాగా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 50 కోట్ల డోసులు పంపిణీ చేశారు. దీంతో పలు దేశాల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లు గణనీయంగా తగ్గినట్లు అంచనా. 160 దేశాల్లో ఇప్పటికే ఈ టీకా పంపిణీ కార్యక్రమం అమల్లో ఉండగా వీటిలో 90 దేశాలు సింగిల్ డోసులు అందిస్తున్నాయి. ప్రపంచంలో క్యాన్సర్ బాధితుల సంఖ్యాపరంగా చైనా, అమెరికా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. 2040 నాటికి దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటా 2 కోట్ల మంది క్యాన్సర్ బారిన పడుతుండగా వీరిలో 15 లక్షల మంది భారతీయులే ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

# మంటల్లో పశ్చిమాసియా
## ఖమేనీ ఆఫీస్ సమీపంలో దాడి
### సురక్షిత ప్రాంతానికి 'సుప్రీం లీడర్'తరలింపు



**జెరూసలేం, ఫిబ్రవరి 28:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో పట్టపగలే ఇజ్రాయెల్ భీకర దాడులు చేపట్టింది. దీంతో నగరంలోని ప్రధాన కేంద్రాల్లో భారీ పొగ కనిపించింది. ఉత్తర టెహ్రాన్‌లోని 30 ప్రాంతాల్లో ఒకేసారి ఈ దాడులు జరిపినట్లు సమాచారం. ఇరాన్ అధ్యక్షుడి భవనం, కీలక ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోనే ఈ దాడులు జరగ్గా మొదటి దాడి సుప్రీం లీడర్ ఆఫీసు సమీపంలోనే జరిగినట్లు తెలిసింది. అయితే, ఆ సమయంలో ఖమేనీ టెహ్రాన్‌లో లేరని, అప్పటికే ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాడులు చేస్తామని అమెరికా బెదరిస్తున్న నేపథ్యంలో ఖమేనీ కొన్ని రోజులుగా బహిరంగంగా కనిపించడం లేదని సమాచారం.

**ప్రతిదాడులకు సిద్ధమవుతోన్న ఇరాన్?**

అమెరికా సాయంతో ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతిస్పందనకు ఇరాన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతిచర్య అత్యంత తీవ్రంగా ఉంటుందని ఓ ఇరాన్ అధికారి చెప్పినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు దాడుల నేపథ్యంలో రాజధాని టెహ్రాన్‌లోని పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు భారీగా క్యూ కట్టారు.

## మార్గదర్శకాలు పాటించండి
### భారతీయులకు ఎంబసీ అడ్వైజరీ



**జెరూసలేం, ఫిబ్రవరి 28:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ మెరుపుదాడులతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తత నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం హెచ్చరిక జారీ చేసింది. భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, భారత పౌరులకు అవసరమైన సహాయం అందించేందుకు స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని బారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

**ప్రధాన సూచనలు:** ఇజ్రాయెల్ అధికారులు, 'హోమ్ ఫ్రంట్ కమాండ్' జారీ చేసే భద్రతా సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ తప్పనిసరిగా పాటించాలి. నివాస ప్రాంతాల్లో లేదా కార్యాలయాల వద్ద ఉన్న రక్షణ కేంద్రాలు, సురక్షిత గదుల గురించి ముందే తెలుసుకోవాలి. అత్యవసర సమయంలో వెంటనే అక్కడికి చేరుకునేందుకు సిద్ధంగా ఉండాలి. ఇజ్రాయెల్ దేశం లోపల అత్యవసరం కాని ప్రయాణాలను ప్రస్తుతానికి పూర్తిగా వాయిదా వేసుకోవాలి. స్థానిక వార్తలు, అధికారిక ప్రకటనలు, అత్యవసర హెచ్చరికలను నిరంతరం గమనిస్తూ ఉండాలి.

## మధ్యప్రాచ్య దేశాలకు సర్వీసులు నిలిపివేసిన ఎయిరిండియా




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థానాలకు తమ విమాన సర్వీసులను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భారీ సైనిక చర్యలు ప్రారంభించడంతో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై సమన్వయంతో దాడులు ప్రారంభించాయి. ఈ పరిణామంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణ మరింత విస్తరిస్తే సుదూర భౌగోళిక, రాజకీయ, ఆర్థిక పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎయిర్ ఇండియా ముందుజాగ్రత్త చర్యగా విమానాలను రద్దు చేసింది. మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మా ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకే అన్ని విమానాలను నిలిపివేస్తున్నాం. భద్రతా వాతావరణాన్ని నిరంతరం అంచనా వేస్తూ, అవసరమైన మేరకు మా ఆపరేషన్లను సర్దుబాటు చేస్తామని ఎయిర్ ఇండియా వెల్లడించింది. ప్రభావితమైన ప్రయాణికులకు తమ బృందాలు అన్ని విధాలా సహకరిస్తాయని హామీ ఇచ్చింది. ప్రయాణికులు తమ విమాన స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో లేదా 91 1169329333, 91 1169329999 నంబర్లకు కాల్ చేయడం ద్వారా 24 గంటల కాల్ సెంటర్‌ను సంప్రదించి తెలుసుకోవాలని సూచించింది. ఎయిర్ ఇండియాతో పాటు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా తన సర్వీసులపై కీలక ప్రకటన చేసింది. గల్ఫ్ రీజియన్‌లోని పరిస్థితుల దృష్ట్యా పశ్చిమ దేశాలకు వెళ్లే అన్ని అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. ప్రయాణికుల భద్రతే తమకు అత్యంతముఖ్యమని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని పేర్కొన్నారు. రద్దయిన విమానాల సమాచారాన్ని ప్రయా ణికులకు వారి రిజిస్టర్డ్ కాంటాక్ట్ వివరాల ద్వారా తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. టికెట్ల మార్పులు, రద్దులకు సంబంధించిన వివరాల కోసం వెబ్‌సైట్‌లోని మేనేజ్ బుకింగ్ విభాగాన్ని సందర్శించాలని సూచించారు.

## ఇరాన్ దాడులక్రమంలో ఇజ్రాయెల్‌లో ఎమర్జెన్సీ



**జెరూసలేం, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై మళ్లీ దాడి చేసింది ఇజ్రాయెల్. ఆ దేశ రక్షణ దళాలు ఇవాళ ముందస్తు దాడులకు పాల్పడినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ తెలిపారు. జాతీయ భద్రతా కారణాల నేపథ్యంలో ఆ దాడులు చేపట్టినట్లు వెల్లడించారు. శనివారం స్థానిక మీడియాలో దాడుల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రసారం అయ్యాయి. ఇజ్రాయెల్‌కు శత్రువుగా మారిన కేంద్రాలను తొలగించాలనుకుంటున్నట్లు ఆ దేశం తన ప్రకటనలో వెల్లడించింది. ఇజ్రాయెల్‌లో దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించారు. క్షిపణులు, డ్రోన్ల దాడులు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎమర్జెన్సీ ప్రకటించినట్లు మంత్రి చెప్పారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయి. భారీ స్థాయిలో జరిగిన బాంబుల వర్షం వల్ల ఆ నగరం నుంచి పొగ వ్యాపిస్తున్నది. టెహ్రాన్ ధ్వంసమవుతున్న వీడియోలను కొన్ని ఛానళ్లు ప్రసారం చేస్తున్నాయి. ఇజ్రాయిలీ సెక్యూర్టీ దళాలు కీలక ప్రకటన చేశాయి. అమెరికాతో కలిసి సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించినట్లు ఓ ఛానల్ తెలిపింది. ఇరాన్ అధ్యక్ష కేంద్రాన్ని టార్గెట్ చేసినట్లు కొన్ని రిపోర్టులు వెలుబడు తున్నాయి. ఇరానియన్ నేతల ఇండ్లను ఇజ్రాయెల్ తమ దాడుల్లో టార్గెట్ చేస్తున్నట్లు అక్కడి ప్రతిపక్షాలు చెబుతున్నాయి. ఇరాన్ ప్రతిపక్ష నేతలు మెసేజ్ రిలీజ్ చేశారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త ఆపరేషన్‌కు తమ మద్దతు ప్రకటించారు. ఇజ్రాయెల్ బలమైందని, ఐడీఎఫ్, ఎయిర్ ఫోర్స్ శక్తివం తమైందని, అత్యంత శక్తివంతమైన ప్రపంచ మీకు అండగా ఉందని ఇరాన్ ప్రతిపక్ష నేత యాహిర్ లాపిడ్ తెలిపారు. ఇరాన్ సుప్రీం నేత అయోతుల్లా అలీ ఖమేనీని పారద్రోలే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు.

## టెహ్రాన్, తబ్రిజ్ ఇతర 30 ప్రాంతాల్లో దాడులు

**టెహ్రాన్, ఫిబ్రవరి 28:** ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు శనివారం నాటి దాడులతో పరాకాష్టకు చేరుకున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై భారీ దాడులు ప్రారంభించాయి. టెహ్రాన్ నగరమంతటా దట్టమైన పొగ కమ్ముకుంది. ఇరాన్‌లోని ఉత్తర నగరమైన తబ్రిజ్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి. మొత్తం 30 ప్రాంతాలు టార్గెట్‌చేసుకుని ఇజ్రాయెల్ దాడులుచేస్తే. అమెరికా అతిపెద్ద నౌక అబ్రహం లింకన్ నౌకపైనుంచి అమెరికా దాడులు చేసిది. ఇజ్రాయెల్ దాడుల్లో ఒక స్కూలుపై బాంబులు పడటంతో 36 మంది విద్యార్థులు మృతి చెందినట్లు ప్రకటించింది. ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర భీకర దాడులు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా మిత్రదేశాలపై విరుచుకుపడుతున్న ఇరాన్‌కూడా విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్, అమెరికా మిత్రదేశాలపై విరుచుకుపడుతున్న ఇరాన్. ఖతార్, యుఎఇ, సౌదీ, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై దాడులుచేసింది. ఎయిర్, నేవల్ బేస్‌లపై మిస్సైల్స్‌లో దాడులు. సౌదీ అరేబియాలో 2 వేల మంది వరకు అమెరికా సైనికులు. ఇరాన్ దుందుడుకు చర్యలు తప్పుబట్టిన ఇరాన్ అబుదాబిలో మిస్సైల్ పడినచోట ఒక ఆసియా వ్యక్తి దుర్మరణం. ఇరాన్‌ఇజ్రాయెల్ దాడులతో మూతబడ్డ పశ్చిమాసియా ఎయిర్‌స్పేస్. ఇరాక్, కువైట్, బహ్రెయిన్, ఖతర్‌లో ఎయిర్‌స్పేస్ మూసివేత. దుబాయ్ నుంచి అన్ని విమాన సర్వీసులను నిలిపివేసిన ఎమిరేట్స్. దుబాయ్ నుంచి వెళ్లాల్సిన, రావాల్సిన ఎమిరేట్స్ విమాన సర్వీసులు ఇజ్రాయెల్ వైమానిక దాడిలో 50 మందికిపైగా స్కూల్ విద్యార్థులు మృతి. బుర్జ్ ఖలీఫాను ఖాళీ చేయిస్తున్న అధికారులు. ఇరాన్ అధినేత ఖమేనీ నివాసాలపైనా దాడులు. ఇరాన్ ప్రెసిడెంట్ పెజెష్కియాన్ నివాసాలపైనా దాడులు జరిగాయి. దీనితో ప్రతిగా ఇరాన్ కూడా ప్రతిదాడులుచేసింది. టెల్ అవివ్‌లో 28 బస్సులు దగ్ధం అయ్యాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ వైమానికదాడులు. ఇరాన్ దాడిలో టెల్ అవివ్‌లో 28 బస్సులు దగ్ధం. కువైట్‌లోని భారతీయులకు ఒడియన్ ఎంబసీ కీలక సూచనలు కువైట్‌లోని భారతీయులకుఇండియన్ ఎంబసీ కీలక సూచనలు. అప్రమత్తంగా ఉండాలని భారత రాయబార కార్యాలయం విజ్ఞప్తి చేసింది.


## FORM - IV
### (See Rule 8)

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | AGA Publications Ltd., D.No.1-187, Kushalpuram Srikakulem Dist., Pin-532005 |
| 2. Periodicity of its publication | : | Daily |
| 3. Printer's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396, Lower Tank Bund Hyderabad - 500 080. |
| 4. Publisher's Name | : | Dr.Gireesh Sanghi |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund Hyderabad - 500 080. |
| 5. Editor's Name | : | Sai Baba Damerla |
| Nationality | : | Indian |
| Address | : | 396,Lower Tank Bund Hyderabad - 500 080. |
| 6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. | : | AGA PUBLICATIONS LIMITED 396,Lower Tank Bund Hyderabad - 500 080. i) Dr. Giresh Kumar Sanghi 1-144, Omar Khan Diara, Sanghinagar, Hayathnagar(M) R.R.Dist - 501 511, Telangana. ii) Smt. Alka Sanghi, 1-143, Sanghinagar, R.R.Dist-501 511, Telangana iii) Gaurav Sanghi, Omar Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana iv) Aashish Sanghi, Omer Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana |

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

Date: 01.03.2026


## తమిళనాడులో డిఎంకెతో కాంగ్రెస్ సీట్ల చర్చలు



**చెన్నై, ఫిబ్రవరి 28:** తమిళనాడులో అధికార డిఎంకె, కాంగ్రెస్ పార్టీల మధ్య సీట్ల పంపకంపై ప్రాథ మికంగా చర్చలు మొదలయ్యాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికలసంఘం షెడ్యూల్ ప్రక టించే అవకాశం ఉండడంతో ఇప్పటి నుంచే సీట్ల పంపకంపై ఇరుపార్టీలు కసరత్తు మొదలు పెట్టాయి. ఎఐసిసి తమిళనాడు ఇన్‌ఛార్జి గిరీష్ చోదంకర్, టిఎన్‌సిసి చీఫ్ సెల్వపెరుంతగై, ఎఐసిసి కో ఇన్‌ఛార్జి నివేదితా ఆల్వా డిఎంకె రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. డిఎంకె సీనియర్ నేత టిఆర్ బాలు నేతృత్వంలోని ప్యానెల్‌తో చర్చలు ప్రారంభించారు. తమిళనాట 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేసింది. ఈసారి కనీసం 35 స్థానాలు తమకు కేటాయించాలని, రెండు రాజ్యసభ స్థానాలు కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. తొలుత అధికారంలో కూడా భాగస్వామ్యం కావాలన్న డిమాండ్ కూడా డిఎంకె ముందుంచింది. ప్రస్తుతానికి ఆ విషయాన్ని పక్కనపెట్టి అధిక సీట్లు, రాజ్యసభ సీటు విషయంలో పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు డిఎంకె మాత్రం 27,28 స్థానాలు ఒక రాజ్యసభ సీటును ఆఫర్ చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఒకవేళ డిఎంకె, కాంగ్రెస్‌ల మధ్య సీట్ల పంపకం విఫలమైతే తమిళనాడులో కొత్త పొత్తులు చిగురించే సూచనలు కనిపిస్తున్నాయి. టివికె విజయ్‌తో కలిసి వెళ్లే విషయాన్ని కాంగ్రెస్ పరిశీలించవచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అటు విజయ్ పార్టీ కూడా కాంగ్రెస్‌తో కలిసి వెళ్లే అంశంపై సుముఖంగా ఉంది. దీనిపై విజయ్ నేరుగా స్పందించనప్పటికీ ఆయన తండ్రి ఎస్‌ఎ చంద్రశేఖర్ మాత్రం ఇప్పటికే హింట్ ఇచ్చారు.

## జమ్మూ కాశ్మీర్ విజయంలో టీమిండియా మాజీ అటగాడు అజయ్ శర్మ కృషి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఉత్తరాది జట్లలో చిన్న జట్టుగా పేరొందిన జమ్మూ కాశ్మీర్ దేశవాళి క్రికెట్‌లో రారాజుగా వున్న రంజీ ట్రోఫి తొలిసారిగా గెలుపొందడం వెనుక టీమిండియా మాజీ అటగాడు అజయ్ శర్మ కృషి విశేషంగా వుంది. 1990-2000 దశకంలో మొదట ఢిల్లీ ర ంజీ జట్టులో బ్యాట్స్‌మెన్‌గా ఓ వెలుగు వెలిగిన అజయ్ శర్మ అనంతరం కొంత కాలం టీమిండియా వన్ డే జట్టులోనూ వున్నాడు. ఆ తరువాత పలు జట్లకు కోచ్‌గా పనిచేసిన అజయ్ శర్మ శిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించేవాడని పేరుంది. బిసిసిఐ అధ్యక్షుడు మిధున్ మిన్హాస్ జమ్మూ కాశ్మీర్ జట్టుకు ఆపరేషన్స్ డైరక్టర్‌గా వున్న సమయంలో అజయ్ శర్మను ఒప్పించి తన జట్టుకు హెచ్ కోచ్‌గా వుండేలా చూశాడు. రెండేళ్ల క్రితం జమ్మూ కాశ్మీర్ జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేబట్టిన అజయ్ శర్మ తొలి ఏడాది చేదు అనుభవాలు చవిచూశాడు. జమ్మూ కాశ్మీర్ జట్టు ప్రదర్శన పెద్దగా లేకపోవడంతో ఆటగాళ్ల విషయంలో అజయ్ శర్మ కఠినంగా వుండసాగాడు. ఇది ఆయనపై ప్రతికూల ప్రభావం చూపింది. 20మంది ఆటగాళ్లలో ఒకరిద్దరు మినహా అందరు అజయ్ శర్మపై వ్యతిరేకంగా చెప్పారు. దీంతో మిథున్ మన్హాస్‌తో పాటు అజయ్ శర్మ సతీమణి రంగంలో దిగారు. జమ్మూ కాశ్మీర్ ఆటగాళ్లతో కఠినంగా కాకుండా సౌమ్యంగా వుండాలని సూచించారు. దీని తరువాత అజయ్ శర్మ జమ్మూ కాశ్మీర్ ఆటగాళ్లతో స్నేహంగా వుండసాగాడు. దీంతో వారంతా అజయ్ శర్మను సార్ అనే బదులు అజయ్ భాయ్ అని ప్రేమగా పిలవసాగారు. దీని ఫలితంగా జమ్మూ కాశ్మీర్ జట్టు ఈ ఏడాది పటిష్టమైన విదర్భ, ముంబాయి, ఢిల్లీ, మధ్యప్రదేశ్ జట్లను వారి సొంత మైదానాల్లో ఓడించింది. అజయ్ శర్మ కోచింగ్ బృ ందంల బౌలింగ్ కోచ్‌గా కృష్ణ కుమార్, ఫీల్డింగ్ కోచ్ దిశాంత్ యాగ్నిక్ కీలకంగా వ్యవహరించారు. ఇక ఫైనల్‌కు ముందు అజయ్ శర్మ ఆటగాళ్లకు చేసిన సూచన మరింత కీలకంగా వుంది.

01-3Pg6exHNWMJQE.qxdo/p:01-3Pg6exHNWMJQE.qxd 1/1/02 7:38 AM Page 1






ఇజ్రాయెల్ మిస్సైల్ దాడులకు శనివారం టెహ్రాన్‌లో దగ్ధమవుతున్న భవనాలు

# భీకర పోరు

>> అనేకమంది సీనియర్ అధికారులు మృతిచెందారని ఇజ్రాయెల్‌ప్రకటించింది. అయితే తమకు ఎవరి అవసరం లేదని, తమను తామేరక్షించుకుంటామంటూ ఇరాన్ ఆర్థికమంత్రి ప్రకటించారు. ఇదిలా ఉంటే ఇరాన్ నాయకత్వాన్ని మార్చేసామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ప్రకటిస్తే అదేమీ సాధ్యంకాదని ఇరాన్ ఆర్థికమంత్రి ప్రకటించారు. తమనుతాము రక్షించుకోగలమని ప్రకటించిన ఇరాన్ అమెరికా మిత్రదేశాలయిన కువైట్, యుఎఇ, సౌదీ అరేబియా, ఖతార్, బహ్రెయిన్ దేశాల్లోని అమెరికా ఎయిర్‌బేస్, సైనికస్థావరాలపై మూకుమ్మడి దాడులుచేసింది. దీనితో మధ్యప్రాచ్యంలోని దేశాలన్నీ ఎయిర్‌బేస్‌లను మూసివేసాయి. విమాన సర్వీసులు నిలిపివేసాయి. అణ్వాయుధ తయారీని ఇప్పటికైనా నిలిపివేయాలని లేదంటే ఇరాన్‌నునాశనంచేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్ తదితర 30 నగరాలే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులు చేసాయి. అనేక మంది ఇరానియన్ పౌరులు మృతిచెందారని ఇరాన్‌ప్రకటించింది. ప్రతీకారం మూల్యం భారీగా ఉంటుందని హెచ్చరించింది. ఇలా ఉంటే మతపెద్ద ఖమైనీ, అధ్యక్షుడు పెజెస్కియాన్‌లను సురక్షిత స్థావరాలకు తరలించామని, వారు సజీవంగా ఉన్నట్లు వెల్లడించిన ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చి ప్రకటనలను ఇజ్రాయెల్ కొట్టివేసింది. సుమారు 30 నగరాలపైఏకకాలంలో దాడులుచేయడంతో పౌరులు ఇళ్లనుంచి బయటికి రావడమేమానేసారు. ఒక స్కూలుపై క్షిపణి దాడి జరగడంతో 50 మందికిపైగా విద్యార్థులు చనిపోయారు. డజన్లకొద్దీ గాయాలపాలయ్యారు. సౌదీ అరేబియాలోని బుర్జ్‌ఖలీఫాను ఖాళీచేయించారు. అలాగే అబూదాబి, రియాద్, ఖతార్, ఒమన్ బహ్రెయిన్ దేశాల్లోని ఎయిర్‌బేస్‌లు, అమెరికా స్థావరాలన్నింటిపైనా ఇరాన్ దాడులుచేస్తుండటంతో ఆదేశాలు గగనతలాలన్నింటినీ మూసివేసాయి. అయితే ఇరాన్‌పై అమెరికా టోమ్‌హాక్, బంకర్ బస్టర్ బాంబులు, బాలిస్టిక్ క్షిపణులు, యుద్ధవిమానాలు, ప్రెసిషన్ గైడెడ్ బాంబుల్ని అమెరికా ప్రయోగిస్తే ఇజ్రాయెల్ తనదైనశైలిలో క్షిపణి దాడులుచేస్తోంది. సుదూర లక్ష్యాలుసైతం ఛేదించే బాంబులు, క్షిపణులను ప్రయోగిస్తోంది. ఇరాన్ అణు తయారీ వ్యవస్థను నాశనం చేయడమే లక్ష్యమని, మాట వినకుంటే నాశనంచేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ప్రకటించిన కొద్దిసేపటికే దాడులు భారీ ఎత్తున కొనసాగాయి.

**హార్మోజ్ జలసంధిమూసివేతతో షురూ:** హార్మోజ్ జలసందిమూసివేతతో అసలు ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకంగా ఉన్న హార్మోజ్ జలసంధి ఇరాన్‌పరిదిలోనే ఉండటంతో అమెరికాతో తలెత్తిన ఉద్రిక్తతలతో మూసివేసింది. దీనితోప్రపంచ ఇంధనరవాణాకు బ్రేక్‌పడింది. దీనికితోడు ఇరాన్ అక్కడే సమీపంలో సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలుచేసింది. అమెరికా ఈ చర్యను రెచ్చగొట్టేచర్యగా చూసింది. వందలకొద్దీ యుద్ధవిమానాలను అబ్రహాం లింకన్‌యుద్ధనౌకవంటి భారీ నౌకలనున ఇరాన్ సమీపంలోని జలాల్లోకి ప్రవేశపెట్టి ఇరాన్ రాజదాని లక్ష్యంగా దాడులుచేస్తోంది.

**ఇరాన్‌ప్రతీకార దాడులు:** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలుచేస్తున్న దాడులకుప్రతిగా ఇరాన్‌సైతం దాడులుచేసింది. సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల్లో ఉన్న అమెరికా సైనిక, ఎయిర్‌బేస్‌లే లక్ష్యంగా క్షిపణులతో విరుచుకుపడింది. దీనితో మొత్తం అన్నింటినీ మూసివేసారు. సైనికులను అప్రమత్తంచేసిన దేశాలుప్రతిగా గగనతలాలన్నింటినీ మూసివేసాయి. జెరూసలెం లక్ష్యంగా ఇరాన్ కూడా భారీ క్షిపణులతో విరుచుకుపడింది. అయితే వీటిని తమ వైమానిక రక్షణ వ్యవస్థ కూల్చివేస్తోందని ఇజ్రాయెల్‌ప్రకటించింది. అబుదాబిలో యూఏఈ ఎయిర్‌ఫోర్స్, యూఎస్ ఎయిర్‌ఫోర్స్ కలిసి అల్ ధఫ్రా ఎయిర్ బేస్‌ను పంచుకుంటాయి. దుబాయిలోని జబేల్ అలీ పోర్ట్‌ను యూఎస్ నేవీ వాడుకుంటుంది. ఇక్కడ అమెరికా యుద్ధ నౌకలు, విమానాలు దిగుతుంటాయి. దోహాలో అల్ ఉదెయిద్ ఎయిర్ బేస్‌ను యూఎస్ సెంట్రల్ కమాండ్ వాడుకుంటుంది. సౌదీ అరేబియాలో 2,000 మందికిపైగా అమెరికన్ సైనికులున్నారు. ఇక్కడి బేస్ అమెరికా సైన్యానికి కీలక స్థావరంగా ఉంది. మిస్సైల్స్, ఇతర ఆర్మీ స్థావరాలు వంటివి ఇక్కడున్నాయి. బహ్రెయిన్‌లోని మనామా హెడ్ క్వార్టర్స్‌లోని అమెరికాకు చెందిన ఐదో నావికా స్థావరంపై ఇరాన్ మిస్సైల్ దాడి చేసింది. ఈ మిస్సైల్స్‌ను అడ్డుకున్నట్లు బహ్రెయిన్ ప్రకటించింది. మిగతా వివరాలు తర్వాత వెల్లడిస్తామని తెలిపింది. అయితే, ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేదని ఖతార్, సౌదీ ప్రకటించాయి. యుద్ధం నేపథ్యంలో ఇరాన్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లలో ఎయిర్ స్పేస్‌ను ప్రస్తుతానికి మూసివేశారు.



# వేట్లపాలెంలో విస్ఫోటం తీవ్ర దిగ్భ్రాంతికరం

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: డి.సిఎం పవన్

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** వేట్లపాలెం బాణాసంచా పరిశ్రమలో సంభవించిన విస్ఫోటనంలో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ జిల్లాలో బాణసంచా పరిశ్రమలో పేలుడు జరిగి 21 మంది మరణించిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేట్లపాలెం వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఆవేదనకు గురయ్యానని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ దుర్ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. వేట్లపాలెం, జి.మేడపాడు మధ్య పంట పొలాల్లో బాణసంచా తయారు చేస్తున్నారు. అడపా నాని అనే వ్యక్తి పొలాల్లో చదును చేసి బాణసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వరిపొలాల మధ్య ఎవరూ రాలేని ప్రాంతంలో ఈ బాణసంచా కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇక్కడ రోజూ 25 నుంచి 30 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువగా మహిళలే ఉన్నారు. శనివారం మధ్యాహ్నం తర్వాత బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. దాదాపు గంటకుపైగా పేలుళ్లు కొనసాగినట్లు స్థానికులు సమాచారంగా వివరించారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామా లకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడానికి మంత్రి కందులదుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లను ఘటనాస్థలానికి పంపించినట్లు తెలిపారు.

# అగ్ని ప్రమాదంపై వైఎస్.జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత విషాదకరమన్న వైఎస్ జగన్.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై వైఎస్.జగన్ ఆవేదన వ్య క్తం చేశారు. " వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ పేలుడు ఘటనలో పలువురు కార్మికులు మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించాలి " అని వైఎస్ జగన్ సూచించారు.

# ఇరాన్‌ను నాశనం చేస్తాం

>> హెచ్చరికలు చేసినా ఇరాన్ అణుకేంద్రాలను పునర్నిర్మించడానికి, క్షిపణులను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. అందువల్లే ఆ దేశానికి వ్యతిరేకంగా భారీ సైనిక చర్య చేపట్టామని వెల్లడించారు. ఇక ఎప్పటికీ ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండకుండా వాటిని పూర్తిగా నాశనం చేస్తున్నామన్నారు. ఆ దేశ నాయకులు ఇప్పటికైనా తమ మాట వినకపోతే మొత్తం దేశాన్ని నాశనం చేస్తామని హెచ్చరించారు. ప్రపంచంలోని ఉగ్రవాదానికి ఇరాన్ అతిపెద్ద మద్దతుదారని ట్రంప్ అన్నారు. ఇటీవల నిరసనలు చేపట్టిన తన సొంతపౌరులను అక్కడి ప్రభుత్వం వీధుల్లో దారుణంగా చంపేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాద పాల నలో ఉన్న దేశం దగ్గర అణ్వాయుధాలు ఉండడం ప్రమాదకర మని అందువల్లే వాటిని నాశనం చేయాలని నిర్ణయిం చుకున్నామన్నారు. ఇరాన్ పాలకుల ముప్పు నుంచి అమెరికాను రక్షించుకోవడమే తమ లక్ష్యమన్నారు. ఇకనైనా అణ్వాయుధాల కోసం వారు చేసే దుర్మార్గపు ప్రయత్నాలు మానుకోవాలని లేదంటే మరిన్ని తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.





శనివారం వేట్లపాలెంలో బాణాసంచా తయారీకేంద్రం వద్ద మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

# టిటిడి బోర్డులోకి మళ్లీ జంగా



**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల తిరుమలలో స్థలం కేటాయింపుకు సంబంధించిన వివాదంలో బోర్డునుండి వైదొలగిన మాజీ సభ్యుడు జంగా కృష్ణమూర్తి తిరిగి బోర్డులోకి రానున్నారు. శనివారం ఈ మేరకు తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశంలో టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజీనామాను తిరస్కరించారు. అయితే ఆయన రాజీనామా ఆమోదించకపోవడంతో బోర్డు సభ్యుడుగా కొనసాగింపుకు పాలకమండలి తీర్మానం చేసింది.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి 'బ్లూ జెట్ హెల్త్ కేర్'

>>గ్రౌండింగ్ కు దోహదపడుతోంది. ప్రతి విజయవంతమైన ప్రాజెక్టు వెనుక, ప్రతి పరిశ్రమల వెనుక, ప్రతి ఉద్యోగం వెనుక ఒక మానవ కథ ఉంటుంది. గతేడాది నా సొంత నియోజకవర్గమైన మంగళగిరికి చెందిన వేణుబాబు నన్ను కలుసుకున్నారు. అది కేవలం అధికారిక సమావేశం కాదు.. ఆశతో నిండిన సంభాషణ. ఆయన బ్లూ జెట్ హెల్త్‌కేర్ సంస్థ సీనియర్ అధికారిగా మాత్రమే కాకుండా, ఏపీకి చెందిన వ్యక్తిలా మాట్లాడారు. దేశవ్యాప్తంగా విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని చెప్పి.. ఎందుకు మన రాష్ట్రం కాదు? మన ప్రజలకు అవకాశాలు ఎందుకు సృష్టించకూడదు అని ప్రశ్నించారు. ఆ భావనే ఈ ప్రాజెక్టుకు ప్రేరణ అయింది. ఆయన ఆసక్తి వ్యక్తం చేసిన వెంటనే, దాన్ని సాధారణ ప్రతిపాదనగా కాకుండా, పెట్టుబడిని స్వదేశానికి తీసుకురావడానికి ఒక అవకాశంగా చూశాం.ప్రకటనలకే పరిమితం కాకుండా పరిశ్రమల గ్రౌండింగ్ కు ప్రాధాన్యత ఇవ్వడమే ఏపీ మోడల్‌ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని వెంటనే సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. ముఖ్యంగా ఎలాంటి ఆలస్యం లేకుండా జాగ్రత్తపడ్డాం. అతి తక్కువ కాలంలోనే రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్IIలో 102 ఎకరాలకు పైగా భూమి కేటాయించడం జరిగింది. అవసరమైన అనుమతులు, ఒప్పందాలు వేగంగా పూర్తయ్యాయి. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాం. ఈరోజు శంకుస్థాపన చేస్తున్నాం. ఒక సంభాషణ నుంచి భూమిపూజ వరకు వచ్చిన ఈ ప్రయాణం ఆంధ్రప్రదేశ్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందన్నారు.

# బతుకులు బుగ్గి

>> గ్రామంలో సూర్య ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో భారీ పేలుడు సంభవిం చడంతో సుమారు20మంది సజీవ దహనమ య్యారు.వీరిలో 18 మంది మంటల్లోనే సజీవ దహనం. మృతుల్లో 9 మంది మహిళలు..9 మంది పరిస్థితి విషమం.ప్రాణాలతో సురక్షి తంగా బయటపడ్డ ఇద్దరు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ విస్ఫోటనం సంభవించింది. మండలంలోని వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మందుగుండు సామాగ్రి ఒక్కసారిగా పేలిపోయింది. హఠాత్తుగా జరిగిన ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో.. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో స్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో కొన్ని గంటల్లో మాటలను అదుపుచేశారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టమంతా జరిగిపోయింది. ఘటన జరిగిన సమయంలో 31 మంది కూలీలు.. ఆ కేంద్రంలో పని చేస్తున్నారు. వారిలో .. ఈ ఘటనలో 18 మంది సజీవ దహనం అయ్యారు. మరో 3గురు కాకినాడ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మొత్తం 21 మంది ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. మృతుల్లో 9మంది మహిళలు ఉన్నారు. మరో 9మంది పరిస్థితి విషమంగా ఉంది. వివిధ హాస్పిటల్ లో వీరంతా చికిత్స పొందుతున్నారు. ఈ ఘోర ప్రమాదం నుండి ఇద్దరు మాత్రమే సురక్షి తంగా బయటపడగలిగారు.

**భారీ పేలుడు పదార్థాల వల్లే అనర్థం..?:** సూర్య శ్రీ బాణాసంచా కేంద్రంలో భారీగా పేలుడు పదార్థాలు కలిగి ఉండటం కారణంగా భారీ విస్ఫోటనం జరిగిందని భావిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాల్లో ఇది అతి పెద్ద ప్రమాదంగా తెలుస్తోంది. ప్రతి ఏటా దీపావళి సమయంలో.. ఉమ్మడి జిల్లాలోని ఏదో ఒక ప్రాంతంలో బాణాసంచా కేంద్రాల్లో పేలుళ్లు సంభవించడం సర్వ సాధారణంగా మారింది. ఇటీవల రాయవరంలోని గణపర్తి బాణాసంచా కేంద్రంలో పేలుడు సంభవించి పదిమంది మృతి చెందారు. ఈ ఘటన మరువక ముందే. ఇప్పుడు ఏకంగా 24 మంది మృతి చెందడంతో.. సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**బాణాసంచా దుర్ఘటనలో మృతుల వివరాలు..**

వేట్లపాలెం గ్రామానికి చెందిన గండి మంగ (43) ,వల్లూరి రవి (35) , బిక్కిన కరుణ సుబ్బారావు ( 45), సాధనాల సత్య వేణి (44).గొడతా నాని (26), సాకుమల్ల రాఘవరావు (50), అడబాల శ్రీనివాసరావు (55), తుంపల లోవ (38),చింతల రమణ (60) నూకెళ్ల దేవి(45), జి మేడపాడు కు చెందిన గంపల మంగ, గంపల నాగరాజు, గుడపర్తికి చెందిన మండిపల్లి చిన్ని (44), గొడతా మహేష్ (41), గొడతా రమణ (48), కడింపల్లి ధనరాజు (55), సామర్లకోటకు చెందిన దర్శిపాటి నాని(38), ఏడిద సంపత్ కుమార్ (25), పెద్ద బ్రహ్మ దేవంకు చెందిన మడక రాఘవమ్మ (55), మరొక మహిళ కడింపల్లి కృపమ్మ తదితరులు ఉన్నారు. భారీ పేలుడు ఘటనపై విచారణ కొనసాగుతోంది. ఏపీ స్టేట్ ఫోరెనిక్స్ ల్యాబ్. నిపుణులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించి, కొన్ని పేలుడు వస్తువులను సేకరించారు. షార్ట్ సర్క్యూట్. కారణంగా ఈ ప్రమాదం జరిగిం దా..? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా.. అనే కోణంలో విచారణ కొనసాగుతుంది. డాగ్ స్క్వాడ్ ద్వారా కూడా తనిఖీలు చేపట్టారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అగ్ని ప్రమాదం జరిగిందని తెలియడంతో హుటా హుటీనా సామర్లకోట జూనియర్ కళాశాలలో హెలిపాడ్ దిగి రోడ్డు మార్గం గూండ వేట్లపాలెం ఘటన స్థలానికి వచ్చి స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సంఘటన వివరాలను సీఎం చంద్రబాబుకు వివరించారు. రెవెన్యూ, పోలీస్. అగ్నిమాపక శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు స్వయంగా మాట్లాడి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ,అగ్ని ప్రమాదంలో గాయపడిన ప్రమాద బాధితుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. పేలుడు ఘటనలో మరి కొంతమంది పరిస్థితి విషమంగా మారడంతో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. అక్కడినుండి సామర్లకోట పిహెచ్ సీ సెంటర్ కు చేరుకొని క్షతగాత్రులతో మాట్లాడి సంఘటన వివరాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు వెంట హోమ్ శాఖ మంత్రి అనిత , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, గున్నం చంద్రమౌళి, మాజీ ఎమ్మెల్యే వర్మ బాధితులను పరామర్శించారు.

**వేట్లపాలెం ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి:** ఈ ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు ప్రకటించారు.

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి:** డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ బాణాసంచా తయారీ పేలుడు సంఘటన స్థలానికి చేరుకుని విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికుటుంబాలను పరామర్శించి అన్ని విధాల ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేలుడు ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్‌తీవ్ర దిగ్భ్రాంతి చెందారని, దుర్ఘటనలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని మంత్రి కందులు దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులు సస్పెన్షన్:** వేట్లపాలెంలో జరిగిన బాణా సంచా పేలుళ్లలో 23 మంది మృతి చెందిన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు బాద్యులుగా పెద్దాపురం ఆర్డీవో, డిఎస్పి, ఫైర్ ఆఫీసర్, లేబర్ ఆఫీస్ రలను సస్పెండ్ చేసినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వేట్లపాలెంలో బాణసంచా పేలుళ్ల 23 మంది మృతి చెందినట్లు తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పేలుళ్ల జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నలుగురు అధికారులను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

# ప్రాథమిక విద్యను మాతృభాషలో చదవండి

>>నిలయంగా నిలిచిందనే విషయం మనందరికీ తెలిసిందే నన్నారు. తాను తమిళనాడు కోయంబత్తూర్‌లో పర్యటించినప్పుడు ఒక ఇంట్లో తెలుగు మాట్లాడుతున్నారు. ఒక 10 నిమిషాల పాటు. ఏదైనా ఒక విషయం మీద. నేను ఆంగ్ల పదం ఉపయోగించకుండా తెలుగునే మాట్లాడతానని ప్రయత్నం చేయండి. తెలుగు భాషనే నేను మాట్లాడుతాను. ఇతర పదాలు దొర్లకుండా అనే ఒక ప్రయత్నం చేస్తూ మీరు మొదలుపెడితే, తప్పకుండా తెలుగు మీకున్నటువంటి ఉన్నత భావాలు మరింత పెరుగుతాయని హరిబాబు తెలిపారు. శాసన మండల చైర్మన్ మోసేన్ రాజు ప్రసంగిస్తూ వెయ్యేళ్ళ నాటి తెలుగు భాష చస్తే జాతి చస్తుందన్న పెద్దల మాటను గుర్తుంచుకోవాలన్నారు. స్థానిక శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు ప్రసంగిస్తూ తెలుగు భాషకు స్వర్గీయ ఎన్టీ రామారావు అత్యంత ప్రాధాన్యత కల్పించారన్నా రు. సహస్రావధాని గరికపాటి నరసింహారావు ప్రసంగిస్తూ తెలుగు భాష ఔన్నత్యం, ప్రాచీన సాహిత్యం, జానపద సంస్కృతిని అంతర్జాతీయ ప్రేక్షకులకు పరిచయం చేయాలన్నారు. ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన తెలుగు ప్రియులందరినీ ఈ గొప్ప సాహిత్య దినోత్సవ సందర్భంగా ఘనంగా స్వాగతం పలికారు. ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబుతో పాటు ఏపీ శాసనసభ స్పీకర్ చింతపల్లి అయ్యన్నపాత్రుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహా సహస్రావధాని గరికపాటి నరసింహారావు, సనాతన ధర్మ ప్రవచన చక్రవర్తి, వాగమృత మూర్తి బ్రహ్మ చాగంటి కోటేశ్వరరావు, ప్రముఖ రచయిత, సినీ నటుడు తనికెళ్ల భరణిలు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. తెలుగు భాషా పరిరక్షణ కోసం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ చైర్మన్ కలిదిండి వీర వెంకట సత్యనారాయణరాజు (చైతన్య రాజు) చేస్తున్న సేవలో అభినందనీయమని పలువురు కొనియాడారు. సభా ప్రాంగణం వద్ద అన్నవరం, భద్రాచలం, సింహాచలం, ద్వారకాతిరుమల, అయినవిల్లి దేవాలయాల నమూనా వాహనాలు, తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చేసిన ఏర్పాట్లు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఒడిశా గవర్నర్కు, ముఖ్య అతిథులకు నిర్వాహకులు ఘన సత్కారం నిర్వహించి, మెమొంటోలు అందజేశారు. వేద పండితులు వేద స్వస్తి పఠించారు. అనంతరం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గిడ్డి సత్యనారాయణ, దాట్ల సుబ్బరాజు, వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, పేరాబత్తుల రాజశేఖరం, సోము వీర్రాజు, ప్రముఖులు వారణాసి రామ్ మాధవ్, తులసిరెడ్డి,కె. నారాయణ, ప్రముఖ శిల్పి రాజ్ కుమార్ వడయార్, అముడా చైర్మన్ అల్లాడ సోంబాబు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీవారి ముడుపుపత్రం' ఓకే

>> ఒంటిమిట్ట కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులను ఆకట్టుకునేలా 4.25 కోట్లతో విద్యుత్ అలంకరణలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్‌ఈడి బోర్డులు ఏర్పాటుకు నిర్ణయం.ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్ మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా తిరుపతిలో 356 మంది, తిరుమలలో 371 మంది భద్రత సిబ్బంది నియామకానికి ఆమోదం తెలిపారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో 8 కోట్లతో ఎక్స్ రే బ్యాగేజ్ స్కానర్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. టిటిడి ఆలయాల్లో పరిచారకులుగా పని చేస్తున్న 51 మందికి అర్చకులుగా పదోన్నతి కల్పించడానికి ప్రభుత్వానికి నివేదించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో వేంకటేశ్వర దివ్య క్షేత్రం నిర్మాణానికి 14.25 కోట్లు రూపాయలు కేటాయించారు.

# బాలికల సంరక్షణే ధ్యేయం

>>కల్పిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ పరిశోధన కోసం కర్నూలులో ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కలుషిత వాతావరణం, ఆహారంలో పురుగు మందుల వాడకం వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పోలియోను ఏ విధంగా తరిమికొట్టామో, అలాగే క్యాన్సర్‌పై కూడా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆయన ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన పరిశుభ్రత విషయంలో అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు, వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, హెల్త్ డైరెక్టర్ కె.పద్మావతి, రాష్ట్ర ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ దేవి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జీవనరాణి, వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

# పాక్‌పై దాడులకు ఆత్మాహుతి దళాలు!

>> ప్రతీకారంగా ఆత్మాహుతి దళాలను సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు అఫ్గన్‌లోని నంగర్‌హార్‌కు చెందిన ప్రభుత్వ మీడియా బఖ్తర్ ఆత్మాహుతి దళం ఫోటోను పంచుకుంది. బాంబర్లు పేలుడు పదార్థాలు ఉన్న దుస్తులు, కారు బాంబులతో ప్రధాన లక్ష్యాలపై దాడులకు సిద్ధంగా ఉన్నారని అఫ్ఘన్ భద్రతా వర్గాలు చెప్పినట్లు పేర్కొంది. పాకిస్థాన్ సరిహద్దుల్లో డ్యూరాండ్ రేఖ వెంబడి పక్తియా, పక్తికా, ఖోస్ట్ ప్రావిన్సులు సహా పలు ప్రాంతాల్లో తీవ్రమైన దాడులు, ప్రతీకార చర్యలు కొనసాగుతున్నట్టు తాలిబన్ డిప్యూటీ అధికార ప్రతినిధి హామదుల్లా ఫిత్రాత్ పేర్కొన్నారు.

మరోవైపు, ఇరు దేశాలూ ప్రాణనష్టంపై పొంతనలేని లెక్కలు వెల్లడించడం గమనార్హం. తమ దాడిలో 133 మంది తాలిబన్ సైనికులు హతమయ్యారని, మరో 200 మందికిపైగా గాయపడ్డారని, 27 పోస్ట్‌లను ధ్వంసం చేశామని పాకిస్థాన్ ప్రకటించింది. అటు తాలిబన్లు కూడా 55 మంది పాక్ సైనికులు చనిపోయారని, 19 పోస్ట్‌లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నంగర్‌హార్‌లో తమ సైనికులు 8 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 11 మంది గాయపడ్డారని, 13 మంది పౌరులకు గాయాలైనట్టు వెల్లడించారు. అఫ్గన్‌లో తాలిబన్లే లక్ష్యంగా జరిపిన వైమానిక దాడుల అనంతరం కాందహార్ గగనతలంలో పాక్ వైమానిక దళ యుద్ధ విమానాలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్టు పీటీవీ పేర్కొంది. ఎటువంటి దాడులనైనా ఎదుర్కోడానికి పాక్ సాయుధ బలగాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్టు తెలిపింది. తమ సహనం, ఓపిక ముగిశాయని, అఫ్గన్‌తో బహిరంగ యుద్ధం ఆరంభమైందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ తెలిపారు.

తమ భూభాగంలో ఉగ్రవాదాన్ని తాలిబన్లు ప్రోత్సహిస్తున్నారని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను ఖండించిన తాలిబన్ ప్రభుత్వం అది పాక్ అంతర్గత భద్రత వైఫల్యమని స్పష్టం చేసింది. గత రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో పరిస్థితి ఉప్పు నిప్పులా ఉంది.

## వారం - వర్జ్యం

01-03-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
త్రయోదశి రా.7.12
పుష్యమి ఉ.8.35
వర్జ్యం : రా.9.00-10.33
దు.సా.4.37-5.24
శుభసమయం: ఉ.6.30-7.30, సా.6.30-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబంలోని పెద్దలు, వృద్ధులు పదేపదే విసుగు తెప్పిస్తారు. వాళ్ళను ఏమీ అనలేని పరిస్థితి ఏర్పడుతుంది.వస్త్రలాభం.

**వృషభం:** ఇతరుల సలహాలు, అతి జాగ్రత్తలు విసుగు పుట్టిస్తాయి. నిజమైన మిత్రులెవరో, శత్రువులెవరో తెలుసుకుంటారు.ధనలాభం.

**మిథునం:** గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి ప్రణాళికను రూపొందిస్తారు. అభివృద్ధికి కృషి చేస్తారు.

**కర్కాటకం:** ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తిని కనబరుస్తారు. వ్యాపారస్తులకు వ్యక్తిగత నైపుణ్యానికి తగినటువంటి అవకాశాలువస్తాయి.

**సింహం:** వాయిదా పడుతున్న కోర్టు వ్యవహారాలు పరిష్కారదశకు వస్తాయి. రహస్యమైన చర్చలను సాగిస్తారు.

**కన్య :** బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. సంఘంలో గుర్తింపు కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకుంటారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** మొండి బాకీలు వసూ లవుతాయి. అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. వ్యవహారాలలో విజయం.

**ధనుస్సు:** కొత్త వ్యాపార, విద్యా సంబంధితమైన విషయములకు గృహ కార్య క్రమములను ప్రారంభించుటకు అనుకూలం.ధనలాభం.

**మకరం:** స్నేహితుల సహకారము పూర్తిగా లభించుటవలన కొన్ని కార్యక్రమములలో విజయమును చవిచూస్తారు.వాహనసౌఖ్యం.

**కుంభం:** అధికారుల అండదండలు లభించుట వలన వృత్తి యందు రాణించ గలుగుతారు. క్రయవిక్రయాలలో జాగ్రత్తలు అవసరం.

**మీనం :** ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

01-03pg10exHMNWJQE.qxd:01-03pg10exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



ఆట

# జమ్మూ కాశ్మీర్‌కు రంజీ కిరీటం

**తొలిసారి ఛాంపియన్‌గా ఆవిర్భావం • తొలి ఇన్నింగ్స్‌తో విజేత • 67యేళ్ల నిరీక్షణకు తెర**



జమ్మూ కశ్మీర్ సరికొత్త చరిత్ర ఆవిష్కరించింది. తొలిసారి రంజీ ట్రోఫీని ముద్దాడింది. కర్ణాటకతో ఫైనల్లో విజయ లాంఛనాన్ని ముగించి కొత్త చాంపియన్‌గా అవతరించింది. జమ్మూ కశ్మీర్ రంజీ ఎడిషన్‌లో అసాధారణ విజయాలు సాధించింది. అద్యంతం నిలకడైన ఆటతీరుతో మేటి జట్లను సైతం ఓడిస్తూ టైటిల్ రేసులో నిలిచింది. ఫైనల్లో కర్ణాటకపైనా జోరు చూపింది. 67 ఏళ్ల నిరీక్షణకు తెరిదించుతూ జమ్మూ కశ్మీర్... తొలిసారి రంజీ ట్రోఫీ సొంతం చేసుకుంది. భావోద్వేగంతో ఆటగాళ్లు ఉక్కిరిబిక్కిరయ్యారు.

**హుబ్లీ:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ ఛాంపియన్‌గా జమ్మూ కశ్మీర్ ఆవిర్భవించింది. హుబ్లీ వేదికగా కర్ణాటకతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. తొలిఇన్నింగ్స్ ఆధిక్యంతో జమ్మూ కశ్మీర్‌కు ట్రోఫీ సొంతమైంది. ఓవర్‌నైట్ స్కోరు 4 వికెట్లకు 186 పరుగులతో చివరిరోజు ఆట కొనసాగించిన జమ్మూ కశ్మీర్ ధాటిగా ఆడింది. ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్, సాహిల్ లోత్రా... కర్ణాటక బౌలర్లపై జోరు చూపుతూ సెంచరీల మోత మోగించారు. లంచ్ సమయానికి మరో వికెట్ కోల్పోకుండా జట్టు స్కోరును 285 రన్స్ చేర్చారు. ఈ క్రమంలో కమ్రాన్ 189 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు.

లంచ్ తర్వాత కూడా ఈ జోడీని విడదీయడంలో కర్ణాటక బౌలర్లు విఫలమయ్యారు. 125బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన సాహిల్... సెంచరీని 226బంతుల్లో నమోదుచేశాడు. సాహిల్‌కు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇదే తొలి శతకం కమ్రాన్ 160, సాహిల్ 101 రన్స్‌తో అజేయంగా నిలిచారు. అయిదో వికెట్‌కు రికార్డు స్థాయిలో 197 పరుగుల భాగస్వామ్యం నడిపారు. చివరకు 342 పరుగుల వద్ద రెండో ఇన్నింగ్స్‌ను జమ్మూ కశ్మీర్ డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 291రన్స్ కలుపుకుని మొత్తం లీడ్ 633 పరుగులకు చేరింది. శుభం పండిర్(121) సెంచరీకి తోడు హసన్(88), పారస్(70), సమద్ (61), కన్హయ్య(70), సాహిల్(72) అర్ధ శతకాలతో రాణించడంతో జమ్మూకశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 584 పరుగుల భారీ స్కోరు చేసింది. అకిబ్ నబీ 5 వికెట్లతో చెలరేగి కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌ను 293 రన్స్‌కు కట్టడిచేశాడు. కర్ణాట ఇన్నింగ్స్‌లో మయాంక్ అగర్వాల్(160) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

మరొక్క సెషన్ ఆట ఉన్నా ఫలితం వచ్చే అవకాశాలు లేకపోవడంతో ఇరు జట్ల సారథులు మ్యాచ్‌ను డ్రాగా ముగిసేందుకు అంగీకరించారు. తొలి ఇన్నింగ్స్‌తో జమ్మూ కశ్మీర్ రంజీ ఛాంపియన్‌గా నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా శుభమ్ పుందిర్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా అకిబ్ నబీ ఎంపికయ్యారు.

**రంజీ ఆరంభం నుంచి చెలరేగిన పరాస్, నబీ**

ఈ ఏడాది రంజీ సీజన్‌లో జమ్మూ కశ్మీర్ ప్లేయర్లు దుమ్ము లేపారు. ఆకిబ్ నబీ,అబ్దుల్ సమద్, పరాస్ డోగ్రా, సునీల్ కుమార్ అసాధరణ ఆటతీరు కనబరిచారు. ఆకిబ్ నబీ 60 వికెట్లతో ఈ సీజన్ లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఫైనల్లో కూడా 5 వికెట్లతో సత్తాచాటాడు. ఐపీఎల్ స్టార్ సమద్ ఈ సీజన్లో 10 మ్యాచ్‌ల్లో 748 పరుగులు చేశాడు. కెప్టెన్ పరాస్ డోగ్రా 637 పరుగులతో జట్టును ముందుండి నడిపించాడు.



## 2 కోట్ల నజరానా

రంజీ విజయంతో జమ్మూ కశ్మీర్ అంతటా సంబరాలు అంబరాన్ని అంటాయి. చివరి రోజు ఆట చూసేందుకు స్టేడియం వచ్చిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా... తమ జట్టు రంజీ ట్రోఫీ అందుకోవడాన్ని కళ్లారా వీక్షించారు. కేరింతలు కొట్టారు. జట్టుకు 2 కోట్ల నగదు బహుమతి ప్రకటించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తమ ఆటగాళ్లను అబ్దుల్లా అభినందించారు

# గెలిచినా... పాక్ ఇంటికే




**కొలంబో:** శ్రీలంకపై గెలుపు టీ20 ప్రపంచకప్ సెమీస్‌లో ప్రవేశించేందుకు సరిపోలేదు. పల్లెకల్‌లో జరిగిన సూపర్8 గ్రూప్2 చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్.. అతిథ్య శ్రీలంకపై స్వల్ప పరుగుల తేడాతో గెలుపొందింది. సెమీస్ చేరాలంటే పాక్‌కు శ్రీలంకపై 64 పరుగుల విజయం తప్పనిసరి. అయితే 5 పరుగులతోనే నెగ్గి ఇంటిదారి పట్టింది. పాక్, న్యూజిలాండ్ చెరో మూడు పాయింట్లతో సమవుజ్జీగా ఉన్నా మెరుగైన నెట్ రన్‌రేట్‌తో కివీస్.. గ్రూప్-2 నుంచి రెండో జట్టుగా సెమీస్‌లో ప్రవేశించింది.

మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు ఫర్హాన్, ఫకర్ జమాన్..ఆరంభం నుండే శ్రీలంక బౌలర్లపై విరుచుకుపడ్డారు. తొలి వికెట్‌కు 15.5 ఓవర్లలో 176 పరుగుల మెరుపు భాగస్వామ్యాన్ని అందించారు. ఈ క్రమంలో ఫర్హాన్ 60 బంతుల్లో శతకం సాధించగా, ఫకర్ జమాన్ 42 బంతుల్లో 84రన్స్ చేసి అవుటయ్యాడు. ఆ తర్వాత పాకిస్థాన్ వేగంగా వికెట్లు కోల్పోయింది. భారీ షాట్లకు ప్రయత్నించి ఒకరి వెంట ఒకరుగా పెవిలియన్ చేరారు. దీంతో స్లాగ్ ఓవర్లలో పాక్ కేవలం 36 పరుగులే చేయగలిగింది.

213 లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకను పాక్ బౌలర్లు కట్టడి చేశారు. 101 పరుగులకే 5 వికెట్లు కూల్చారు. ఈ దశలో పవన్ రత్నాయకే( 37 బంతుల్లో 58) అండగా దాసున్ షనక.. పాక్ సెమీస్ ఆశలపై నీళ్లు చల్లాడు. సిక్సర్ల మోతతో 31 బంతుల్లోనే 76 రన్స్‌తో అజేయంగా నిలిచాడు. షనక్ మెరుపు బ్యాటింగ్‌తో ఓ దశలో శ్రీలంకను గెలిపించే ఊపులో కనిపించాడు. చివరకు 20 ఓవర్లలో 6 వికెట్లకు 207 పరుగులకే పరిమిత మైంది. సూపర్8లో ఆడిన 3 మ్యాచ్‌ల్లోనూ శ్రీలంక ఓడినట్లయింది. పాక్ ఒక విజయంతో సెమీస్ చేరకుండానే నిష్క్రమించింది.



## ప్రపంచ టేబుల్ టెన్నిస్
## భారత్ జోడీకి కాంస్యం

**సింగపూర్:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ సింగపూర్ గ్రాండ్ స్మాష్ లెవెల్ టోర్నీలో మానవ్ ఠక్కర్-మనుశ్ షా జోడీ కాంస్య పతకం సాధించింది. సెమీఫైనల్లో ఆరో సీడ్6-11, 11-7, 10-12, 11-9, 8-11తో ఫెలిక్స్ లెబ్రున్ - అలెక్సిస్ లెబ్రున్(ఫ్రాన్స్)జంట చేతిలో పోరాడి ఓడింది.

మూడో గేమ్‌లో 10-9తో ఆధిక్యంలో నిలిచిన భారత జోడీ వరుసగా మూడు పాయింట్లు కోల్పోయి గేమ్‌ను చేజార్చుకుంది. సెమీస్‌లో ఓడిన మానవ్-మనుశ్‌లకు 3,600 డాలర్ల ప్రైజ్‌మనీతో పాటు 900 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

ఈ టోర్నీ తొలి రౌండ్‌లో బై పొందిన భారత జోడీ రెండో రౌండ్‌లో 11-7, 11-5, 11-9తో గిలెర్మి టియోడోరో-లియోనార్డో ఇజుక (బ్రెజిల్)లపై, క్వార్టర్ ఫైనల్లో 11-8, 11-9, 11-9తో మారిన్ట్ అలెగ్రో-ఆడ్రియన్ రసెన్‌ఫోస్ (బెల్జియం)లపై గెలుపొందింది.

# ఈడెన్‌లో నేడు ఇండియా-విండీస్ హై వోల్టేజ్ క్లాష్
# విజయం చాలు.. సెమీస్ ఖాయం!





సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్న టీమిండియా.. ఫైనల్‌కు మించి అసలు సిసలు పరీక్షను ఈడెన్ గార్డెన్స్‌లో ఎదుర్కోబోతోంది. సెమీస్ రేసులో ఉండాలంటే జింబాబ్వేపై గెలిచి నిలవాల్సిన మ్యాచ్‌లో అదరగొట్టింది. ఇపుడు సెమీసే చేరాలంటే కరేబియన్లపై అలాంటి జోరే చూపాల్సిన పరిస్థితి. జింబాబ్వేతో పోలిస్తే వెస్టిండీస్ టఫ్ టీమ్ కావడం.. ఆ జట్టులో హార్డ్ హిట్టర్లే ఎక్కువగా ఉండడంతో బౌలర్లకు అసలు సిసలు పరీక్ష కానుంది. వీరు ఎంతవరకు విండీస్‌ను కట్టడి చేస్తారన్న అంశంపైనే సెమీస్ బెర్త్ ఆధారపడింది.

**కోల్‌కతా:** టీ20 ప్రపంచ కప్ 2026లో సెమీస్‌కు వెళ్లాలంటే ఒకే ఒక్క అడ్డంకిని టీమ్ ఇండియా అధిగమించాలి. ఇక్కడ నెట్‌రన్‌రేట్‌తో పనేలేదు. విజయం సాధిస్తే చాలు..సెమీస్ బెర్తు ఖాయం. ప్రత్యర్థి విండీస్ పరిస్థితీ ఇంతే. తొలి బంతినుంచే భారీ షాట్లతో విరుచుకుపడే బ్యాటింగ్ లైనప్‌తో భారత స్టార్ బౌలర్ల మధ్య పోరు ఆసక్తి రేపుతోంది. పొట్టికప్ సూపర్8లో భారత్, వెస్టిండీస్ తమ చివరి మ్యాచ్‌లో తలపడేందుకు సిద్ధమయ్యాయి. కోల్‌కతా వేదికగా మ్యాచ్ జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనుంది. విండీస్ జట్టులో దూకుడుగా ఆడే బ్యాటర్లకు కొదవేం లేదు. ఈ టీ20 ప్రపంచ కప్‌లో ఎక్కువ సిక్స్‌లు కొట్టిన జట్టుగా విండీస్ ఉంది. ఈబ్యాటర్ ఔటయ్యాడని సంబరపడేలోగా మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడేస్టార్లు విండీస్ సొంతం.

చివరి మ్యాచ్‌లో గెలవడం మనకెంత ముఖ్యమో.. వారికీ అంతే. వెస్టిండీస్ జట్టులో షిమ్రోన్ హెట్మెయర్ వికెట్ అత్యంత కీలకం. ఓపెనర్లు హోప్, బ్రాండన్ కింగ్, రోవ్‌మన్ పావెల్, రూథర్‌ఫోర్డ్, రొమారియో షెఫర్డ్, జేసన్ హోల్డర్.. ఇలా తొమ్మిదో నంబర్ వరకూ ధాటిగా ఆడగలరు.

టీమిండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా నుంచి అద్భుతమైన స్పెల్ రావాల్సి ఉంటుంది. వరుణ్ చక్రవర్తి అచ్చొచ్చిన ఈడెన్ గార్డెన్స్‌లో చెలరేగితే టీమ్‌ఇండియాకు తిరుగుండదు. అర్ష్‌దీప్, హార్దిక్ పాండ్య పదునైన బౌలింగ్‌తో విండీస్ హిట్టింగ్‌కు చెక్ పెడితే విజయంతోపాటు సెమీస్ బెర్తు భారత్‌దే అవుతుంది.

బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌తో పాటు అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, హార్దిక్, శివమ్ దూబె మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంటుంది. జింబాబ్వేపై ఆడిన తరహాలో బౌండరీల వర్షం కురిపించాలి. మోతీ, రొమా రియో, జాసన్ హోల్డర్, అకీల్ హుసేన్ రూపంలో భారత్‌ను కట్టడి చేసే స్థాయిలోనే విండీస్ బౌలింగ్ ఉంది. వెస్టిండీస్‌పై ప్రపంచ కప్ టోర్నీల్లో భారత్‌దే ఆధిపత్యం కావడం సానుకూలాంశం.


18th DEATH ANNIVERSARY

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, fear and Anger, He is The Saga of Steady Wisdom".

Bhagvad Gita



D.O.B: 03-07-1921

D.O.D: 01-03-2008

SHRI RAM SHARANJI SANGHI

Founder Chairman Sanghi Group of Industries

IN LOVING MEMORY

ANJANA ANAND SANGHI
SUDHIR - USHA SANGHI
RAVI - ANITA SANGHI
GIREESH - ALKA SANGHI
SHOBHA - RAMESH JAIN
JAISHREE - SHASHI MITTAL
ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN
AND ENTIRE FAMILY

His Guiding Spirit has been and will always be the Source of Inspiration for all of us.



మీరు తీసుకునే సముచిత నిర్ణయము

ఆనందకరమైన మీ భవిష్యత్తుకు భద్రత కల్పిస్తుంది



ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది

ఎల్ఐసి వారి నివేశ్ ప్లస్

UIN: 512L317V02 | Plan No: 749

యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ అయిన ఎల్ఐసి వారి నివేశ్ ప్లస్‌లో వన్ టైమ్ చెల్లింపుతో నేడే పెట్టుబడిపెట్టండి.

✔ లైఫ్ రిస్క్ కవర్ మరియు కార్పస్ వృద్ధి నుంచి బెనిఫిట్‌ని మీరు ఎంచుకున్న 4 ఫండ్స్‌లో పెట్టుబడిపెట్టడం జరుగుతుంది
గ్రోత్ ఫండ్ | బ్యాలెన్స్‌డ్ ఫండ్ | సెక్యూర్డ్ ఫండ్ | బాండ్ ఫండ్
✔ బీమా సొమ్ము మరియు పెట్టుబడి ఫండ్ రకాన్ని ఎంచుకునే సదుపాయం ✔ గ్యారంటీడ్ అడిషన్‌లు లభిస్తాయి
✔ నిలిపివేత చార్జీలు లేకుండా 5 సంవత్సరాల తరువాత పాలసీని సరెండర్ చేయవచ్చు

నాన్-పార్, లింక్డ్, లైఫ్, ఇండివిజువల్ సేవింగ్స్ ప్లాన్

మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా

LIC/P1/2024-25/41/Tel

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ లేదా దాని అధికారులు బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడిపెట్టడం. మొత్తాలను రిఫండ్ చేయడం లాంటి పనులు వేటినీ చేయరు. ఇలాంటి ఫోన్ కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.

మారుతుండే లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌లు సంప్రదాయ బీమా ప్రోడక్ట్‌ల కంటే భిన్నంగా ఉంటాయి మరియు నష్టాంశాలకు లోబడి ఉంటాయి.
లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీల్లో చెల్లించిన ప్రీమియం కింద అందించబడే యాన్యుటీ, క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌తో ముడిపడివున్న పెట్టుబడి రిస్కులకు లోబడి ఉంటుంది. ఫండ్ పనితీరు మరియు క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌ని ప్రభావితం చేస్తున్న అంశాలపై ఆధారపడి యూనిట్‌ల ఎన్ఎవిలు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు మరియు ఇన్షూర్డ్ (అతను/ఆమె) తన నిర్ణయాలకు తానే బాధ్యత వహించవలసి ఉంటుంది.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనేది జీవిత బీమా కంపెనీ పేరు మాత్రమే మరియు నివేశ్ ప్లస్ అనేది లింక్డ్ ఇన్సూరెన్స్ కాంట్రాక్టు పేరు మాత్రమే మరియు కాంట్రాక్టు నాణ్యతను, దాని వృద్ధి అవకాశాలను లేదా రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.
ఈ కాంట్రాక్టు కింద అందించబడుతున్నవివిధ ఫండ్‌లు ఆయా ఫండ్‌ల పేర్లు మాత్రమే మరియు ఈ ప్లాన్‌ల నాణ్యతను, వాటి వృద్ధి అవకాశాలను మరియు రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26
ఆదివారం 1, మార్చి 2026


# శ్రీవారి కళ్యాణం చూసి మురిసిపోయిన భక్తులు..

ఆ.. స్వామిని, ఉభయనాంచారులను కనులారా చూసి మనసార దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకోవాలనే ఆశతో సన్నిధి వైపు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. శుక్రవారం తెల్లవారుజాము మొదలుకొని ఆలయం నలుమూలల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కళ్యాణం చూడాలనే ఆశ. అందుకోసం ఎంతైనా స్వామిని కనులారా చూసి తిరిగి వెళ్లాలనే కోరికను కమనీయంగా జరిగిన కళ్యాణం చూసిన భక్తులు ఆనందభరితులైయ్యారు.. ఇది ఒక భాగమైతే ఎదురు సన్నాహ మహోత్సవం మరింతగా భక్తులను మైమరిపించింది. పూలతో అందంగా అలంకరించిన రథం అందులో స్వామి అమ్మవార్లు ఊరేగింపు చూసి భక్తులు ఎగబడి హరతులు ఇచ్చారు. గోవిందా. గోవిందా అంటూ రథాన్ని తిరువీధుల్లో లాగుతున్న దృశ్యం భక్తులను ఎంతో సంతోషపర్చింది. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు ఉపమాక క్షేత్రంలో ఎటువైపు చూసిన భక్తజన సంద్రమే.. కమనీయంగా శ్రీనివాసుని కళ్యాణం.!


10లో

## 'గ్రేటర్' ఆఖరి కౌన్సిల్‌లో..
# సమస్యలపై ఏకరువు!

**అభివృద్ధి పనులను పూర్తిచేయాలని కొందరు.. పదవి ముగిసినా తమకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ మరికొందరు.. -బడా బాబులకు, రాజకీయ పెద్దలకు రాయితీలా..-పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు మరో న్యాయమా.. -కేసులతో జీవీఎంసీ ఉక్కిరిబిక్కిరి -జీవీఎంసీ ఆదాయానికి భారీ గండి**



(ప్రభాతవార్త -విశాఖపట్నం)

జీవీఎంసీ ఆఖరి కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై అధిక కార్పొరేటర్లు ఏకరువు పెట్టారు. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ముందుగా.. జీరో అవర్‌ను ప్రారంభించారు. కొంతమంది కార్పొరేటర్లు సమస్యలపై ప్రస్తావించగా.. మరికొంత కార్పొరేటర్లు మాత్రం గొంతెమ్మ కోర్కెలు కోరడం విశేషం. వార్డుల్లో ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తిచేయాలని కోరగా.. మరికొందరు మాత్రం పదవీ కాలం 10వ పేజీలో

# స్పోర్ట్స్ వద్దే వద్దు.. టూరే ముద్దు..!

**మరో స్టడీ ట్రిప్ కావాలంటున్న మహిళా కార్పొరేటర్లు - కుదరదన్న మేయర్ పీలా - మేయర్ పోడియాన్ని చుట్టిముట్టిన మహిళా సభ్యులు - అనంతరం కమిషనర్ చుట్టూ చేరి డిమాండ్**

10లో

## ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో
# బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ మైలురాయి

**ప్రకటనలకే పరిమితం కాకుండా పరిశ్రమల గ్రౌండింగ్‌కు ప్రాధాన్యత -బ్లూ జెట్ ద్వారా రూ.2,300 కోట్ల పెట్టుబడి, 2వేల మందికి ఉద్యోగాల కల్పన -ఎకనామిక్ హబ్‌గా ఉత్తరాంధ్ర -దేశంలో ప్రముఖ ఔషధ తయారీ రాష్ట్రాలలో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దుతాం -అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు శంస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్**






విశాఖపట్నం ,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ ఏర్పాటు మైలురాయి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం వద్ద ఇండస్ట్రియల్ పార్క్‌లో ప్రముఖ ఫార్మా సంస్థ బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన చేసిన చేసిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లా రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో బ్లూ జెట్ హెల్త్‌కేర్ గ్రీన్‌ఫీల్డ్ ఔషధ తయారీ యూనిట్‌కు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలుస్తూ.. ఆధునిక ఫార్మాస్యూటికల్ తయారీలో ఆంధ్రప్రదేశ్‌ను కీలక గమ్యస్థానంగా మరింత బలపరుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడులు పెట్టాలో మూడు బలమైన కారణాలు ఉన్నాయి. మొదటిది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒక్కసారి మాతో ఒప్పందం చేసుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా సొంత ప్రాజెక్ట్‌గా భావిస్తాం. పెట్టుబడిదారులను బయటి వ్యక్తులుగా కాదు, అభివృద్ధి భాగస్వాములుగా చూస్తాం.

**మాట ఇస్తే నిలబెట్టుకుంటాం**

రెండో కారణం.. విశ్వసనీయత, ప్రపంచ పెట్టుబడిదారుల నమ్మకం. మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వానికి దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయత ఉంది. ఆంధ్రప్రదేశ్ మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది అని పెట్టుబడిదారులు నమ్ముతున్నారు. అదే మా అతి పెద్ద బలం. మూడోది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. రాష్ట్రంలో, కేంద్రంలో బలమైన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ వేగంగా, స్థిరత్వంతో, వ్యూహాత్మక 10వ పేజీలో

# విశాఖ టీడీపీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 82వ రోజు ప్రజాదర్బార్

**ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరణ-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**


10లో



# అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన



10లో

# ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

**ప్రపంచంలోనే సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌గా ఏయూని తీర్చిదిద్దుతాం -శతాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయండి -ఏయూ శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం**


10లో

# రెవిన్యూ విభాగం ప్రజలకు చేరువ కావాలి

**ఆర్డీఓ కార్యాలయం ప్రారంభోత్సవంలో గంటా**


10లో

# అభివృద్ధి ప్రాజెక్టులకు భూ సమీకరణ

**పెండింగ్ పనులను వేగవంతం చేయాలి..అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు**


10లో



# స్పోర్ట్స్ హబ్‌గా విశాఖ

**కొమ్మాదిలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, దివ్యాంగుల స్టేడియం తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీల ప్రారంభోత్సవంలో గంటా**

విశాఖపట్నం ,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్‌కు విశేషమైన ప్రాధాన్యాన్ని ఇస్తోందని.. విశాఖను స్పోర్ట్స్ హబ్ గా తీర్చి దిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మధురవాడ ఏసీఏ - వీడీసీఏ స్టేడియంలో తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ను శనివారం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థులు, క్రీడాకారులకు ఇవ్వాలన్న నిర్వాహకుల 10వ పేజీలో


10లో

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


10లో

## విఎంఆర్డీఏలో పదవీ విరమణ



విశాఖపట్నం ,ప్రభాతవార్త

పదవీ విరమణ చేస్తున్న సహాయ ప్లానింగ్ అధికారి డివి రమణని విఎంఆర్డీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో జ్ఞాపిక ఇచ్చి, శాలువాతో సత్కరించిన తదుపరి సంయుక్త కమిషనర్ రమేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ సేవలో వివిధ హోదాలలో పనిచేస్తూ ప్రతి అంశంలో తనదైన శైలిలో ముక్కుసూటిగా వ్యవహరిస్తూ, ఎల్లప్పుడూ సమయపాలన, నిబద్ధత, విధుల పట్ల అంకితభావంతో వ్యవహరిస్తూ, సున్నిత మనస్సుడిగా అందరి మన్ననలను పొంది సౌమ్యుడిగా పేరొందిన డివి రమణ అందరికి ఆదర్శప్రాయుడని, వారి అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని, మిగతా సహోద్యోగులు వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆనందముగా, ఆరోగ్యముగా గడపాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే



ఆరిలోవ , ఫిబ్రవరి 28, ప్రభాత వార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డ్ ఆదర్శనగర్‌లో ఉన్న శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్లో స్కూల్ కరెస్పాండెంట్ మని మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో శని వారం ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భం గా విద్యార్థులు తమ సైన్స్ ప్రాజెక్టులను సృజనాత్మకతతో రూపొందించి ప్రదర్శించారు. సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థులకు అందించిన గైడెన్స్‌ను మోహన్ కృష్ణ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి, శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ విధమైన సైన్స్ ప్రాజెక్ట్‌ల తయారీ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో నర్సరీ నుండి పదో తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొని పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను తల్లితండ్రులు, సందర్శికులు అభినందించారు.

## జీవీఎంసీలో 15 మంది ఉద్యోగుల ఉద్యోగ విరమణ

### -ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి: జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి ఉద్యోగి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న పర్యవేక్షకులు ఎన్.రాజ్యలక్ష్మి తో పాటు ఒక జూనియర్ అసిస్టెంట్, టాక్స్ కలెక్టర్, మజ్దూర్, ఫిట్టర్ హెల్పర్, డ్రైవర్, ఏడుగురు పి.హెచ్.వర్కర్లు, ఒక ఎమ్.టి.ఎస్, ఒక అవుట్ సోర్సింగ్ వాచ్ మేన్ మొత్తం 15 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారందరి శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే నగర పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎనలేనిదని, వారి వల్లనే నగరం పరిశుభ్రత చెందుతుందని తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ చేతుల మీదుగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.1 కోటి 44 లక్షల 11 వేల 350 లు అందించి పూలమాలలతో సత్కరించి, నూతన వస్త్రాలను, జ్ఞాపికలను అందించి అభినందనలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసరు పద్మజ, సూపరింటెండెంట్ లు రియాజ్, సన్యాసిరావు, శ్రీనివాసరావు, జెమ్స్ యూనియన్ నాయకులు, జివిఎంసి ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తామని, శతాబ్ది ఉత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో విశాఖలో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆంధ్ర యూనివర్సిటీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. యూనివర్సిటీని ప్రపంచంలోనే సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ గా తీర్చిదిద్దేందుకు శతాబ్ది ఉత్సవాలు వేదిక కావాలి. మార్చి 26 నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు పూర్వ విద్యార్థులతో మమేకం కావడంతో పాటు శతాబ్ది ఉత్సవాల్లో వారిని భాగస్వాములను చేయాలి. శతాబ్ది ఉత్సవాల్లో ఆంధ్ర యూనివర్సిటీ ఘన చరిత్ర ప్రతిబింబించాలి. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. కమిటీలను సమన్వయం చేసుకోవాలి. మీడియా పబ్లిసిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రస్తుత విద్యార్థులతో కళలు, సంగీతం, సాహిత్యం వంటి కార్యక్రమాలను రూపొందించాలి. వారి అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఉత్తరాంధ్ర ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలి. ప్రముఖులతో వివిధ అంశాలపై సదస్సులు నిర్వహించాలి. యూనివర్సిటీ వందేళ్ల విజన్ కు అవసరమైన యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా యూనివర్సిటీలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులతో పాటు ఏప్రిల్ 26వ తేదీన శతాబ్ది స్థాపన దినోత్సవ అజెండాను వీసీ వివరించారు. అనుబంధ కళాశాలలను ఉత్సవాల్లో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు పలు సూచనలు చేశారు. యూనివర్సిటీతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ శతాబ్ది ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. విజిబిలిటీని క్రియేట్ చేయాలి. శతాబ్ది ఉత్సవాల నిర్వహణ అద్భుత అవకాశం. సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'గ్రేటర్' ఆఖరి కౌన్సిల్‌లో..

7వ పేజీ తరువాయి ..

ముగిసిపోయినా.. తమకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ పరోక్షంగా సభ దృష్టికి తీసుకొనిరావడం విశేషం. మాజీలుగా మారాక తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇద్దరు సభ్యులు కోరడంతో.. అక్కడున్న వారంతా(కార్పొరేటర్లు మినహాయించి) నవ్వుకోవడం కనిపించింది.

### బడా బాబులకు, రాజకీయ పెద్దలకు రాయితీలా..!

జీవీఎంసీలో బడా బాబులకు, రాజకీయ పెద్దలకు అనేక రాయితీలు వెసులుబాటు కల్పించి పేదలపై మాత్రం పన్నుల పిడుగులు వేస్తూ.. అనేక నిబంధనల పేరిట యంత్రాంగం అవలంభిస్తున్న తీరుపై పలువురు కార్పొరేటర్లు మండిపడ్డారు. శనివారం ఉదయం జీవీఎంసీ ఆఖరి కౌన్సిల్ సమావేశం అరగంట ఆలస్యంగా.. ఉత్సాహభరితంగా మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రారంభమైంది. 37 అంశాలతో ప్రధాన అజెండా అంశాలుండగా వాటిని మధ్యాహ్నం భోజన విరామం తర్వాత 4 గంటలకు ప్రారంభమైన కౌన్సిల్ ఆమోదించింది. 35 అంశంలో చర్చ దాదాపు రెండు గంటలు సాగింది. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ జీవీఎంసీలో స్టాండింగ్ కౌన్సిల్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా కేసుల తో జీవీఎంసీ ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలియజేశారు. జీవీఎంసీలో కేవలం టౌన్ ప్లానింగ్ లోనే 1515 రెడ్ పిటిషన్ల కేసులు నమోదు అయ్యాయని సిపిపి సభకు తెలియజేశారు. జ్ఞానాపురం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యాజమాన్యం జీవీఎంసీకి రూ.ఐదు కోట్లు ఎగ్గొట్టి కోర్టుకు వెళ్లిందని సిపిఐ ఫ్లోర్ లీడర్ ఏ జే స్టాలిన్ సభకు తెలియజేశారు. అలాగే సుబ్బలక్ష్మి కళ్యాణమండపం కూడా కోర్టు కేసులో వుండడంతో.. జీవీఎంసీ అధిక ఆదాయాన్ని కోల్పోయిందన్నారు. జీవీఎంసీలో 1306 హైకోర్టులో కేసులు పెండింగ్‌లో వున్నాయన్నారు. అనేక కేసుల్లో వకల్తాలు కూడా వేయకుండా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు సభ్యులు మండిపడ్డారు. జీవీఎంసీ స్థలాలు భవనాల ఫీజులు కోట్ల రూపాయల ఆస్తులను ఎగ్గొట్టి అనేకమంది దోచుకుంటున్నారని, వీటిని వాదించడంలో న్యాయవాదులు విఫలమవుతున్నారని సరైన న్యాయ నిపుణుల బృందాన్ని జీవీఎంసీలు ఏర్పాటు చేయాలని కొలువురు కార్పొరేటర్లు కోరారు. దీనిపై కమిషనర్ వివరణ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ పురపాల శాఖకు ఒకే ఒక ఎమ్మెస్సీ ఉన్నారని ఆయనే రాష్ట్ర వ్యాప్త కేసులను చూడాల్సి వస్తుందని తద్వారా అనేక కేసుల్లో కంటెంట్ కేసులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు. ఇనార్బిట్ మాల్ నిర్మాణ ప్లాన్‌లో అనేక లోసుగులున్నాయని మూర్తి యాదవ్ ప్రశ్నించారు. అలాగే ఇటీవల ఆక్యుపెన్సి ఇవ్వడంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. బీచ్ రోడ్‌లో వరుణ్ మల్టీప్లెక్స్ ఆసుపత్రికి వి ఎల్ టి పన్ను లేకుండా 26 ఫ్లోర్ల అనుమతి డిటిసిపి ఇవ్వడం ఏంటని, కమిషనర్‌కు అధికారాలు ఇవ్వాలని కోరారు. అనేక సంస్థలు నాలా పనులు బిల్డింగ్ ఫీజులు ఎగ్గొట్టి కోర్టు కేసుల ద్వారా జీవీఎంసీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని వీట పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవీఎంసీ లో అనేక ఫీజులు విషయంలో అవకతవకులు జరిగాయని ఇటీవల ఆడిట్ నివేదిక వచ్చిందని అనేక సంస్థల నుంచి ఫీజులు వసూలు చేయడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అలసత్వం ప్రదర్శించారని మూర్తి యాదవ్ సభలో ప్రశ్నించారు. కూర్మన్నపాలెం ఎం వి వి - ఎం కే నిర్మాణంలో నాలా పన్నుతో పాటు అనేక ఫీజులు వసూలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందన్నారు. రైల్వే చేపడుతున్న ప్రాజెక్టులకు జీవీఎంసీ రూ.10 కోట్లు నిధులు వెచ్చించి నీటి సరఫరా విభాగంలో పైపులు మార్పులు పనులు చేయడం సరైనది కాదని పలువురు సభ్యులు లేవనెత్తారు. వేలంపేట మురికివాడ అభివృద్ధిలో 4 రేట్లు పేరుతో టి డి ఆర్ లు ఇవ్వడంపై అనుమానాలు ఉన్నాయని, పిపిపి ముసుగులో విలువైన స్థలాల్లో ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడంపై మరోసారి సమీక్ష చేయాలని పలువురు సభ్యులు సూచించారు. టేబుల్ అజెండాలో మరో 31 అంశాలను సభ ఆమోదించింది. మొత్తం 68 అజెండా అంశాలను సభ ఎలాంటి అభ్యంతరాలు లేకుండా పలు చర్చల ద్వారా సూచనల ద్వారా ఆమోదం తెలిపారు.

## విశాఖ టీడీపీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 82వ రోజు ప్రజాదర్బార్

విశాఖపట్నం ,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో బ్లూ జెట్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నం చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ , నేడు ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 82వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు పూర్తిస్థాయి వేతన స్కేలును వర్తింపజేయాలని అనకాపల్లి జిల్లాకు చెందిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఫార్మసీలో మాస్టర్స్ చేసిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖకు చెందిన ఏ.యామిని కోరారు. అనకాపల్లి జిల్లా సీతపాలెం గ్రామ భూ నిర్వాసితుల పునరావాసం, నష్టపరిహారం, సైట్ కేటాయింపుతో పాటు స్థానికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి లక్ష్మీదేవిపేటలోని శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని శ్రీ కనకదుర్గమ్మ ప్రార్థన సొసైటీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ఇటీవల ప్రపంచిత ప్రైవేట్ నిర్మాణ కారణంగా పవిత్ర ఆలయానికి భంగం కలగకుండా చూడాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పద్మాల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పీల దిలీప్ కుమార్ తమ ఇంటిని అక్రమంగా స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని అనకాపల్లికి చెందిన పి.సతీష్ కుమార్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## శ్రీవారి కళ్యాణం చూసి మురిసిపోయిన భక్తులు..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

గోవింద నామస్మరణలతో ఉపమాక మార్మోగింది. ఓం నమో వేంకటేశా.. శ్రీనివాసా గోవిందా.... నారాయణా అంటూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు . మండలంలోని ఉపమాక క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని కనులారా తిలకించిన వేలాదిమంది భక్తులు పులకించి పోయారు . శుక్రవారం రాత్రి నిర్వహించిన కర్యవరుణ సంవాదం కార్య క్రమం అత్యంత కన్నులపండుగగా జరిగింది. ఆలయ అర్చకులు రాత్రి తిరు వీధి లో ముందుగా బలిహరణ, సుదర్శన పెరుమాళ్ల తిరువీధి సేవ జరిపిన అనంతరం ఆలయంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత స్వామి వారిని ఇత్తడి గరుడ వాహనం, అమ్మవార్ల లను ఇత్తడి శేషవాహనంపైన ఉంచి తిరువీధుల్లోకి వేలాదిమంది భక్తుల నడుమ సన్నాయి వాద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ప్రధానంగా పూర్వం నుంచి వస్తున్న సాంప్రదాయం ప్రకారం సింహాద్రి ఆచార్యులు మాస్టార్ ఇంటి వద్ద ఈ కార్యక్రమంలో నిర్వహించారు, (స్వామి అమ్మవార్ల పెండ్లి మాటలు) అత్యంత ఘనంగా నిర్వహిం వారు. ప్రముఖ వేద పండితురాలు విశ్రాంతి ఉపాధ్యాయురాలు వేదాల గాయత్రి దేవి, అమ్మవారి ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ప్రముఖ తెలుగుపండితురాలు డాక్టర్ వేదాల గాయత్రీసంవాదం భక్తులను పులకింపచేసింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సభ్యులతో పాటు ఊహించిన విధంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ లు కల్లారా ఈ కార్యక్రమాన్ని చూసి ధన్యులం అంటూ సంతోషం వ్యక్తం చేసారు. శనివారం తెల్లవారుజామున స్వామివారి కళ్యాణోత్సవం కళ్యాణోత్సవాన్ని ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక వద్ద ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు తో పాటు పలు అర్చకులు మనంగా నిర్వహించారు. ఆలయ వేద పండితులు కె.శ్రీనివాసాచార్యులు, సహచరులు కొంతమంది, స్థానిక పురోహితులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు, కృష్ణామాచార్యలు కలిసి పంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం కళ్యాణోత్సవాన్ని ఎదురు సన్నాహ మహోత్సవం అనంతర ఘనంగా నిర్వహించారు. సన్నాయి మేళం, వేదమంత్రోశ్చరణలు, అత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ఈమేరకు ప్రభుత్వం తరపున రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఉదయం స్వామివారికి కళ్యాణోత్సవానికి సంబందించి పట్టువస్త్రాలు అందజేశారు. కళ్యాణోత్సవానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఒకసారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈమేరకు రథోత్సవం, కళ్యాణోత్సవం సందర్భంగా ఎటువంటి సంఘటనలు ఎదురు కాకుంగా నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఐలు జూ రెడ్డి మురళి, రామకృష్ణ ,అప్పన్న లతోపాటు ఎస్పైలు సన్ని బాబు, మల్లేశ్వరరావు ,సాహిబా అంజుమ్ ల పర్యవేక్షణలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. స్వామివారి కళ్యాణోత్సవం చూసినవారు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భక్తులకు ఒక గొప్ప అవకాశం కల్పించిన పట్ల టిటిడి నుంచి లడ్డూలు టీటీడీ వారు పంపించడం దానితోపాటు టిటిడి ఏర్పాటుపై పొగడ్తుల వర్షం కుర్పించారు. టిటిడి అధికారితో పాటు పెద్దఎత్తున ప్రముఖులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావుతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, దేవర సత్యనారాయణ, కుర్రందాసు నూకరాజు ,గింజల లక్ష్మణరావు, చించెలపు పద్దు, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం ,గోసల శ్రీకాంత్, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ (కే.వి), నల్లల నరేష్, వైబోయిన వెంకటరమణ ,వెలగా శ్రీనివాసరావు, అయినంపూడి అప్పలరాజు, ప్రగడ వీరబాబు, బిజెపి నాయకులు పోలినాటి నానాజీ ,కోసూరి శ్రీనివాసరావు, యువ నాయకుడు మేడేటి శంకర్, జనసేన నాయకులు పాము గణేశ్వరరావు,ాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రాజెక్టులకు భూ సమీకరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి భూ సమీకరణ, పైపులైన్ల మార్పిడి, విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ తదితర పనులను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న రైల్వే, మెట్రో రైల్ ప్రాజెక్టుల స్థితిగతులు, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో జరిగే భూ సమీకరణ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, విశాఖపట్టణం ఆర్డీవో సుధాసాగర్ ఇతర అధికారులతో కలిసి ఆయన కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. రైల్వే విస్తరణకు అవసరమైన భూ సమీకరణ, మార్గమధ్యంలో ఉన్న పైపులైన్లు మార్పు, ఇతర యుటిలిటీల మార్పిడి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించారు. అవసరమైన భూసమీకరణ చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు. పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి భూముల లభ్యత, స్థల పరిశీలనలపై అధికారులతో చర్చించారు. ఫారం-6 ప్రతిపాదనలు సిద్ధం చేసి, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎస్టేట్ అధికారి దయానిధి, టూరిజం అధికారిణి మాధవి, జీవీఎంసీ, రైల్వే తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## గుర్తింపు కోల్పోకుండా .. ఓ బాణమేసిన 'బాణాల'

### పదవి ముగిసినా పనులు చేసి పెట్టండి..-భళా అంటూ కూతందుకున్న కౌన్సిల్ సభ్యులు



(ప్రభాతవార్త -విశాఖపట్నం)

మాటకు విలువ, నడకకు గౌరవం పదవి తోనే సాధ్యం. ఇది ఎవరూ కాదనలేని సత్యం. పదవీకాలం పూర్తవుతుందంటే ఎంతటివారికైనా దిగులే మరి. మార్చి 17తో కార్పొరేటర్ల పదవీ కాలం ముగుస్తున్న సంగతి తెలిసిందే. ఆ నిరాశ నిస్పృహలు జీవీఎంసీ చివరి కౌన్సిల్ లో అందరి మోహాల్లో కొట్టొచ్చినట్టు కనిపించింది. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఒక అడుగు ముందుకేసి... 'మా పదవీ కాలం ముగిసినా.. మా గుర్తింపును తగ్గించొద్దు' అంటూ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కి విన్నవించారు. దానికి పార్టీలకతీతంగా.. కార్పొరేటర్లంతా చప్పట్లు కొట్టి మద్దతు పలికిన సన్నివేశం కౌన్సిల్ లో ఆసక్తిగా నిలిచింది. కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పదవీకాలం ముగిసినా వార్డులోని సమస్యలు, అభివృద్ధి పనులపై చేసే విజ్ఞప్తులకు రూల్ పొజిషన్ ప్రకారం ప్రాధాన్యత ఇచ్చి పనులు చేసి పెట్టాలని కోరారు. ప్రజా సమస్యలపై వచ్చినప్పుడు తమకు ప్రాధాన్యత ఇవ్వండంటూ వేడుకుంటున్నప్పటికీ.. దాని వెనుక స్వప్రయోజనాలే ఉంటాయన్నది జగమెరిగిన సత్యం. ఏదిఏమైనా చివరి కౌన్సిల్లో బాణాల చివరి విజ్ఞప్తి హైలైట్ గా నిలిచింది.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు

విశాఖపట్నం ప్రభాతవార్త

నగరంలో శనివారం అక్కయ్యపాలెం గౌరీ కళ్యాణ్ మండపంలో గ్రేటర్ విశాఖ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చుక్కా యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిలానే ప్రపంచ టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన ఉత్తర నియోజకవర్గ నాయకురాలు పసుపులేటి ఉషా కిరణ్, 44 వ వార్డ్ టిడిపి నాయకులు కోయిలాడ వెంకటేష్, 27 వ వార్డు జనసేన అధ్యక్షుడు గుండు సురేష్ (చంటి ), వి డెంటల్ కేర్ రమేష్ వి చ్చేశారు అనంతరం టైలర్ సభ్యులు మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన ప్రతి టైలర్‌కి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేణు, సత్యనారాయణ, తిరుపతిరావు, ఇషాక్, ఆర్ కె రాజు, వి లక్ష్మి, ఇతర సభ్యులు పాల్గొన్నారు

## రెవిన్యూ విభాగం ప్రజలకు చేరువ కావాలి

విశాఖపట్నం -ప్రభాతవార్త

ఆధునికీకరించిన భీమిలి ఆర్డీఓ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో రెవిన్యూ పైనే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని సమర్థంగా పరిష్కరించి ప్రజలకు దగ్గర కావాలని సూచించారు. వివిధ పనుల కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం ఆర్డీఓ కార్యాలయానికి హంగులు సమకూర్చిన దివీస్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఎలాంటి అవాంతరం ఎదురు కాకుండా గూగుల్ భూసేకరణ చేసిన క్రెడిట్ లో ఆర్డీఓ సంగీత్ మాధుర్ కు భాగముందని ప్రశంసించారు. నవీనకరించిన ఆర్డీఓ కార్యాలయంలో సౌకర్యాలు బాగున్నాయన్నారు. ఆర్డీఓ సంగీత్ మాధుర్, భీమిలి జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, దివీస్ మేనేజర్ సురేష్, కూటమి నాయకులు కంటుభుక్త రామానాయుడు, గంటా నూకరాజు, సరగడ అప్పారావు, గొలగాని నరేంద్ర, దండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో

7వ పేజీ తరువాయి ..

స్పష్టతతో ముందుకు సాగుతోంది. ఈ సమన్వయం ప్రాజెక్టులు కాగితాలపై మాత్రమే కాకుండా, గ్రౌండింగ్ కు దోహదపడుతోంది. ప్రతి విజయవంతమైన ప్రాజెక్టు వెనుక, ప్రతి పరిశ్రమ వెనుక, ప్రతి ఉద్యోగం వెనుక ఒక మానవ కథ ఉంటుంది. గతేడాది నా సొంత నియోజకవర్గమైన మంగళగిరికి చెందిన వేణుబాబు నన్ను కలుసుకున్నారు. అది కేవలం అధికారిక సమావేశం కాదు.ఆశతో నిండిన సంభాషణ. ఆయన బ్లూ జెట్ హెల్త్‌కేర్ సంస్థ సీనియర్ అధికారిగా మాత్రమే కాకుండా, ఏపీకి చెందిన వ్యక్తిలా మాట్లాడారు. దేశవ్యాప్తంగా విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని చెప్పి.. ఎందుకు మన రాష్ట్రం కాదు? మన ప్రజలకు అవకాశాలు ఎందుకు సృష్టించకూడదు అని ప్రశ్నించారు. ఆ భావనే ఈ ప్రాజెక్టుకు ప్రేరణ అయింది. ఆసక్తి వ్యక్తం చేసిన వెంటనే, దాన్ని సాధారణ ప్రతిపాదనగా కాకుండా, పెట్టుబడిని స్వదేశానికి తీసుకురావడానికి ఒక అవకాశంగా చూశాం.

### ప్రకటనలకే పరిమితం కాకుండా పరిశ్రమల గ్రౌండింగ్ కు ప్రాధాన్యత ఇవ్వడమే ఏపీ మోడల్

ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని వెంటనే సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. ముఖ్యంగా ఎలాంటి ఆలస్యం లేకుండా జాగ్రత్తపడ్డాం. అతి తక్కువ కాలంలోనే రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్-2లో 102 ఎకరాలకు పైగా భూమి కేటాయించడం జరిగింది. అవసరమైన అనుమతులు, ఒప్పందాలు వేగంగా పూర్తయ్యాయి. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాం. ఈరోజు శంకుస్థాపన చేస్తున్నాం. ఒక సంభాషణ నుంచి భూమిపూజ వరకు వచ్చిన ఈ ప్రయాణం ఆంధ్రప్రదేశ్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ప్రతి పెట్టుబడి వెనుక కష్టం ఉంటుంది. ప్రతి పరిశ్రమకు ఒక కథ ఉంటుంది. ప్రతి ఉద్యోగం ఒక కలగా మొదలై.. ప్రభుత్వం, పరిశ్రమ కలిసి నడిచినప్పుడు నిజమవుతుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం మౌలిక వసతులు లేదా పెట్టుబడి గురించి కాదు.. ఇది నమ్మకం గురించి. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి తన రాష్ట్రాన్ని నమ్మడం ఈ కథ. ప్రభుత్వం వేగంగా స్పందించే తీరుకు నిదర్శనం. వేలాది కుటుంబాల జీవితాలను మార్చే అవకాశాలను సృష్టించడం. ఇదే ఆంధ్రప్రదేశ్ మోడల్. ప్రకటనలకే పరిమితం కాకుండా అమలుకు ప్రాధాన్యత ఇస్తాం.

### బ్లూ జెట్ ద్వారా రూ.2,300 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉద్యోగాల కల్పన

బ్లూ జెట్ హెల్త్ కేర్ సంస్థ రూ.2,300 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 1,750 మందికి ప్రత్యక్ష, 250 మందికి పరోక్ష ఉద్యోగాలను కల్పించనుంది. 2,000 కిలోలీటర్ల సామర్థ్యంతో భారీ ఫార్మా, ఇంటర్మీడియేట్స్ తయారీ యూనిట్ అభివృద్ధి చేస్తుంది. జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థలు, సుస్థిర వ్యర్థాల శుద్ధి విధానాల వంటి ఆధునిక పర్యావరణ రక్షణ చర్యలు చేపడుతుంది. బాధ్యతాయుత పారిశ్రామికీకరణకు ఇది నిదర్శనం. దేశానికి వచ్చే ప్రతిపాదిత పెట్టుబడుల్లో రాష్ట్రానికి 25.3% రావడం గర్వకారణం. ప్రతి వంద రూపాయల్లో 25 రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ఎంచుకుంటున్నారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్, యలమంచిలి నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఏపీఆర్డీసీ ఛైర్మన్ పి.నాగేశ్వరరావు, బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అక్షయ్ అరోరా, మేనేజింగ్ డైరెక్టర్ శివెన్ అరోరా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వేణుబాబు, సహ వ్యవస్థాపకులు ఒ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరేష్ షా, కలెక్టర్ విజయ కృష్ణన్‌తో పాటు బ్లూ జెట్ హెల్త్‌కేర్ బృంద సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఏపీఐఐసీ,సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ..

విశాఖపట్నం ,ప్రభాతవార్త

33 వార్డు పరిధిలో వెంకటేశ్వర మెట్ట ప్రాంతంలో శనివారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలువురు లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ , జనసేన పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంతలక్ష్మి జీకే , వార్డ్ అధ్యక్షులు రాజు , కూటమి సీనియర్ నాయకులు చక్రవర్తి , సత్యనారాయణ , వెంకట అప్పారావు , జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు , ఏ పి డి పద్మ కూటమి పెద్దలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ హబ్‌గా విశాఖ

ఆలోచనను అభినందించారు. మ్యాచ్ లు వీక్షించడానికి ఎలాంటి టికెట్ లేకుండా ఉచిత పాసులను ఇస్తున్నారన్నారు. సినీ, టీవీ నటుల టీంలు నాలుగు.. పోలీస్, బ్యూరోక్రాట్స్, ప్రజా ప్రతినిధుల టీంలు ఒక్కొక్కటి మొత్తం 7 టీంలు లీగ్ లో పాల్గొంటున్నాయని చెప్పారు. విశాఖ స్టేడియం మ్యాచ్ తర్వాతే ధోనీకి పాపులారిటీ పెరిగిందన్నారు. ప్రతిభ చూపించిన క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగం, ఇంటి స్థలం, నగదు ప్రోత్సాహకాలు అందజేయడంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని పేర్కొన్నారు. కొమ్మాదిలో 25 ఎకరాల్లో హైదరాబాద్ గచ్చిబౌలి వంటి ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ రానుందని.. దివ్యాంగుల ప్రత్యేక స్టేడియం కూడా ఆ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వివరించారు. ఆటగాళ్లను గంటా పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. క్రికెట్ ట్రోఫీని.. ఆటగాళ్ల జెర్సీ లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, శాప్ చైర్మన్ రవినాయుడు, సినీ హీరో శ్రీకాంత్, సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ, నిర్వాహకులు రాంబాబు, కాశీ, ఏసీపీ అప్పలరాజు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ వద్దే వద్దు.. టూరే ముద్దు..!

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

జీవీఎంసీ చివరి కౌన్సిల్ సమావేశంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. పదవీ కాలం 17 రోజుల్లో ముగుస్తుండడంతో మరో విలాసాల ట్రిప్‌కు తీసుకువెళ్లాలని పట్టుబట్టారు. మహిళలందరి కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ మీట్ పెట్టాలని నిర్ణయించినట్లు మేయర్ చెప్పగా.. వారు నిర్ద్వందంగా తిరస్కరించారు. తమకు ఏ స్పోర్ట్స్ మీట్ అవసరం లేదని.. టూర్‌కు తీసుకువెళ్లాలని మహిళా కార్పొరేటర్లందరూ ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. అది కుదరదని మేయర్ పీలా శ్రీనివాసరావు చెప్పడంతో.. అన్ని పార్టీలకు చెందిన మహిళా సభ్యులందరూ ఏకమై మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. అలాగే కమిషనర్ కేతన్ గార్గ్ వద్దకు వెళ్లి కూడా పట్టుబట్టారు. దీంతో అక్కడున్న పురుష కార్పొరేటర్లు విస్తుపోయారు. జీవీఎంసీ పాలకవర్గం పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో చివరి కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. మహిళా కార్పొరేటర్ల పట్టు పాలకవర్గ సమయం ముగుస్తుండడంతో మూడు రోజుల పాటు స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు అంశాన్ని టేబుల్ అజెండాలో చేర్చారు. ఇంతలో జీరో అవర్ నడుస్తుండగా.. ఐదేళ్లు తమకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు మహిళా కార్పొరేటర్లు ధన్యవాదాలు తెలుపుతున్న సమయంలో మేయర్ కల్పించుకున్నారు. త్వరలో జరిగే స్పోర్ట్స్ మీట్‌లో ధన్యవాదాలు తెలపవచ్చని, ప్రస్తుతం అజెండాపై చర్చించాలని కోరారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు మహిళా కార్పొరేటర్లు అందుకు తిరస్కరించారు. దీంతో నిన్న మొన్నటి వరకు ఒకరిపై ఒకర్తు కత్తులు దూసుకున్న కూటమి, వైసీపీ మహిళా కార్పొరేటర్లు ఈ వ్యవహారంలో ఒక్కటయ్యారు. చిరునవ్వులు చిందిస్తూనే తమకు స్పోర్ట్స్ మీట్ వద్దని, విదేశాలకు టూర్ వేయాలని డిమాండ్ చేశారు. లే దంటే దేశంలో మంచి టూరిస్ట్ స్పాట్స్‌కి ట్రిప్ వేసేలా నిర్ణయం తీసుకోవా ని పట్టుబట్టారు. ఈ సమయంలో టూర్‌కు అవకాశం లేదని మేయర్ పీలా శ్రీనివాసరావు ససేమిరా అన్నారు. దీంతో అన్ని పార్టీల మహిళా కార్పొరేటర్లు మేయర్ పీలా శ్రీనివాస్ పోడియం చుట్టుముట్టారు. కమిషనర్ కేతన్ గార్గ్‌ను కూడా కలిసి స్పోర్ట్స్ మీట్ కాకుండా ట్రిప్ ప్లాస్ చేయాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఇతర కార్పొరేటర్లందరూ షాక్ అయ్యారు.

### భర్తల సహకారం మరవలేనిది..

జీవీఎంసీ పరిధిలో ఆయా వార్డుల్లో తమకు ఓట్లేసిన ప్రజల సంగతి అటుంచితే.. తాము ఈ హాల్‌లో ఇలా కూర్చోవడం.. పెద్దలు, చదువుకున్న వాళ్ళ ముందు ఇలా మాట్లాడే అవకాశం రావడం వెనుక తమ భర్తల సహకారం మరువలేనిదని కొనియాడుతూ వచ్చారు. దీంతో అందరూ కొద్దిసేపు నవ్వుకున్నారు. తొలుత 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత ఈ భర్తల ప్రస్తావన తెచ్చినప్పటికీ ఆ తర్వాత మాట్లాడిన ఒకరిద్దరు మహిళా కార్పొరేటర్లు కూడా తమ భర్తలకు ధాన్యవాదాలంటూ ముగించారు. ఆ తర్వాత బాగోదనుకున్నారో ఏమో అందరికీ ధన్యవాదాలు అని కూడా చెప్పుకున్నారు.

## అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో

అనకాపల్లి ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు అంకురార్పణ జరిగింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలోని సీతపాలెం వద్ద ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్) లో ప్రముఖ ఫార్మా కంపెనీ బ్లూ జెట్ హెల్త్ కేర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా రాంబిల్లి మండలంలోని సీతపాలెం ఇండస్ట్రియల్ పార్క్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు కంపెనీ ప్రతినిధులు, కూటమి నేతలు మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. రాంబిల్లి మండలం ఇండస్ట్రియల్ పార్క్ లో బ్లూ జెట్ పరిశ్రమ ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియట్లు, కాంట్రాక్ట్ డెవలప్ మెంట్ తయారీ యూనిట్ ను ఏర్పాటుచేయనుంది. ఇందుకు రూ.2,300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 1,750 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ప్రత్యేక ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన బ్లూజెట్ పరిశ్రమకు కూటమి ప్రభుత్వం 102.48 ఎకరాలను కేటాయించింది. మూడు దశల్లో ఫార్మా కంపెనీని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్, బీయలమంచిలి నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఏపీఆర్డీసీ ఛైర్మన్ పి.నాగేశ్వరరావు, బ్లూ జెట్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ అక్షయ్ బన్సారీలాల్ అరోరా, మేనేజింగ్ డైరెక్టర్ శివెన్ అరోరా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వేణుబాబు, సహ వ్యవస్థాపకులు ఒ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరేష్ షా, కలెక్టర్ విజయ కృష్ణన్, బ్లూ జెట్ హెల్త్‌కేర్ బృంద సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఏపీఐఐసీ, వివిధ శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, A Susila Adari, Adari Susila, A Susila(Old Names) D/O Apparao Silaparasetti, residing at Flat No 102, A S Paradise, Narsimhanagar, Akkayyapalem, Visakhapatnam 530024, have changed my name to ADARI SUSEELA (New Name) vide affidavit dated 27-02-2026 at Visakhapatnam.

(Ro.No.45218)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## గీతం హైదరాబాద్ క్యాంపస్‌లో నాలుగేళ్ళ బిఇడి కోర్సులు

### నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆధారంగా ప్రవేశాలు




విశాఖపట్నం –ప్రభాతవార్త

విశాఖపట్నం, హైదరాబాద్ మరియు బెంగళూరుల లో క్యాంపస్‌లను కలిగి భారత ప్రభుత్వ విద్యాశాఖ నుంచి ఎ గ్రేడ్ గుర్తింపు పొందిన ప్రముఖ దక్షిణ భారత విశ్వవిద్యాలయం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, తాజాగా తన హైదరాబాద్ ప్రాంగణంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి బిఇడి కోర్సులను ప్రారంభించనుందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. జాతీయ విద్యా విధానం లక్ష్యాలకు అనుగుణంగా, భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉండే ఉపాధ్యాయులను తీర్చిదిద్దే క్రమంలో 'గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను ఏర్పాటు చేసి 2026–27 విద్యా సంవత్సరం నుండి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లను అందించనున్నామని ఆయన పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా B.Sc. B.Ed. eT]jáTT B.A. B.Ed. నిర్వహిస్తామని, ప్రతి ప్రోగ్రామ్‌లో 50 సీట్లు అందుబాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ 4 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లో చేరాలనుకునే విద్యార్థులు తప్పనిసరిగా నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించాలని, ఈ పరీక్షను నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ తరపున నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుందని గీతం రిజిస్ట్రార్ తెలిపారు. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు సైన్స్, మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్ లేదా సోషల్ సైన్సెస్‌లో స్పెషలైజేషన్ చేస్తూనే, ఆధునిక తరగతి గదులకు అవసరమైన బోధనా నైపుణ్యాలను పెంచుకునేలా పాఠ్యప్రణాళికను విద్యార్థుల మానసిక, సామాజిక మరియు తాత్విక పునాదులను బలపరిచేలా రూపొందించినట్లు తెలిపారు. దీనిలో ఎడ్యుకేషనల్ పాలసీ, స్కూల్ ఎకోసిస్టమ్ మరియు అసెస్‌మెంట్ ప్రాక్టీసెస్‌పై ప్రత్యేక మాడ్యూల్స్ ఉంటాయన్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు కూడా అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం విద్యార్థులు గీతం వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు: www.gitam.edu నని సూచించారు.

### ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



ఆనందపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు వివిధ అంశాలపై క్విజ్, బోధనాభ్యసన సామగ్రి ప్రదర్శనమేళా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్, సైన్స్ ఎక్స్‌పో పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఎక్స్ అఫిషియో మెంబర్ కొట్యాడ సత్యమూర్తి, పూర్వ విద్యార్థి జాన్ పాల్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రవీంద్రభారతి పాఠశాలలో...

మండలంలోని వెల్లంకిలో ఉన్న రవీంద్ర భారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్పో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అనిట్స్ కెమిస్ట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ముట్నూరు కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తి పెట్టుగుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, నమూనాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. పాఠశాల చైర్మన్ ఎంఎస్ మణి, నార్త్ జోనల్ ఇంచార్జ్ ఎన్. వెంకటేష్, ప్రిన్సిపల్ బి.జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కళ్యాణ వెంకన్నను దర్శించుకున్న గంటా



భీమిలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

కృష్ణా కాలనీలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. వైదిక సంప్రదాయాన్ని అనుసరించి పర్యవేష్టం చుట్టి.. మేళ తాళాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ 4వ వార్షికోత్సవాల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రశాంత వాతావరణంలో నిర్మించిన వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గంటా చెప్పారు. కార్పొరేటర్ గాదు చిన్ని కుమారి లక్ష్మి, జడ్పీటీసీ వెంకటప్పుడు, గొరపల్లి సన్యాసిరావు, గొలగాని నరేంద్ర, కంటుభుక్త రామానాయుడు, యశ్వంత్, పొట్నూరు రాము, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

### విశాఖలో పోలీసు సిబ్బందికి ఘన వీడ్కోలు



విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త

నగర పోలీసు శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ముగ్గురు సిబ్బందికి నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. కమిషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారుల సమక్షంలో శాలువాలు కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్.అప్పన్న (ఏఆర్ఎస్ఐ), కే. శ్రీనివాసరావు (హెడ్ కానిస్టేబుల్), బి. అప్పారావు (హోంగార్డు) ఉన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, పోలీసు శాఖలో నాలుగు దశాబ్దాలపాటు నిబద్ధతతో సేవలందించడం గర్వకారణమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో చూపిన కర్తవ్యనిష్ఠ, క్రమశిక్షణ ఇతరులకు ఆదర్శమన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి వారి సహకారాన్ని అభినందించారు. అనంతరం సత్కారాలతో వీడ్కోలు పలికారు.

### సింహాచలం గురుకుల పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలు



సింహాచలం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మహాత్మ జ్యోతీరావు పూలే బీసీ సంక్షేమ గురు కుల పాఠశాల సింహాచలంలో ప్రధానాచార్యులు గుణుపూరు పురుషోది ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సుమారుగా 40 సైన్స్ ప్రాజెక్టులను సృజనాత్మకతతో రూపొందించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం జిల్లా సెట్విజ్ సీఈవో ఎమ్ రమ్య, సూపరింటెండెంట్ ఎస్.సుధాకర్ హాజరై విద్యార్థులు తయారుచేసిన మల్టీ పర్పస్ అగ్రికల్చరల్ వెహికల్, ఏడో తరగతి విద్యార్థి ఎన్.మిదినేష్ అద్భుతంగా రూపొందించిన రోబో, వివిధ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థుల సృజనాత్మకతను, వారి అద్భుత ప్రదర్శనను ప్రశంసించి, అభినందించారు. పాఠశాల, కళాశాల ప్రధాన ఆచార్యులు, సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టు టీచర్లు విద్యార్థులకు అందించిన గైడెన్స్‌ను ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి, శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ విధమైన సైన్స్ ప్రాజెక్టుల తయారీ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.

## కంటి క్యాన్సర్ నివారణకు ముందస్తు గుర్తింపు కీలకం

### - ఎల్.వి ప్రసాద్ వైద్య నిపుణురాలు లావణ్య



ఆరిలోవ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

నేత్ర సంరక్షణ పట్ల నిరంతర కృషి చేస్తూ నేత్ర సేవలకు అంకితమైన సంస్థ ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్యశాల ముందస్తుగా గుర్తించగలిగితే కంటి క్యాన్సర్‌ను ఆధునిక చికిత్స ద్వారా నివారించి కాంతిని, దృష్టిని మరియు ప్రాణాలు కాపాడవచ్చునని కంటి క్యాన్సర్ పైన శనివారం ఏర్పాటు చేసిన సదస్సులో ఎల్వి ప్రసాద్ వైద్యులు వివరించారు. అసలు కళ్ళకు కూడ క్యాన్సర్ వస్తుందనే విషయం చాలామందికి తెలియదు. క్యాన్సర్ కణాలు కంటి గుడ్డుగుడ్డు లోపల లేదా గుడ్డు వెనుక భాగంలో లేదా కనురెప్పలు పైన కూడ వృద్ధిచెందుతాయి. ఇది అరుదుగా సంభవించినప్పటికీ సకాలంలో గుర్తించి చికిత్స అందించకపోతే ప్రాణాంతకంగా మారవచ్చును. ప్రధానంగా మనదేశంలో చిన్నపిల్లలలో రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ అధికంగా ఉన్నాది. ఇది సాధారణంగా 3 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలలో సంభవిస్తుంది. సకాలంలో చికిత్స అందించకపోతే ప్రాణాంతకం కావచ్చు. జీఎంఆర్ వరలక్ష్మి క్యాంపస్ విశాఖపట్నంలోని కన్సల్టెంట్ నేత్ర వైద్య నిపుణురాలు డా.లావణ్య మద్ది మాట్లాడుతూ "వ్యాధి ముందస్తు గుర్తింపు కీలకమో గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు.

## భర్త-కుమారుడు అదృశ్యం- కేసు నమోదు



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

భర్త తన చిన్నారి కుమారునితో కలిసి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో పెందుర్తి పోలీసులు అదృశ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దువ్వపాలెం గ్రామం, వి.జుత్తాడ పోస్టుకు చెందిన శ్రీమతి కొండల దేవి (25) ఫిర్యాదు మేరకు ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆమె భర్త కొండల ఉదయ్ కుమార్ (29), కుమారుడు కొండల శశాంక్ (6) ఈ నెల 24వ తేదీ సాయంత్రం 7 గంటల సమయంలో కారు (ఏపీ39 యుజెడ్ 0399)లో సముద్రతీరానికి వెళ్తున్నామని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని పేర్కొన్నారు. అనంతరం ఉదయ్ కుమార్ తన భార్యకు సందేశం పంపి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్లు తెలిపారు.ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు.అదృశ్యమైన ఉదయ్ కుమార్ ఎత్తు సుమారు 5 అడుగులు, సాధారణ వర్ణం కలిగినవారు. బాలుడు శశాంక్ ఎత్తు సుమారు 2 అడుగులు, సాధారణ వర్ణం కలిగినవాడు.వారి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన పక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పెందుర్తి పోలీసుల ఫోన్ నెంబర్లకు 96767 97314, 94407 96039, 8341780957 సమాచారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా గోస్తనీ విద్యాపీఠ ముప్పై నాలుగవ వార్షికోత్సవం



పద్మనాభం,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తనీ విద్యాపీఠ్ ఉన్నత పాఠశాల ముప్పై నాలుగవ వార్షికోత్సవంను పాఠశాల వ్యవస్థపకులు కాళ్ల సూరిబాబు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవం సమావేశానికి పద్మనాభం ఎస్ఐ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మార్చిలో జరగబోవు పది పరీక్షలకు హాజరు కానున్న 60 మంది విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి పాఠశాలకు,తల్లిదండ్రులకు గౌరవ ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాళ్ల మనోహర్, ప్రధాన ఉపాధ్యాయులు ములపర్తి పైడిరాజు, నాయకులు తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

## ద్రోణంరాజు నగర్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ద్రోణంరాజు నగర్ (రెల్లి కాలనీ) ప్రాంతంలో పెందుర్తి పోలీసులు శనివారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ చర్యలు చేపట్టారు. ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఇద్దరు రౌడీషీటర్ల ఇళ్లను తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.

## అప్పికొండ సేవలో మోడేకుర్తి సత్యనారాయణ

### 22 గంటల పాటు నిరాఘాటంగా అనౌన్స్‌మెంట్ -ప్రశంసా పత్రం అందజేసిన సౌత్ ఏసీపీ వై శ్రీనివాసరావు




గాజువాక,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అప్పికొండ శ్రీ సోమేశ్వర స్వామి వారి క్షేత్రంలో భక్తులకు విశేష సేవలందించిన ప్రముఖ సామాజిక కార్యకర్త, రచయిత మోడేకుర్తి వీర వెంకట సత్యనారాయణను పోలీస్ శాఖ అభినందించింది. ఆయన నిస్వార్థ సేవలను గుర్తిస్తూ సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు శుక్రవారం తన కార్యాలయంలో సత్యనారాయణకు ప్రశంసా పత్రాన్ని అందజేసి సత్కరించారు. మహాశివరాత్రి నాడు అప్పికొండ సముద్ర తీరంలో స్నానాలు ఆచరించే భక్తులకు ప్రమాదాలు జరగకుండా, పోలీస్ పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ (మైక్) ద్వారా సత్యనారాయణ నిరంతరం సూచనలు అందించారు. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి సోమవారం సాయంత్రం 5 గంటల వరకు.. అంటే సుమారు 22 గంటల పాటు ఏకధాటిగా మైక్ ద్వారా భక్తులను అప్రమత్తం చేశారు. సముద్ర స్నాన జాగ్రత్తలతో పాటు, తప్పిపోయిన వారి వివరాలు తెలపడం, స్వామివారి క్షేత్ర మహత్యాన్ని వివరించడం వంటి సేవలతో భక్తులకు మార్గదర్శిగా నిలిచారు. గాజువాకకు చెందిన సత్యనారాయణ కేవలం ఈ ఏడాది మాత్రమే కాకుండా, గత 30 ఏళ్లుగా అప్పికొండలో ఇదే తరహా సేవలు అందిస్తుండటం విశేషం. సింహాచలం, అన్నవరం, అరసవిల్లి, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానాల్లో జరిగే ప్రధాన ఉత్సవాల్లోనూ పోలీసు, దేవస్థాన విభాగాలకు అనౌన్సర్‌గా స్వచ్ఛంద సహకారం అందిస్తున్నారు. ఆయన సేవా దృక్పథాన్ని పలువురు ప్రముఖులు కొనియాడారు.

## మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్‌గా విల్లా రామమోహన్ కుమార్

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నియామకం -హర్షం వ్యక్తం చేస్తున్న మిత్రబృందం



గాజువాక,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల బోర్డు, ఫ్యాక్టరీలు, లేబర్, బాయిలర్ ఇన్‌స్పెక్షన్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్‌గా విల్లా రామమోహన్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్త ర్వులు జారీ చేసింది. కార్మిక సంక్షేమం, పరిశ్రమల్లో భద్రత, ఆరోగ్య ప్రమాణాల పర్యవేక్షణలో కీలకమైన ఈ బాధ్యతను ఆయనకు అప్పగించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. వైద్య,కార్మిక రంగాల్లో తనకున్న అనుభవంతో, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫ్యాక్టరీ కార్మికుల ఆరోగ్య రక్షణకు, కనీస వేతనాల అమలుకు ఆయన శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ప్రభుత్వం ఆకాంక్షించింది. రామమోహన్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక పదవికి ఎంపికవ్వడం పట్ల 'విల్లా ఫ్రెండ్స్' సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో కార్మిక శాఖ మరిన్ని సంస్కరణలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు



గాజువాక,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గాజువాక 76వ వార్డు శరత్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ రాము ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, మండల విద్యాశాఖాధికారి రమణ పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి ఇరవై ఎనిమిదవ తేదీన భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ ద్వారా ప్రపంచానికి సైన్స్ ని మరింత చేరువ చేసిన సందర్భంగా ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పలువురు విద్యార్థులు వాతావరణ సమతుల్యత గురించి,పాడి పరిశ్రమల గురించి, శౌర కుటుంబం గురించి, ఏటియం గురించి, లావా, కరెంట్ గురించి తెలిసే విధంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి చక్కగా వివరించారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. మొదట జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టిడిపి నాయకులు పులి రమణారెడ్డి,బిజెపి మండల అధ్యక్షురాలు అనిత ,జిల్లా ఎస్సి మోర్చా కార్యదర్శి మనోహర్ ,కోలనీ అధ్యక్షులు రమణ , అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మానికి అనుగుణంగా బోధన

ఆనందపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



సనాతన ధర్మానికి అనుగుణంగా పిల్లకు బేసిల్ వుడ్ జూనియర్స్ స్కూల్ ద్వారా విద్యా బుద్ధులు నేర్పుతున్నామని డాక్టర్ నిష్కించిన భక్త దాస చెప్పారు. మండలంలోని గంభీరంలోని హరే కృష్ణ వైకుంఠ మందిరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేసిల్ వుడ్ జూనియర్స్ స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతో పాటు సంస్కారం, సాంస్కృతిక కార్యక్రమాలు, భాగవతం, భగవద్గీత బోధించడం ద్వారా చిన్నారులను పరిపూర్ణమైన వ్యక్తులుగా తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీ కృష్ణ లీలలు నాటకాన్ని నృత్య రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు.

## గీతం "షోర్ " ఫెస్ట్‌లో సింగర్ పృధ్వి.

యువతలో ప్రతిభను వెలికితీయడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహించే తీరప్రాంత ఉత్సవం "షోర్‌ఫెస్ట"లో సింగర్ పృధ్వి గానంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. శనివారం తేది: 28–2––2026 న గీతం క్రికెట్ ప్రాంగణంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు ముఖ్యఅతిథిగా హాజరై పాల్గున్నారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, విధ్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాశానికి దోహదపడతాయన్నారు. స్టార్టప్ ఆలోచనలపై విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరి దృష్టి ఆకర్షించింది. వివిధ కళాశాలలో విద్యార్థులను ఆహ్వానిస్తూ సంప్రదాయ గీతాలు, నృత్యాలతో పాటు లఘుచిత్రప్రదర్శన సాంకేతిక పోటీలు, వకృ?తత్వ, వ్యాసరచన, క్రీడా పోటీలను ఈ తీర ప్రాంత ఉత్సవంలో భాగంగా నిర్వహించనున్నట్లు గీతం కేంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్ తెలిపారు. కార్యక్రమంలో గీతం కేంపస్ సెక్యూరిటి డైరక్టర్ కె.మధు, వివిధ కళాశాలల డీన్‌లు, డైరక్టర్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు. మార్చి 1వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ వేడూకులకు రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో రెండు వ రోజైన శనివారంనాడు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హజరయ్యారు. గీతంలోని వివిధ వేధికలపై సంగీత, నృత్య కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



గాజువాక, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

గాజువాక శాఖా గ్రంథాలయంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి బి.సూర్యకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థి జి.సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 1928 ఫిబ్రవరి 28న సి.వి. రామన్ కనుగొన్న 'కాంతి పరిక్షేపణ' (రామన్ ఎఫెక్ట్) సిద్ధాంతం ప్రపంచ శాస్త్ర విజ్ఞాన రంగంలోనే మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ ఆవిష్కరణ ఫలితంగానే లేజర్ చికిత్సలు, ఆప్టికల్స్, శబ్ద తరంగాలు, పేలుడు పదార్థాల గుర్తింపు వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని వివరించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 'భారతరత్న' బిరుదుతో గౌరవించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చదువరులు, విద్యార్థులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని రామన్ సేవలను కొనియాడారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూర్యకళ ఈ సందర్భంగా కోరారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి అజెండా : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త



పేదలకు అండగా ఉండటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం గాజువాక 73వ వార్డు సింహగిరి కాలనీలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు సింగూరి అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## 71వ వార్డులో ఇంటింటికీ 'ఎన్టీఆర్ భరోసా'



గాజువాక, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయ మని టీడీపీ రాష్ట్ర పరిశీలకులు పప్పు రాజారావు అన్నారు. ఆదివారం బ్యాంకులకు సెలవు ఉన్న నేపథ్యంలో, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకూడ దని సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు ఆదేశాల మేరకు శనివారమే గాజువాక 71వ వార్డులో పింఛన్ల పంపిణీ చేపట్టారు. శ్రీనగర్, శ్రీరామ్‌నగర్, దిబ్బపాలెం తదితర ప్రాంతాల్లో సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో ఆకుల అప్పలసూరి, కొరికిన చంద్రరావు, శీలా రామారావు, కొండా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 68వ వార్డు అభివృద్ధికి నిధులివ్వండి-కార్పొరేటర్ అనూష

గాజువాక,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త



జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో 68వ వార్డు సమస్యలపై కార్పొరేటర్ గుడివాడ అనూష గళమెత్తారు. వార్డు అభివృద్ధికి సంబంధించి పలు కీలక ప్రతిపాదనలను సభ ముందుంచారు. ప్రధాన అంశాలు. మిందీ చెరువును మరింతగా అభివృద్ధి చేసి, ఫిల్ట్రేషన్ ప్లాంట్ నీటిని అటు మళ్లించాలి. యువత కోసం మిందీ, అక్కిరెడ్డిపాలెంలో బాక్స్ క్రికెట్ మైదానాలు ఏర్పాటు చేయాలి. అక్కిరెడ్డిపాలెంలో కొత్త కమ్యూనిటీ హాల్, మిందీ గ్రామానికి కొత్త నీటి ట్యాంక్ నిర్మించాలి. శీలానగర్ హైవే వెంబడి వీఆర్‌సీసీ డ్రెయిన్ నిర్మించి, దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించాలి. మిందీ, అక్కిరెడ్డిపాలెం శ్మశాన వాటికల వద్ద మౌలిక వసతులు, సుందరీకరణ పనులు చేపట్టాలి. వార్డు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను తక్షణమే మంజూరు చేయాలని ఆమె కోరారు.

## జాతీయ అభివృద్ధికి విజ్ఞాన శాస్త్రాలు కృషి చేయాలి



గాజువాక,ఫిబ్రవరి 28,ప్రభాతావార్త

జాతీయ అభివృద్ధికి, హేతుబద్ధ ఆలోచనలకు విజ్ఞాన శాస్త్రాలు కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సబ్బవరం లోని ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ బీ.టెక్ విద్యార్థుల సామాజిక చైతన్య కార్యక్రమాల్లో భాగంగా, "దేశ అభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రాల పాత్ర" అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిస్తూ– దేశ పేదరిక నిర్మూలనలో, స్వయం సమృద్ధిలో విజ్ఞాన శాస్త్రాలు కీలకపాత్ర వహించాలని అన్నారు. అనంతరం విద్యార్థు లను ఆరు గ్రూపులుగా విభజించి, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా– పునరుత్పాదక శక్తి, కృత్రిమ మేధస్సు, వాతావరణం లో మార్పులు, సుస్థిర అభివృద్ధి, ప్రజారోగ్యం, దైనందిన జీవితంలో విజ్ఞాన శాస్త్రాల పాత్ర తదితర అంశాలపై చర్చ జరిగింది. కార్యక్రమ నిర్వాహకులను, పాల్గొన్న విద్యార్థులను క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య కేశవ దేవ్ అభినందించారు.

## ప్రతి విద్యార్థి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలి

విశాఖపట్నం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



శంకరమఠం రోడ్డు దరి ఓ ప్రైవేట్ హోటల్లో గల సమావేశ మందిరంలో వాగ్దేవి పాఠశాల తరపున పదవ తరగతి పరీక్షలకు వెళుతున్న విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు . పాఠశాల ప్రిన్సిపల్ ఎం వివి సత్యనారాయణ , వైస్ ప్రిన్సిపల్ ఎం శ్రీ లక్ష్మీ శైలజల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ చంద్ జైన్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలను బాగా రాసి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని అన్నారు . గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వీ రాజశేఖర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ప్రతి విద్యార్థి శతశాతం ఉత్తీర్ణతను సాధించి గురువుల మరియు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు . ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన వంకాయల సన్యాసిరాజు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పెన్నులను బహుకరించి ఆశీస్సులను అందజేశారు . విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక అంశాలు అందర్నీ అలరించాయి తదుపరి అతిధుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎం వి వి సత్యనారాయణ , ఎం ఎస్ ఎల్ శైలజ, సిహెచ్ వి సత్యనారాయణ, జి ఎస్ వి మాణిక్యాలరావు , ఉపాధ్యాయులు , ఉపాధ్యాయనీయిలు , విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

## విశాఖలో విష్ణు విన్యాసం చిత్రం యూనిట్ సందడి

### ప్రేక్షకులతో చిత్రం వీక్షించిన హీరో విష్ణు, హీరోయిన్ నయనసారిక



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త

విశాఖలో శరత్ థియేటర్లో శనివారము విష్ణు విన్యాసం చిత్ర యూనిట్ సందడి చేశారు. చిత్రం ప్రమోషన్ లో భాగంగా వారు థియేటర్ కు వచ్చి ప్రేక్షకులతో కలిసి సినిమా వీక్షించారు. అనంతరము వారు మీడియాతో మాట్లాడారు. హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ ఈ చిత్రము కుటుంబ కద చిత్రమని అందరూ కుటుంబ సమేతంగా చూడవచ్చని హాస్యం, ఎమోషన్ సన్నివేశాలు ఉంటాయన్నారు."విష్ణు విన్యాసాలు చాలా ఉంటాయి. అందరూ ఫ్యామిలీతో చూడండి"అని పిలుపు నిచ్చారు..ఫస్ట్ హాఫ్ ఎంటర్‌టైన్‌మెంట్, సెకండ్ హాఫ్ ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఉంటుందని అన్నారు.అనంతరం హీరోయిన్ నయనసారిక మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రేక్షకులు ఆయన్ని కోరుకునేదంతా ఉందని అన్నారు.జాతక దోషాల మధ్య వారి ప్రేమ కథ ట్విస్ట్‌లతోసాగుతుందన్నారు.అనంతరం దర్శకుడు యదునాథ్ మారుతీరావు మాట్లాడుతూ సినిమా చూస్తున్నంతసేపు నవ్వుకుంటారని హామీ నేను అని అన్నారు. అనంతరం చిత్ర యూనిట్ మరియు ప్రేక్షకుల మధ్య భారీ కేక్ ను కట్ చేసి అందరికీ వితరణ చేశారు. కార్యక్రమం లో నిర్మాత సుమంత్ నాయుడు,శ్రీవెంకటేశ్వర ఫిలిం డిస్ట్రిబ్యూటర్ విజయ భాస్కర్, థియేటర్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి చిత్ర యూనిట్ సభ్యులు పాల్గున్నారు.

## ఘనంగా వెలమ శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

**కసింకోట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసం కోటలో వెలమపేట శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్స వం శనివారం ఘనంగా నిర్వహించారు. గౌరీ పరమేశ్వరులను గ్రామస్తులు, భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయం వద్ద ప్రసాద వితరణ చేశారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, టిడిపి అనకాపల్లి ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాడి రత్నాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, పెదపాటి కళ్యాణి, శ్రీనివాసరావు మండల టిడిపి కార్యదర్శి కాండ్రేగుల సతీష్ తదితరులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. రాత్రికి గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీ సభ్యులు దోకుల నూకరాజు, దోకుల అప్పారావు, దోకుల అప్పలనాయుడు, పోతల నాగేశ్వరరావు, దోకుల రమేష్, కాసిరెడ్డి అప్పారావు, దోకుల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సీఎం రమేష్

**కసింకోట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామునే కశింకోట మండలం, కశింకోట గ్రామంలో పార్లమెంటూ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ సీఎం రమేష్ ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ గారు పాల్గొని లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా 4గురుకి 3లక్షల 22 వేల సీఎం సహాయ నిధి చెక్కులను వారికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వర రావు గారు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ గారు, పెద్ద ఎత్తున కూటమి పార్టీల శ్రేణులు, టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పాలిటి పెన్నిధి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

**చోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలపాలిటీ పెన్నిధిగా మారాయని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు శనివారం చోడవరం పట్టణ పరిధిలో పలుచోట్ల లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తుందని అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అవుతాయని అన్నారు. సందర్భంగా చోడవరం మండలంలో మొత్తం 12747 మందికి ఐదు కోట్ల 35 లక్షల 98,500 రూపాయలు పెన్షన్ రూపంలో అందిస్తున్నామన్నారు. అదే చోడవరం పట్టణ పరిధిలో మొత్తం 3౹92 మందికి పెన్షన్ అందజేస్తున్నట్టు చెప్పారు. తొలిరోజు 11458 మందికి పెన్షన్ అందజేయగా ఇంకా 1291 మందికి నేరుగా అందించడం జరుగుతాదని ఎండిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ జెడ్పిటిసి మచ్చిరాజు, వార్డు మెంబర్ టి శ్రీనివాస్, యువ నాయకులు నౌడు సుధాకర్, సకురు కోటేశ్వరరావు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, విస్సు, చినబాబు మాస్టారు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కరణం రవికుమార్..

**ఎలమంచిలి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఎర్రవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పట్టణ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ పాల్గొని పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా కరణం రవికుమార్ మాట్లాడుతూ ఒకటో తారీకు ఆదివారం రావడంతో 28 వ తారీకు శనివారం ముందు రోజే పెన్షన్లను పంపిణీ చేశారని, ఈ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎంపీడీవో మీనా కుమారి

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త)**

మండల కేంద్రమైన ఎస్ రాయవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఎంపీడీవో మీనా కుమారి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్ పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించాలని ఈ ప్రపంచాన్ని అభివృద్ధి పదములో నడిపించేది సైన్స్ అని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. సైన్స్ ద్వారా ఎందరో మహనీయులు మన దేశానికి మంచి పేరు తెచ్చారని మీరు కూడా ఉన్నత చదువులు చదివి మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీసం ప్రసాదు. ఉపాధ్యాయులు ఎండి సాదిక్. కే. హేమావతి. శర్మ. రాజకుమార్. దేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## జుత్తాడలో పౌర గ్రంథాలయం ప్రారంభం

**చోడవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

చోడవరం మండలం జుత్తాడ గ్రామంలో శనివారం పౌర గ్రంధాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్ ఎన్ఎస్ రాజు ప్రారంభించారు. కీర్తిశేషులు పీలా దాలెమ్మ, అప్పలనాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ గ్రంథాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం, నిర్వహించాలని కూడా ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. ట్రస్టు ప్రతినిధి విశ్రాంత ఉద్యోగి పీలా సుబ్బారావు మాట్లాడుతూ సహచర ఉద్యోగి అయ్యంగారి సుబ్బారాయుడు సంకల్పం మేరకు అన్నింటికన్నా విద్యా ప్రాధాన్యమని భావించి ఈ గ్రంథాలయం ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కె మచ్చి రాజు, ట్రస్ట్ చైర్మన్ పీలా సుబ్బారావు, వైస్ చైర్మన్ పిలా వెంకట గణేష్ , పేల జగదీష్ అప్పలనాయుడు, గ్రామ పెద్దలు దొడ్డి నాయుడు, దొడ్డి రామారావు, మళ్ల అప్పారావు, కొణతాల నాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ గ్రంథాలయాన్ని జుత్తాడా పరిసర గ్రామ ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## టెన్త్ విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ

**చోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

చోడవరం గర్ల్స్ హైస్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు శనివారం ఎస్ ఎన్ డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డోనర్స్ సహాయ సహకారాలతో సుమారు 110 మంది పిల్లలకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ చేశారు. హైకోర్టు లాయర్ అడవికొలను వేణుగోపాలకృష్ణ చేతులు మీదుగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మనోజ్ఞా శ్యామల, ట్రస్ట్ సభ్యులు, విశ్రాంత హెచ్ఎం టీవీ రమణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల వసతి సమస్య పరిష్కరించాలని ఎంపీ సీఎం రమేష్‌కు వినతి

**అనకాపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)**



మండలంలోని మేజర్ పంచాయితీ కొత్తూరు రామాపురం లో ఇటీవల అభివృద్ధి చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఇంగ్లీష్ మీడియం మోడల్ పాఠశాల వసతి, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయులు శాస్త్రి, పెనుమత్స కృష్ణంరాజు, కూటమ నాయకులు కోన శ్రీను, బుద్ధ సోమేశ్వరరావు, వేజర్ల వర్మ తదితరులు కోరారు. ఈ మేరకు శనివారం కొత్తూరు పంచాయతీకి విచ్చేసిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం. రమేష్ కి వినతిపత్రం అందజేసి, సమస్యలు వివరించారు. 160 మంది విద్యార్థులు, 9 తరగతులు, 12 మంది ఉపాధ్యాయులతో ఉన్న పాఠశాల కేవలం నాలుగు తరగతి గదులతో మాత్రమే నడుస్తోందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి కూడా వస్తున్నదున పది తరగతులు, సుమారు 200 మంది విద్యార్థులతో నడవాల్సి ఉందన్నారు. నాడు నేడు పనులు కూడా అసంపూర్తిగా నిలిచిపోయానన్నారు. అసంపూర్తి భవనాలను పూర్తి చేయించి, మొత్తం తరగతి గదులు మంజూరు చేయించి, మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ అవసరమైన అంచనాలను తయారు చేయించి నిధులు మంజూరు చేయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే అంచనాలు తయారు చేసి అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. భాజపా నాయకులు సురేంద్ర మోహన్, వెలమ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కూండ్రపు భీమ, లాలం కన్నాజీ, రాజానా అప్పారావు, కటారి ప్రసాద్, కటారి దుర్గారావు, కూండ్రపు ప్రకాష్, బొడ్డు ప్రసాద్, బొడ్డు సుధ, కసిరెడ్డి వాసు, పాత్రుని శ్రీరామ్ మూర్తి, గొర్లి అర్జున, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాసా సంస్థ వారి ఆధ్వర్యంలో త్రాగునీటి బోరు ప్రారంభం

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త)**

తిమ్మాపురం మేజర్ పంచాయతీ గోకులపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాసా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు త్రాగునీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాసా సమస్త రాజకులపతి. సర్పంచ్ కరి సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

**చోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ డిపార్ట్మెంట్స్ వారి నిర్వహణలో శనివారం జాతీయ సైన్స్ దినోత్స వ వేడుకలు "ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో గర్వించదగిన సైన్స్ లో మొట్టమొదటి నోబుల్ బహుమతి సర్ సి వి రామన్ పరిశోధనలు పురస్కరించుకుని నోబుల్ బహుమతి వచ్చిన రోజును భారతదేశ ప్రభుత్వము జాతీయ సైన్స్ దినోత్స వాన్ని జరుపుకోవాలని ప్రకటించారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్న భారతి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో ఉన్నత విద్య ద్వారా పరిశోధనలు జరిపి మానవాళి అభివృద్ధి చెందే దిశగా విద్యార్థులు ముందడుగు వేయాలని విన్నవించారు. కార్యక్రమంలో ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ వి రత్న భారతి, డి.మాల్యాద్రి, బి పిచ్చమ్మ, కళాశాల సీనియర్ అధ్యాపకులు వి.అప్పలనాయుడు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ శ్రీవెంకటేష్, సరస్వతీ, కోమల, కామర్స్ శ్రీనివాసరావు, హేమ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లు .. అధికారులు స్పెషల్ డ్రైవ్

**బుచ్చయ్యపేట ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటి పన్నుల వసూలు నిమిత్తం అధికారులు ఎల్ బి పి అగ్రహారం లో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు, మండల టీం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్చి 6 వ తేది నాటికీ వంద శాతం ఇంటి పన్నులు వసూలు చెయ్యాలి అన్నారు. సచివాలయం సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు వారికి ఇంటి పన్నులు చెల్లించాలని అన్నారు. ఇంటి పన్నులు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం కల్పించారని, సకాలంలో ఇంటి పనులు చెల్లించి సచివాలయం సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి జిల్లా అధ్యక్షులు తమరాన సింహాద్రి అప్పన్న (దాసు ) ఎంపీడీవో కే శివప్రసాద్ నారాయణ, డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.ఎస్ లోవరాజు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తికే వన్నెతెచ్చిన నారాయణరావు మాస్టారు

**మాకవరపాలెం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి, పలువురు ప్రశంసలందుకున్న నారాయణరావు మాస్టారు అభినందనీయులని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు అన్నారు. ఈమేరకు శనివారం మాకవరపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన దేవత నారాయణరావును పలువురు ఘనంగా సత్కరించారు. అట్టహాసంగా సాగిన ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు నారాయణరావు సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు మాజీ ఎమ్మెల్సీ వర్మ పలువురు ఉపాధ్యాయ నాయకులు నారాయణరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత ప్రధానమైన వృత్తిగా కొనియాడారు. అన్ని రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను తయారు చేయడంలో ఒక ఉపాధ్యాయుడు పాత్ర మాత్రమే అత్యంత ప్రాముఖ్యమైనది అన్నారు. కార్యక్రమంలో పిఆర్ టియు జిల్లా నాయకులు డి.జి.నాథ్, మండల శాఖ అధ్యక్షులు కె.త్రిమూర్తులు, ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు వెంకటపతిరాజు, మండల శాఖ అధ్యక్షులు నిద్దర శ్రీరామమూర్తి, పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ నాయకులు నారాయణరావు దంపతులను ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత పదవీ విరమణ పొందిన దేవత నారాయణరావు మాట్లాడుతూ వివిధ పాఠశాలలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తూ చివరగా మాకవరపాలెం జిల్లా పరిషత్తు హైస్కూల్ ప్రధానోపాధ్యా యులుగా పదవీ విరమణ పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కోసం అసెంబ్లీలో ప్రస్తావించిన కొణతాల

**అనకాపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త)**

శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, అసెంబ్లీ సమావేశంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఉత్తరాంధ్ర స్రవంతి కోసం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి బాబు జగజీవన్ రావు పేరు మీద పెట్టి ఉత్తరాంధ్రకి సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీటి వచ్చే అవకాశం ఉందని, విశాఖపట్నంకి 3,20,000 ఎకరాలకు, శ్రీకాకుళానికి 3 లక్షల 90000 ఎకరాలకు, నర్సీపట్నం నియోజకవర్గం 70 వేలు ఎకరాలకు సాగులోకి వస్తాయని వివరించారు. ఇది ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అని వెనుకబడిన టువంటి ఉత్తరాంధ్రకు నీటి సదుపాయాలు సరైన అవకాశం లేక వ్యవసాయం చేయలేక వలసలు వెళ్ళిపోతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గత ఏడాదిలో సుమారు 600 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఎటువంటి చలనం లేదని, దానికి కనీస బడ్జెట్ కేటాయించే పరిస్థితి లేదన్నారు, కొంత ప్రాంతాన్ని ల్యాండ్ అక్విజేషన్ చేసినా వాళ్లకి పేమెంట్ ఇవ్వడం జరగలేదని, వారి పేమెంట్ తర్వాత ఇచ్చి ఫస్ట్ ఫేస్ ప్రాజెక్ట్ ని కంప్లీట్ చేస్తే లక్ష 30 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని తెలియజేశారు.

## చోడవరం మండల విద్యాశాఖ అధికారిగా నీలకంఠం

**చోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

చోడవరం మండల విద్యాశాఖ నూతన అధికారిగా పి నీలకంఠం బుధవారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టారు ఈయన మండల విద్యాశాఖ అధికారి1 బాధ్యతలు నిర్వహిస్తారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి2 సింహాచలం ఆధ్వర్యంలో సాదరంగా స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల వినతలు స్వీకరించిన జనసేన నేత

**అనకాపల్లి ఫిబ్రవరి 28 :(ప్రభాత వార్త)**

అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి భీమరిశెట్టి రామ్ కి శనివారం స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన సమస్యలపై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు

## అంగన్వాడీల్లో పిల్లల ఆరోగ్యమే తొలి ప్రాధాన్యత

**మాకవరపాలెం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను ఆరోగ్యవంతంగా చూసుకోవడమే కార్యకర్తల ప్రధాన అంశమని ఐసిడిఎస్ సిడిపిఓ రమణి అన్నారు. ఈమేరకు శనివారం మాకవరపాలెం మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ అంగన్వాడి కేంద్రాలలో జరుగుతున్న కార్యక్రమాన్ని సిడిపిఓ స్వయంగా పరిశీలించారు. మాకవరపాలెం, సీతన్నగ్రహారం, హెచ్, అగ్రహారం తదితర కేంద్రాల్లో పర్యటించిన సిడిపిఓ పిల్లల తల్లులకు అంగన్వాడీ కార్యకర్తలకు తగిన సూచనలు అందజేశారు. నెలలో ఆఖరి శనివారం ప్రతి అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ డేగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లులకు పిల్లల ఆరోగ్యం పట్ల తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నెలరోజులపాటు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాలు, పిల్లల పురోగతి తెలుసుకునేందుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు రమణమ్మ, సరోజినీ, ఆయా అంగన్వాడి కార్యకర్తలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వ్యతిరేకంగా పత్రికల కథనాలపై రెవెన్యూ ఉద్యోగం నిరసన

**అనకాపల్లి ఫిబ్రవరి 28 :(ప్రభాతవార్త)**

ఇటీవల అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పై కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలపై అనకాపల్లి జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తూ శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన నిరసన శిబిరం నుండి ఈ ర్యాలీ స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ ప్రధాన మార్గాల్లో ర్యాలీ నిర్వహించి పలువురు రెవెన్యూ ఉద్యోగులు మాట్లాడుతూ మీడియా పత్రికల్లో జిల్లా కలెక్టర్ పై వ్యతిరేకంగా వస్తున్న కథనాలు ఖండిస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలుసుకొని ప్రజలకు మంచి సందేశం ఇవ్వాలని, అవాస్తవాలు ప్రచురిస్తే పత్రికలపై ప్రజలకు ఉన్న నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న తాసిల్దారులు, దిగువ స్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీవో మీనాకుమారి

**( ఎస్ రాయవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త )**

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో శనివారం స్వచ్ఛరథం ద్వారా గ్రామ ప్రజలకు ఉపయోగాలను ఎంపీడీవో మీనా కుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా సాధనలో భాగంగా మండల పరిషత్ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న ఈ స్వచ్ఛ రథం గ్రామంలో ప్రజలకు శనివారం అందుబాటులో ఉందన్నారు. ప్రజల వద్ద పాత సామాన్లు వాటి విలువ ఆధారంగా వారికి నిత్యావసర సరుకులు అందించడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీనివాసరావు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూరంపాలెంలో ఏడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం..ఎస్.ఐ. శివకుమార్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

సూరంపాలెం గ్రామంలో శనివారం రాజవొమ్మంగి ఎస్. ఐ. శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో ప్రతీ ఇంటిలో ఎంతమంది నివాసం ఉంటున్నారని అడిగి వారి యొక్క ఆధార్ కార్డులను ఎస్. ఐ. పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో జరిగిన సమావేశంలో ఎస్.ఐ. శివకుమార్ మాట్లాడుతూ అను మానితులకు ఆశ్రయం ఇవ్వవద్దని అన్నారు. గంజాయి, నకిలీ సారా ఇతర అక్రమ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. నలుగురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ. శివకుమార్ తెలిపారు.

## జీవో నెంబర్ 3పై ముఖ్యమంత్రి హామీ: ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



జీవో నెంబర్ 3 పై రాష్ట్ర ముఖ్యమంత్రి హామీని ఇచ్చారని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. శనివారం ఉర్లాకులపాడు గ్రామంలో కిడ్నీ బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించారు. నిత్యావసర వస్తువులు, పండ్లు అందించారు. కిడ్నీ సమస్య పట్ల ఆందోళన చెందవద్దని అన్నారు. అనంతరం మాజీ జడ్పిటిసి కోసూరి బుజ్జి చిన్నాలమ్మ నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశం ఎమ్మెల్యే శిరీషా దేవి మాట్లాడుతూ జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు రద్దు చేసినప్పుడు గత ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయలేదన్నారు. కానీ గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి తో బాటు, గిరిజన ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి జీవో నెంబర్ 3 ఆవశ్యకతని వివరించగా హామీని ఇచ్చారన్నారు. జడ్డంగి శివాలయం వద్ద పర్యాటక పార్కు, రేషన్ కార్డులు, నూతన పింఛన్లు, హైవేపై లైట్లు లేక జరిగే ప్రమాదాలు, కిర్రాబు ఆనకట్ట, దేవీపట్నం మండలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ సౌకర్యాలు, పలు సమస్యలను ముఖ్యమంత్రికి అర్జీలు ఇచ్చామని ఎమ్మెల్యే అన్నారు.

## అడవులు సంరక్షణపై కళాజాతర

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

అడవులు సంరక్షణపై శనివారం వారపుసంతలో రాజవొమ్మంగి రేంజర్ ఉషారాణి ఆధ్వర్యంలో కళాజాతర కార్యక్రమం జరిగింది. అడవులకు నిప్పు ప్రాణాలకు ముప్పు, వన్యప్రాణులు సంరక్షణ అందరి బాధ్యత అంటూ కళాజాతర బృందం ప్రజలకు అవగాహనను కల్పించారు. లబ్బర్తిలో కూడా కళాజాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన సదస్సులను నిర్వహించారు. గ్రామాల్లో అడవులు, వన్యప్రాణులు సంరక్షణ పై సైన్ బోర్డులు ఏర్పాటు చేసామని రేంజర్ ఉషారాణి అన్నారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్స్ రాము, సుబ్బయ్యమ్మ, బీట్ ఆఫీసర్స్ ఆనంద్, ప్రసాద్, పృథ్వీకుమార్, లోవప్రసాద్, సూర్యప్రసాద్, బేస్ క్యాంపు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సరదానికేతన్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రము లో గల శారద నికేతన్ పాఠశాల లో ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్స వం ఘనంగా నిర్వహించారు . సి వి రామన్ సైన్స్ ఎఫెక్ట్ కార్యక్రమం చేపట్టినట్లు పాఠశాల ప్రిన్సిపల్ చెండా మత్స్య రాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చెండా మత్స్య రాజు మాట్లాడుతూ ! విద్యార్థులు చేతిలో సైన్స్ విజ్ఞాన మనే ఆయుధం తప్పనిసరి! మనదేశంలో 1987 ఫిబ్రవరి 28 నుండి ప్రతి ఏడాది నిర్వహించు ఉంటున్నామన్నారు. అదే రోజు సీ వీ రామన్ తన పరిశోధనలను రామన్ ఎఫెక్ట్ పేరుతో 28ఫిబ్రవరి 1928 ప్రతిపాదించారన్నారు. దీనికి ఆయనకు 1930లో భౌతిక శస్త్రము లో నోబెల్ బహుమతి ని గెలుచుకున్నారని. ఇది భారత్ కె కాదు మొత్తం ఆసియా ఖండానికి దక్కిన మొదట నోబెల్ బహుమతి అన్నారు . సైన్స్ దినోత్స వం కేవలం పాఠశాలకు కళాశాలకు పరిమితి కాకుండా అన్ని పౌర సంఘాలలో ప్రభుత్వం నిర్వహిస్తే మరింత గా సైన్స్ విజ్ఞానం ముందుకు దూసుకుపోయాయి అభివృద్ధి చెందుతాయని చెప్పారు. మూఢ నమ్మకల పై పౌర సమాజంలో అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తే బాగుంటాయని తెలిపారు. అనంతరం టీచర్స్ విద్యార్థులకు వేదిక పై సైన్స్ ప్రయోగాలను చేయగా వాటిని విద్యార్థులు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్ ఎస్.దొన్ను సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలకు పదోతరగతి ప్రామాణికం:యం.ఇ.ఓ

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ఉన్నత లక్ష్యాలకు పదోతరగతి మార్కులు ప్రామాణికమని రాజవొమ్మంగి మండల విద్యాధికారి. టి. సూరయ్యరెడ్డి అన్నారు. శనివారం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాలలో హెచ్. యం. సుబ్రమన్యేశ్వరి అధ్యక్షతన పదోతరగతి పరీక్షలు వ్రాయనున్న విద్యార్థినులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈసందర్భంగా యం. ఇ. ఓ 1 కె. వి. వి.సత్యనారాయణదొర మాట్లాడుతూ పరీక్షలు పట్ల ఏ విధమైన ఆందోళన వద్దని సూచించారు. పరీక్షల సమయాన్ని ప్రణాళిక బద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. పదోతరగతి ఫలితాల్లో పాఠశాలకు మంచిపేరు తేవాలని హెచ్. యం. సుబ్రమన్యేశ్వరి అన్నారు. అనంతరం ఇదే రోజు జాతీయ సైన్స్ దినోత్స వం సందర్భంగా నిర్వహించిన విద్యార్థినుల సైన్స్ ప్రయోగాలను యం. ఇ. ఓ లు అభినందించారు. మానవ జీవితమంతా సైన్స్ తో ముడిపడి ఉందని యం. ఇ. ఓ సత్యనారాయణ దొర విద్యార్థినులకు వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. సుబ్రమన్యేశ్వరి, విద్యాకమిటీ చైర్మన్ రామలక్ష్మి, సి. ఆర్. పి.లు సతీష్, విష్ణువర్ధన్, వి. లక్ష్మీబాయి, కె. ఆర్.శాంతిపాప, యం.సత్యవతి, విక్టోరియా రాణి, డి .స్రవంతి, ఫ్లారెన్స మణి, కె. వరలక్ష్మీ, కె.శాంతి , కె భవాని, ఏ.లక్ష్మీ, కె.వీరలక్ష్మీ, వీరబాబు, సీతాలక్ష్మి ,భీమిరెడ్డి, గౌతమిదేవి, అటెండర్ లక్ష్మీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జడ్డంగిలో జాతీయ సైన్స్ దినోత్సవం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోద్యాయులు ప్రసన్నకుమారి అధ్యక్షతన శనివారం జాతీయ సైన్స్ దినోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సైన్స్ పితామహులు సి. వి. రామన్ చిత్రపటానికి యం. ఇ. ఓ. కె. వి. వి. సత్యనారాయణదొర, హెచ్. యం ప్రసన్నకుమారిలు పూలమాలలను వేశారు. ఈసందర్భంగా యం. ఇ. ఓ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్స రం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్స వాన్ని జరుపుకుంటామన్నారు. 1928సం.లో సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న జ్ఞాపకార్థం సైన్స్ ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్స హించడానికి ఈ రోజును నిర్వహించడం జరుగుతుందని వివరించారు. జాతీయ సైన్స్ దినోత్స వం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను హెచ్. యం., యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణదొర పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణదొర, హెచ్. యం. ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు దేవుడు, నానాజీ, శ్రీనివాస్, దేవుడమ్మ, వెంకన్నదొర, చిన్నబ్బాయి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సబ్ పోస్ట్ మాస్టర్ కు సన్మానం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి సబ్ పోస్టాఫీస్ లో సబ్ పోస్ట్ మాస్టర్ గా జి. ప్రభాకరరావు రెండు సంవత్స రాలు పనిచేసి ప్రకాశంజిల్లా మార్కాపురం హెడ్ పోస్టాపీసుకు బదిలీపై వెళుతున్న సందర్భంగా శనివారం రాజవొమ్మంగి ప్రధాన కార్యాలయం వద్ద సన్మాన కార్యక్రమం జరిగింది. నూతన సబ్ పోస్ట్ మాస్టర్ కె. త్రిమూర్తిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభాకరరావుకు పూలమాలలు వేసి శాలువాలను కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కె.సీతారామరాజు, ఏ. తాతయ్య, వి. అప్పారావు, పి. రామస్వామి, యం. అప్పలకొండ, యం.ఆనంద్ కుమార్, కె. వి రమణ, యం. శివ, సత్తియ్య, పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధి లక్ష్యం: దారెల సర్పంచ్ పాంగి

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 28(ప్రభాతవార్త)**

దారెల పంచాయితీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆ పంచాయతీ సర్పంచ్ ఆదేరు టిడిపి డివిజన్ నాయకులు పాంగి. పాండురంగ స్వామి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేలా పంచాయతీ కుమ్మరి పుట్టు గ్రామం లో సర్పంచ్ నిధులతో నిర్మించిన రచ్చబండ ను శనివారం దారెల సర్పంచ్ పాంగి. పాండురంగస్వామి ప్రారంభించారు .ఈ సందర్భంగా పాండురంగస్వామి మాట్లాడుతూ గ్రామస్తులు రచ్చబండ ను సద్వినియోగం చేసుకోవాల ని, గ్రామంలో కష్టసుఖాలు మాట్లాడుకోవడానికి గ్రామస్తులు సమావేశాలు పెట్టుకోవడానికి. ఉప్పయోగ పడుతుందని అన్నారు. అయితే రచ్చబండను మంచి కార్యక్రమాలకు వాడాలి గాని సాంఘిక కార్యకలాపాలకు వాడకూడదని అక్కడి ప్రజలకు సూచించారు. కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ పాంగి మల్లీ కార్జున్ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఏంజినీరింగ్ అస్సేమ్మ అస్సేస్టెంట్ చెండా గిరీష్ ఉప సర్పంచ్ మధు పిసా ఉపా అధ్యాక్షులు సిద్దు జనసేన నాయకులు నగేష్ టీడీపీ నాయకులు చవిటీయ. గోపాలం క్లస్టర్ ఇంచార్జ్ సహదేవ్ పూర్బొ గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ పంపిణి చేసిన కిడారి శ్రావణ్ కుమార్

**అనంతగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండలం చిలకలగెడ్డ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ముందుగా నాయకులు, కార్యకర్తలలు ఘన స్వాగతం పలికారు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన వృద్ధులు, వితంతువులు వికలాంగులకు ఒక్కరోజు ముందుగానే సామాజిక పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఆప్యాయంగా పలకరించి, యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించిన సంక్షేమ విధానాలను నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమే నని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులతో పాటు పంచాయతీ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించగా, కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, లక్ష్మణరావు, డి శ్యామ్ దేముడు, ఎమ్ శ్యామ్ వెంకటి, ఆనంద్, చంటి, సురేష్, గంగరాజు, జనసేన వీరమహిళా రత్న ప్రియా, వార్డ్ మెంబర్ గౌరీ సచివాలయం సిబ్బంది లావణ్య రత్న కుమారి లక్ష్మి పాల్గొన్నారు.

ong-6_ong-6.qxd 3/1/2026 12:55 AM Page 1






# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్:కలెక్టర్ దినేష్‌కుమార్

**పాడేరు,ఫిబ్రవరి28, ప్రభాతవార్త:**

జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే పింఛను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరు మండలం మొదపల్లి గ్రామంలో శనివారం ఉదయం స్వయంగా వచ్చి జిల్లా కలెక్టరే పెన్షన్ పంపిణీ చేస్తారని మేం అనుకోలేదని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మోదుపల్లి గ్రామంలోని పలువురు వృద్ధులు, వితంతువులకు గ్రామంలో డిప్పల అప్పారావు , కొర్ర లక్ష్మణరావు,డిప్పల అప్పలరాజు,డిప్పల లక్ష్మీలకు వారు నివాసముంటున్న ఇంటి వద్దకే కలెక్టర్ వెళ్లి నేరుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పింఛనుదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ పింఛను మీకు, మీకుటుంబానికి ఒక ఆర్థిక భరోసాను ఇస్తుందని అన్నారు. మీ అవసరాలతో పాటు ఇతర ఖర్చులను చేసుకునే



వెసులుబాటు కలుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ వంద శాతం పూర్తి కావాలని సిబ్బందికి ఆదేశించామని అన్నారు. ఒకటవ తేదీ సెలవు అయినందున ముందు రోజునే ప్రభుత్వం పింఛన్లను అందిస్తున్న సంగతిని కలెక్టర్ ఈ సందర్భంగా గ్రామస్తులకు, పింఛన్ ధరలకు గుర్తుచేశారు. సామాజిక భద్రత కింద లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నేరుగా వారి చేతుల్లోనే నగదు పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడీ వి.మురళి, గ్రామ సర్పంచ్ కొర్ర రాంబాబు, పాడేరు ఎంపీడీవో తేజశ్రీ, విఆర్ఓ కొండమ్మ, మాజీ సర్పంచ్ డిప్పల అరుణకుమారి, కన్వీనర్ డిప్పల్ రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కంఠ రాజరత్నం, ఆ ఆయిల్ పోదామా డిపిఎం మార్టిన్, ఏటీఎం చిన్నారావు సిసి రామకృష్ణ రావు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు

**అడ్డతీగల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి అడ్డతీగల మండలంలోని డి. భీమవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల మరియు అడ్డతీగల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, స్టోర్ రూమ్‌లో ఉన్న సరుకులు పరిశీలించారు. బాత్‌రూమ్ డోర్లు, డ్రైనేజీ సమస్యలను గమనించి తక్షణ మరమ్మతులకు ఆదేశించారు. బాలికల పాఠశాలలో మూడుసార్లు తనిఖీలు చేసి, ఉపయోగంలో లేని వస్తువులను వినియోగంలోకి తేవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి రూ.10 లక్షల గ్రాంట్ మంజూరు చేయించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని చైర్మన్ సూచించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీపై అవగాహన

**అడ్డతీగల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలంలోని దొరమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని కొట్టంపాలెం, కొనలోవ గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ కుమార్ సమీక్షించారు. పింఛన్ తీసుకునే సమయంలో అవినీతి జరుగుతున్నదా? ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దనే పింఛన్ అందుతున్నదా? పంపిణీ అధికారి ప్రవర్తన ఎలా ఉంది? అనే మూడు అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అమరావతి నుంచి వచ్చే ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్‌కు సరైన విధంగా స్పందించాలని సూచించారు. పింఛన్ పంపిణీ అవినీతి రహితంగా, లబ్ధిదారుల ఇళ్ల వద్దనే జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీఓ కుమార్ తెలిపారు.

## అంకితభావంతోనే గుర్తింపు

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 28:( ప్రభాతవార్త):**



విధుల పట్ల అంకితభావంతోనే పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని స్థానిక ఎంపీపీ ఈశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ లు అన్నారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో విధులు చేపడుతున్న ఎంపీడీఓ ప్రేమసాగర్ శనివారం పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. మండల అభివృద్ధికి అంకితభావంతో కూడి ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. పదవి విరమణ కేవలం విశ్రాంతికే కాదని, ఆప్యాయత అనురాగాలకు తోడుగా ఉండి, గిరిజనుల అభివృద్ధికి తగిన సలహాలు, సూచనాలు ఇస్తుండాలని వారు కోరారు. మండల వివిధ శాఖల అధికారులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఎంపీడీవో కుటుంబీకుల సమక్షంలో ఎంపీడీవో దంపతులకు ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, పంచాయతీరాజ్ గ్రామీణ నీటి వరదల శాఖ అధికారులు మహేష్, విజయ్, ఎంజిఎన్ఆర్ఈజీ శాఖ ఏపీఓ సంఘం నాయుడు ఈసీ, వైసిపి మండల సీనియర్ నాయకులు సింహాచలం, కృష్ణారావు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**పాడేరు,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్.రసూల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పరిశోధనల ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు. కెమిస్ట్రీ లెక్చరర్ డా.డి.గణేష్ మాట్లాడుతూ 1928లో భారత గొప్ప శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ కనుగొన్న "రామన్ ప్రభావం" కు గుర్తుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటా మన్నారు.జువాలజీ లెక్చరర్ దామోదరరావు శాస్త్రసాంకేతిక రంగాల్లో నూతన పోకడలను వివరించారు. వృక్షశాస్త్ర లెక్చరర్ డాక్టర్ జానకీరావు దేశంలో జరుగుతున్న పరిశోధనలను వివరించారు. ఈ సందర్భంగా క్విజ్, డిబేట్, పోస్టర్ తయారీ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వైస్ ప్రిన్సిపాల్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

## హోసన్నా హైస్కూల్‌లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

**అడ్డతీగల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామంలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని వేటమామిడి గ్రామంలోని హోసన్నా హైస్కూల్‌లో శనివారం సైన్స్ ఎక్స్పోను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచన, విశ్లేషణా సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం సమగ్రంగా రూపొందించింది. ఈ ఎక్స్పోలో 50కు పైగా విజ్ఞాన నమూనాలను విద్యార్థులు స్వయంగా సిద్ధం చేసి ప్రదర్శించారు. పునరుత్పాదక శక్తి వనరులు, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, స్మార్ట్ వ్యవసాయం, ఆరోగ్య సాంకేతికత, రోబోటిక్స్ వంటి విభిన్న అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. పుస్తక జ్ఞానాన్ని ప్రాయోగిక రూపంలో చూపించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ డేనియల్ సందీప్, కరస్పాండెంట్ బి. కృపారావు, ప్రిన్సిపాల్ ధన సందీప్, అకడమిక్ డైరెక్టర్ మృదుహాసిని హాజరై విద్యార్థులను అభినందించారు.

## కిడ్నీ వ్యాధుల పట్ల ఆందోళన వద్దు

- ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే శిరీషాదేవి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కిడ్నీ వ్యాధి పట్ల అపోహలు, ఆందోళన చెందవద్దని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ఉర్లాకులపాడు గ్రామస్తులకు సూచించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. శనివారం ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావుతో కలిసి ఆమె పర్యటించారు. గత రెండు సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో మరణించిన కోసూరి బుల్లమ్మ (64) కోసూరి చిన్నబ్బాయి (58) పి. సత్యనారాయణ (27) కే.రమణ (48) కే.లక్ష్మణస్వామి (50) కే.రాంబాబు చనిపోయినట్లు డాక్టర్ పావని తెలిపారు. ప్రజల సమక్షంలో ఆర్ డబ్ల్యూ.ఎస్ ఏఇ సీతారాం నాయక్ నీటిలో లోపం లేదని చెప్పారు. కిడ్నీ సమస్యకు ప్రైవేటు వైద్యులు వద్ద నొప్పులకు మందులు వాడటం, బీపీ షుగర్ కు మందులు సకాలంలో వాడకపోవడం, మద్యం వల్ల అన్ని సమస్యలు వస్తున్నట్లు డా.పావని వివరించారు. మద్య నియంత్రణ చేయాలని జడ్డంగి ఎస్సై చినబాబుకు ఎమ్మెల్యే సూచించారు. సురక్షిత త్రాగునీటి పథకం కావాలని కోరగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో సర్పంచ్ తొంటా ఆది రాజు ఏ. యం. సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ,ఏ. యం. సి డైరెక్టర్ గట్టి మాణిక్యం, గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర రావు, కె.వీరబాబు,చెక్క పండు, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, సాగిన చిన్నమ్ములు, కోసూరి బుచ్చి చిన్నాలమ్మ, అనుదీప్, మాకిరెడ్డి లోవరాజు, ముర్ల వీరబాబు, నమ్మి అప్పారావు, సి. హెచ్.కాసు లమ్మ, జిల్లా వైద్యాధికారిణి డా.సరిత, ఎంపిడిఒ లోకుల యాదగిరీశ్వర రావు పాల్గొన్నారు.

## హెచ్‌పివి వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన భారత ప్రధాని మోడీ

- అల్లురిజిల్లా నుండి వర్చువల్ ద్వారా విసిలో పాల్గొన్న డిఎంహెచ్‌ఓ డా. కృష్ణమూర్తి నాయక్

**పాడేరు,ఫిబ్రవరి28, ప్రభాతవార్త**



రాజస్థాన్ అజ్మీర్, (వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా)భారత ప్రభుత్వం మహిళా ఆరోగ్య సంరక్షణలో మరో కీలక అడుగు వేయబోతోందని, ప్రాణాంతకమైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్ పివి వ్యాక్సినేషన్ టీకాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ నుండి శనివారం ఉదయం 11.30 గంటలకు ప్రారంభించారు. దేశంలోని కౌమార దశలో ఉన్న బాలికలకు (914 ఏళ్లు) ఉచితంగా హెచ్ పి వి టీకాలు అందించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పును తగ్గించడం జరుగుతుంది వివరించారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులోకి రానుందని ప్రధాని మోదీ అజ్మీర్ వేదికగా దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆరోగ్య మంత్రులు, లబ్ధిదారులతో వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, ఈ బృహత్తర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిచారు. . అల్లూరు జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్, ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ నర్సింగ్ రావు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది పాడేరు జిల్లా ప్రధాన కార్యాలయం నుండి వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాల బాలికలకు విధిగా వ్యాక్సినేషన్ చేయాలని కోరారు.

## హాస్పిటల్‌కు వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన సర్పంచ్ పాంగి

**పాడేరు,ఫిబ్రవరి28, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా ముంచంగిపుట్ మండలం దారెల పంచాయితీ మాలిపుట్ గ్రామానికి చెందిన వంతాల శ్రీదేవి చికిల్ సెల్ పేషెంట్ అనారోగ్య దృశ్య పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని విషయం తెలుసుకొని పంచాయతీలో పెన్షన్ పంపిణీ అనంతరం జిల్లా ఆసుపత్రికి చేరుకొని పంతాల శ్రీదేవి కి సర్పంచ్ పాండురంగస్వామి 10,000 రూపాయలు పెన్షన్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి కోసం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పెన్షన్ విధానం పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమాన్ని పూర్తిగా ప్రజలకు అందించడమే కాకుండా ఒక ఇంటికి పెద్ద కొడుకుగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కూటమి ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ వల్ల పేదవారు ఆనందంగా ఉంటున్నారు అని అన్నారు. కార్యక్రమంలో మహిళాపోలీస్ వరలక్ష్మి పాల్గొన్నారు.

## పులి ప్రాణాలకు ముప్పు.. ప్రాణభయంతో గిరిజనులు

- ఆదివాసి గ్రామాలలో ఘర్షణ వాతావరణం.. మూడు రోజుల్లో మూడు ఆవుల్ని చంపి తిన్న పెద్దపులి

**రంపచోడవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**





పెద్దపులి ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. ఆదివాసి గ్రామాలలో రాత్రి అయితే ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని కాలం గడుపుతున్నారు. వరుసగా పశువులను చంపి కడుపు నింపుకొంటున్న పులికి ఆదివాసీలకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రాణ భయంతో పులిని అంతం చేసే అవకాశం ఉందని ప్రజలనుకుంటున్నారు. పులి దాడి చేస్తే తమ పరిస్థితి ఏటని ఆదివాసీలు అధికారులను నిలదీస్తున్నారు. ప్రస్తుతం ప్రస్తుతం రంపచోడవరం పరిసర గ్రామాలలో పెద్దపులి టెన్షన్ పత్తాక స్థాయిలో నెలకొని ఉంది. పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పాపికొండలు అటవీ ప్రాంతంలో విడిచిపెట్టిన పెద్దపులి జనావాసాల వైపు వచ్చి పశువులపై వరుస దాడులు చేస్తుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. గత మూడు రోజులుగా రంపచోడవరం మండలం మర్రివాడ పంచాయతీలో పెద్ద కొండ ప్రాంతంలో రెండు ఆవులపై దాడి చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం రాత్రి బందపల్లి పంచాయతీ తాళ్లపాలెం గ్రామ శివారులో ఆవు దూడను చంపేసి సగం తినేసి వెళ్లిపోయింది. తెల్లవారుజామున మిగతా సగం పూర్తిగా తినేసింది. అదే ప్రాంతంలో పులి సంచరించడంతో ఆ గ్రామ ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. చీకటి పడితే ఇంట్లో నుండి బయటకు రావడానికి భయపడే పరిస్థితి ఏర్పడిందని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో జీవించే మాకు కనీసం ఇంటిలో నుండి బయటకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అధికారులపై గిరిజనులు తీవ్ర అసంతృప్తి చెందుతున్నారు. పులి ఎప్పుడు ఎటునుండి వస్తుందో ఎవరి పై దాడి చేస్తుందో అని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బ్రతుకుతున్నామని ఆవేదన చెందుతున్నారు. గ్రామాలకు సమీపంలోనే పులి సంచరిస్తూ ఆవులను తినేస్తూ ఉండటం గిరిజనులను కలవరపరుస్తోంది. తెల్లవారితే అడవికి వెళ్లి కట్టెలు తెచ్చుకోవటం అటవీ ఉత్పత్తులు సేకరించి అమ్ముకోవడం ఆదివాసుల జీవన విధానం గా ఉంది. అలాగే జీడి మామిడి తోటలోకి వెళ్లి పొలం పనులు చేసుకునే సీజన్ కావడంతో ఆదివాసీలు ఇళ్ల వద్ద కంటే తోటలలోనూ అడవిలోనూ ఎక్కువ సమయం జీవిస్తుంటారు. ఇప్పుడు పెద్దపులి సంచరిస్తూ ఉండటం వారికి ప్రాణ సంకటంగా మారింది. గతంలో ఈ ప్రాంతంలో చిరుత పులులు పెద్ద పులులు ఎక్కువగానే ఉండేవి. అడవులు అంతరించిపోవడంతో పులుల సంఖ్య కూడా ఇక్కడ గణనీయంగా తగ్గిపోయింది. ఈ ప్రాంతానికి సంబంధంలేని పులిని తీసుకొచ్చి ఇక్కడ వదలడంతో దానికి ఎటు పోవాలో తెలియక తిరిగి ఆహార అన్వేషణకై గ్రామాల బాట పట్టింది. దీంతో ఆదివాసి గ్రామాలలో అలజడి నెలకొని ఉంది. అటవీ అధికారులు తక్షణము ఏదో ఒక చర్య తీసుకోకపోతే పులి ప్రాణాలకు ముప్పు పంచి ఉంది. ఆదివాసీల సైతం పులి ఎప్పుడు ఎటువైపు నుంచి దాడి చేస్తుందని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.

## ప్రతి మహిళ చదువులో రాణించాలి. చింతూరు ఏఎస్పీ హేమంత్

**చింతూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



ప్రతి ఒక మహిళ అక్షరాస్యత కలిగి ఉండాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని,అప్పుడే నిజమైన సాధికారత సాధించి నట్టు అవుతుంది అని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ అన్నారు. ఈనెల 28 నుండి మార్చి 8 వరకు అంతర్జాతీయ మహిళాసాధికారితా వారోత్స వాలు సందర్భంగా చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఏఎస్పీ చేతుల మీదుగా భాస్కరా విద్యానికేతన్ విద్యార్థుల సైకిల్ ర్యాలీని అయన జండా ఊపి ప్రారంభించారు. సెంటర్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులచే మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా చింతూరు కూడలిలో ఏఎస్పీ అంతర్జాతీయ మహిళా వారోత్సవాల గురించి ప్రసంగించారు. ప్రతి మహిళ చదువుకున్నప్పుడే నిజమైన సాధికారత ఏర్పడుతుందన్నారు. ప్రతి గ్రామం నుండి దేశం వరకు మహిళాలు అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో చింతూరు ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది,భాస్కర విద్యానికేతన్, ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సామాజిక పెన్షన్లతో ఆర్థిక భరోసా

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)**



సామాజిక పెన్షన్లతో నిరుపేదలకు, అవ్వ తాతలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్ అన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వృద్ధులకు పింఛన్లను పంపిణీ చేశారు.ఒక రోజుకి ముందే సామాజిక పెన్షన్ల పంపిణీతో పేదలకు అండ అని ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయి అన్నారు, జోలాపూట్ పంచాయతీ బొంద్రుగూడ గ్రామంలో, పనసపుట్ పంచాయతీ కడుతుల గ్రామంలో, ఏనుగురాయి పంచాయతీ వనుగుపుట్ గ్రామంలో, చోటముఖిపుట్ గ్రామంలో పింఛన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు ఎం చిన్ని, బి రామారావు, వార్డ్ నెంబర్ కె బలరాం, బూత్ ఇంచార్జ్ కె దయాతరీ పాల్గొన్నారు.

## ఈవీఎం గోడంను తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పాడేరుఫిబ్రవరి28 ప్రభాతవార్త:**



నెలవరి తినిఖీ లో భాగంగా స్థానిక డిగ్రీ కళాశాల రూమ్స్ లో భద్రపరిచి ఉన్న ఈవీఎం ను వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ అధికారులు లతో కలిసి ఈవీఎం గోడం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్. ఈవీఎం గోడం కు వేసిన సీలను, పరిసర ప్రాంతాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపిస్తూ భద్రపరిచి ఉన్న ఈవీఎంలకు సంబంధించి అధికారులకు, భద్రతా సిబ్బందికి సూచనలు చేస్తూ, ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ తనిఖీ లో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, టిడిపి, బిజెపి, వైఎస్ఆర్ సిపి ప్రజా ప్రతినిధి, పాడేరు మండల్ తాసిల్దార్, ఎలక్షన్ తహసిల్దార్, ఇతర రెవెన్యూఅధికారులు, ఎలక్షన్ సూపరిండెండెంట్ లక్ష్మణరావు, ఎలక్షన్ సెల్ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారున్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించటానికే సైన్స్ దినోత్సవం

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**



పాఠశాలల్లోని విద్యార్థుల్లో తార్కిక ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించటానికే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలని, చింతరేవుపల్లి హెచ్‌యం కె.రాము అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని, చింతరేగుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ సైన్స్ ప్రదర్శనలు, పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేసి, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాము మాట్లాడారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని పిలుపు నిచ్చారు. వెంకటరామన్ మేధావులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాజరాజేశ్వరి, డి శృతి, కె.నాగిరెడ్డి, టి.ప్రసాద్, కె .అరుణ్ కుమార్, ఎం.బి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంపీడీఓగా విశ్వనాథ్

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 28: (ప్రభాతవార్త)**



డుంబ్రిగుడ మండల పరిషత్తు ఇన్చార్జి ఎంపీడీఓగా విశ్వనాథ్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడి ఎంపీడీఓగా పని చేసిన ప్రేమసాగర్ పదవి విరమణ చేశారు. మండల పరిషత్తు కార్యాలయంలోనే పరిపాలన విభాగ అధికారి(ఏవో)గా విధులు పడుతున్న ఆయనకు ఇన్చార్జి ఎంపీడీఓగా సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడ్డారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజనుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మార్చి 4న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అరకు పర్యటన

- వైఎస్ జగన్ పర్యటన విజయవంతం చేయండి
  నాయకులకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి గుడివాడ అమర్
- పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు,ఫిబ్రవరి28, ప్రభాతవార్త**



ఈ నెల (మార్చి) 4వ తేదీన అరకులో జరిగే వివాహానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అరకువ్యాలీలో స్తానిక ఎమ్మెల్యే రేగం మత్యలింగం కుమారుడు వివాహానికి హాజరుకానున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షులు,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాసవిశ్వేశ్వర రాజు పేర్కొన్నారు.కావునా పాడేరు అరకు నియోజకవర్గాల నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి పర్యటనను విజయవంతం చెయాలని మాజీ మంత్రి అమర్నాథ్ పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పిలుపు నిచ్చారు. శనివారం పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన జరిగిన ఐదు మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్ నాథ్ హాజరయ్యారు. అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం కుమారుడు వివాహానికి మాజీ సిఎం జగన్ రానున్నారని కావునా పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలకడానికి అరకు వ్యాలీ తరలి రావాలని మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో అరకు పార్లిమెంట్ సభ్యురాలు డా" గుమ్మ తనూజ రాణి,అరకు పార్లిమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బాలరాజు,పాడేరు మాజీ శాసన సభ్యురాలు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, పాడేరు, అరకు నియోజకవర్గాల పరిశీలకులు. ఏడువాక సత్యారావు, గాజువాక మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, వివిధ మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు హాజరయ్యారు.

## పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణం వేగవంతం చేసి పూర్తిచేయాలి

- సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావు డిమాండ్:

**పాడేరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా పాడేరులోని ప్రభుత్వ మెడికల్ కాలేజీని సి.పి.ఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వి. శ్రీనివాస్ రావు సందర్శించారు. కాలేజీ నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన ఆయన, నిర్మాణం అతి నెమ్మదిగా సాగుతున్నందున వెంటనే పూర్తి చేసి విద్యార్థులు, రోగులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సందర్శన సందర్భంగా కామ్రేడ్ వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,"పాడేరు మెడికల్ కాలేజీ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చారిత్రక మైలురాయని, ఇటిని సాధించడానికి ఆదివాసీలు నాడు ఎంతో పోరాటం చేసారని, రూ.500 కోట్లతో 35 ఎకరాల్లో నిర్మింస్తున్న ఈ కాలేజీలో గిరిజనులకు ఉన్నత వైద్య విద్య, అధునాతన వైద్య సేవలు అందించాలని లక్ష్యం. కానీ నిర్మాణం 70 శాతం మాత్రమే పూర్తయింది. హాస్టళ్లు, ల్యాబులు, లైబ్రరీ, అధ్యాపకుల క్వార్టర్లు, ఆసుపత్రి సౌకర్యాలు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో 202425లో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) కేవలం 50 ఎంబిబిఎస్ సీట్లు మాత్రమే అనుమతించింది. 2026-27కి 100 సీట్లు ప్రకటించినా, పూర్తి సౌకర్యాలు లేకుండా ఇది కేవలం కాగితాల మీద మాత్రమే మిగిలిపోతుంది" అని వివరించారు. ఎంబిబిఎస్ సీట్లను 150కి పెంచి, అన్ని సౌకర్యాలు (హాస్టళ్లు, ల్యాబులు, లైబ్రరీ, స్టాఫ్ క్వార్టర్లు) సిద్ధం చేయాలి.గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్లు, ఉచిత విద్య, ఉచిత వైద్యం హామీ ఇవ్వాలి.కాలేజీ అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.కాలేజీ అభివృద్ధి, రక్షణ కోసం సి.పి.ఐ(ఎం) పార్టీ తరపున తీవ్రమైన ఉద్యమం నిర్వహిస్తాం అన్నారు. ఈ సందర్శనలో సి.పి.ఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకానదం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. సురేంద్ర, జిల్లా పార్టీ కార్యదర్శి పి. అప్పల నరస, రామారావు, బాలదేవ్, వరాహలాబాబు నాయకులు, స్థానిక గిరిజన నాయకులు, పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## చౌక్ రోడ్డు కాలువల్లో మట్టి పేరుకుపోయింది

**కాలువలపై ఉన్న సిమెంట్ పలకలు తీసివేయాలి.. షాపు యజమానులు సహకరించాలి.. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



శ్రీకాకుళం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

చౌక్ రోడ్డు కాలువల్లో మట్టి పెద్ద ఎత్తున పేరుకు పోయిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. పట్టణంలో గల కాలువలను ఆయన శాసన సభ్యులు గొండు శంకర్‌తో కలసి చౌక్ బజార్‌లోని కాలువలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలపై ఉన్న సిమెంట్ పలకలు తీసివేయాలన్నారు. షాపు యజమానులు సహకరించాలన్నారు. కాలువలు అన్నింటిని శాసన సభ్యులతో పరిశీలించారు. చౌక్ బజారుకు ఆనుకొని ఉన్న వీధులను పరిశీలించారు. రోడ్లపై పళ్ళు, కూరగాయలు, తదితరమైనవి విక్రయిస్తున్న వారు రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ గత 15, 20 సంవత్సరాలుగా ఏటువంటి మరమ్మత్తులు, డ్రైనులు కట్టడం, టాప్‌లు మార్చలేదన్నారు. ఆనాడు కృష్ణ పార్క్ వద్ద డ్రైన్ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే డ్రైన్ కట్టడం జరిగిందని, ఈ రోజు వరకు ఆ డ్రైన్‌ను ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఆ డ్రైన్ కూడా నేడు కట్టడం జరిగిందన్నారు. ఓ పక్క జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ పారిశుద్ధ్యం, కాలువలపై పెద్ద ఎత్తున స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామన్నారు. మన నగరాన్ని సుందరంగా ఉంచేందుకు ప్రజలకు కూడా స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి చెత్త ఎత్తుకెళ్లేవారు ఎవరైనా రాకపోయినా మీరు మున్సిపల్ కమిషనర్‌కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. మీ ప్రాంతంలో ఎటువంటి డ్రైనేజీ, రోడ్లు ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కమిషనర్‌కు నేరుగా ఫోన్ చేయవచ్చునన్నారు. దాదాపుగా 200 పనులు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ 20, 30 శాతం పనులు మాత్రం చేయగలిగామన్నారు. మరో 70శాతం పనులు రానున్న రోజుల్లో చేయగలుగుతామన్నారు. మొన్న మున్సిపల్ శాఖ మంత్రి జిల్లా పర్యటనలో భాగంగా అర్బన్ ఆథారిటీ నుండి 12 కోట్ల రూపాయలు జిల్లాకు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ పర్యటనలో జీవిఎంసి అధికారి రాము, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఘనంగా నూతన పింఛన్ల పంపిణీ

కొత్తూరు, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన కొత్తూరులో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం అత్యంత ఉత్సాహంగా జరిగింది. లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బుద్దల క్రెమ్మ, కంట పగడాలమ్మ, దూడు ఆరుద్రమ్మ, శోంట్యాన నేలవేణి తదితరులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక భరోసా తమ కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని లబ్ధిదారులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తులసీ వరప్రసాదరావుతో పాటు ప్రముఖ ఏ1 కాంట్రాక్టర్ పొగిరి అర్జున, చల్ల ధర్మారావు, లోతుగెడ్డ వెంకటరమణ, లోతుగెడ్డ ఆంజనేయులు, వడమ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వీరందరూ కలిసి లబ్ధిదారులకు పింఛన్ కార్డులను అందజేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## మాతృమూర్తి యువజన సంఘం అధ్యక్షునిగా సురేష్

కవిటి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



మాతృమూర్తి యువజన సంఘం అధ్యక్షునిగా అంగ సురేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. మండలం కుసుంపురం గ్రామంలో ఉన్న మాతృమూర్తి యువజన సేవా సంఘం అధ్యక్షునిగా అంగ సురేష్, ఉపాధ్యక్షునిగా కీలు లోహిదాసు కార్యదర్శిగా ఆశిష్ కుమార్, సహకార దర్శిగా దుమ్ము నేలయ్య కోశాధికారిగా మోహన్ డోలాయి, సలహాదారుడుగా ప్రదీప్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఎన్నికలకు గౌరవ అధ్యక్షులుగా ఆనంగి మాధవరావు శ్యామల ప్రసాదరావులు ఉండి ఎన్నికలను ఏకగ్రీవంగా జరిపించారు వీరంతా మాట్లాడుతూ మాతృమూర్తి యువజన సేవా సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి యువజన సంఘానికి పేరు ప్రఖ్యాతలు తెస్తామని తెలిపారు.

## సేంద్రీయ పంటలకు అధిక డిమాండ్ :ఏడిఏ భవాని శంకర్

కవిటి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



సేంద్రీయ పద్ధతిలో పండించిన పంటలకు అధిక డిమాండ్‌తో పాటు ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని వ్యవసాయ శాఖ ఏడిఏ భవాని శంకరరావు తెలిపారు. ఈ మేరకు శనివారం జగతి పంచాయతీ బట్టవానిపాలెం, జగతి గ్రామాల్లో గల రాగి పంటను పరిశీలించారు. అలానే జాగ్రత్తగా ద్రవ జీవామృతాన్ని పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల పంపిణీ చేసిన సైకిల్ లీడర్ కలిపి యంత్రాలను వినియోగిస్తున్న బట్టి వారిని పాలెం రైతులను అభినందించారు. అనంతరం పిఎసిఎస్ కవిటి ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా గోడౌన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రబీలో వివిధ పంటలకు అవసరమైన యూరియాని అవసరమైన మోతాదులో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈయనతో పాటు ఏవో శ్రీదేవి, సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## పాతపట్నానికి క్రీడా కళ

**ఫలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషి ..పాతపట్నానికి ఇండోర్ స్టేడియం మంజూరు**



పాతపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నియోజకవర్గ యువత కల నెరవేరబోతోంది. క్రీడాకారుల కు మెరుగైన వసతులు కల్పించాలనే పట్టుదలతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) చేసిన కృషి ఫలించింది. పాతపట్నం మండలం సీది గ్రామంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మోక్షం లభించింది. ఎమ్మెల్యే ఎంజీఆర్ విన్నపం మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ చూపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల నుండి రూ. 2,41,79,813 అంచనా వ్యయంతో ఈ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. నియోజకవర్గ అభివృద్ధిలో ఇదొక కీలక మైలురాయిగా నిలవనుంది. గ్రామీణ యువతకు జాతీయ స్థాయి క్రీడా ప్రమాణాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో పాతపట్నం యువతకు మెరుగైన క్రీడా మౌలిక సదుపాయాలు అందించాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సాధించామని ఎమ్మెల్యే గోవిందరావు పేర్కొన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ స్టేడియం అందుబాటులోకి వస్తే యువతకు ఆధునిక శిక్షణా సదుపాయాలు లభిస్తాయని, ముఖ్యంగా నారీ శక్తి - క్రీడా శక్తి నినాదంతో మహిళా క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం అందనుందని ఎమ్మెల్యే తెలిపారు. పాతపట్నం నుండి జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగడానికి ఇది గొప్ప వేదిక కానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దర్జాలేని దర్జీ బతుకులు : టైలర్స్ యూనియన్ అధ్యక్షులు కొంచాడ ప్రభాకరరావు

**పాతపట్నంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు..టైలర్లకు పెన్షన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి**

పాతపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



స్థానిక ఆల్ ఆంధ్రా రోడ్డు జంక్షన్ వద్ద శనివారం టైలర్స్ డే (కుట్టు కళాకారుల దినోత్సవం) వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాతపట్నం పట్టణ టైలర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ప్రభాకరరావు టైలర్ల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టపడి సమాజానికి అందాన్నిచ్చే టైలర్ల జీవితాల్లో చీకట్లు నిండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దర్జీలు వారి జీవితంలో దర్జాగా లేరని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం టైలర్ల కష్టాలను గుర్తించాలని ఆయన కోరారు. వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న టైలర్లకు ప్రత్యేక పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆదుకునేందుకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. టైలర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ సభ్యులు నల్ల నాగేశ్వరరావు, భద్రయ్య, బోడ నందేస్, కట్టా మోహన్, అలంకార్ టైలర్, క్లాసిక్ టైలర్, యువర్ టైలర్, డీసెంట్ టైలర్, టైలర్ గురుమూర్తి, ఫ్రెండ్స్ టైలర్, విశ్వనాథం మరియు తదితర టైలర్లు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు

పాతపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



స్థానిక పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రత్నకుమారి అధ్యక్షతన జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలను శని వారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూల మాలలు అలంకరించి జ్యోతి ప్రజ్వలన గావించి సైన్స్ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలలో విద్యార్థులచే నిర్వహించబడిన వైజ్ఞానిక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్‌తో పాటు వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్నకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాటా డుతూ 2026వ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క అధికారిక ఇతివృత్తాన్ని, విజ్ఞాన శాస్త్రంలో మహిళలు వికసిత్ భారత్‌ను ఉత్ప్రేరపరచడం వంటి అంశాలను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావు మాట్లాడుతూ ఆధునిక సమాజానికి సైన్స్ వెన్నెముక అని జాతీయ సైన్స్ దినోత్సవం గుర్తుచేస్తుందన్నారు. స్వచ్ఛమైన నీటి నుండి అంతరిక్ష పరిశోధనల వరకు, సైన్స్ జీవితాలను మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు చిన్న బాబు, అప్పలరాజు, సురేష్, దేవి, రాములు, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డీజీ పురం పాఠశాలలో సైన్స్ దినోత్సవం వేడుకలు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు రోణంకి అన్నాజీ, జామి శ్రీనివాసరావు, బసవల శ్రీనివాసరావు, పూన్న సూర్య ప్రకాష్ ఆధ్వర్యములో జరిగిన ఈ వేడుకలలో సి.వి.రామన్ సైన్సుకి చేసిన సేవలకు గాను విద్యార్థులు ఆయన పేరు అక్షరాకృతిలో కూర్చుని అతని పట్ల తమ మక్కువను చాటుకున్నారు. మొదట పాఠశాలలోని జాతీయ నాయకుల విగ్రహాలుకు, సి.వి.రామన్ చిత్రపటానికి పుష్పమాలాలంకృతులను ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న చేశారు. తరువాత అన్నితరగతుల విద్యార్థులు చేసిన ప్రాజెక్టుల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులలో బిందు సేద్యం, స్మోక్ ఎలర్ట్, హైడ్రాలిక్ క్రేన్, వర్షపునీరు సంరక్షణ, పవనవిద్యుత్, జలచక్రము, చంద్రయాన్ 3, అగ్నిపర్వతము నమూనా, పౌష్టిక ఆహారము, విండ్ మిల్, సైన్సు రంగ వల్లికలు వంటి 26 సైన్సు వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. విద్యార్థులు వాటిని ఆసక్తితో తిలకించారు. ఈ ప్రదర్శన ఉదయము 930 నుండి 200 గంటల వరకు కొన సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగన్న, జే.శ్రీనివాసరావు, మిగతా సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ సైన్స్‌డే ను రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్టును ఫిబ్రవరి 28న కనిపెట్టారని దానికి గుర్తుగా ప్రతీ ఏడాది అదే రోజు సైన్స్ డే నిర్వహిస్తున్నామని వివరించారు. "సి.వి. రామన్" చిత్రాన్ని రంగవల్లిగా వేయడము ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచనలలోను మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు, ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయు లు తమ కళ్ళద్దాలు ఏవిధంగా శుభ్ర పరుచుకోవాలో తెలిపే స్టాల్ ఏర్పాటు చేసి అందరి కళ్ళద్దాలు శుభ్రపరిచారు. అలాగే మండలంలోని కొల్లిపాడు ఉన్నత పాఠశాలలో కూడా జాతీయ సైన్స్ దినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మెట్ట రామారావు, సైన్స్ ఉపాధ్యాయులు పిలక ధనుంజయరావు,కె సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, శారదాంబ, శ్రీధర్, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్పు లక్ష్మణమూర్తి, బడే నారాయణరావు, మార్కండేయులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం



సంతకవిటి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడుల ఆదేశాలతో సంతకవిటి మండలం అక్కరాపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన వావిలపల్లి తవిటినాయడు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన కారణంగా అతని భార్యకు స్పౌజ్ పెన్షన్ కింద వావిలపల్లి అచ్చంకు 4000 రూపాయలు పింఛన్ సంతకవిటి మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్ అందించారు. సంతకవిటి మండల ఐటీడీపీ అధ్యక్షులు కరగాన రామారావు, తూలుగు వెంకినాయుడు, నీటి సంఘం అధ్యక్షులు వావిలపల్లి సింహాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, కొల్ల అప్పలనాయుడులకు వావిలపల్లి అచ్చం కృతజ్ఞతలు తెలిపారు.

## ముందు రోజు పింఛన్ల పంపిణీతో లబ్ధిదారుల్లో ఆనందం

**మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత**

ఆమదాలవలస, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



ముందు రోజు పింఛన్ల పంపిణీతో లబ్ధిదారులకు ఆనందం కలుగుతుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో 13వ వార్డులో పింఛన్లను శనివారం ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతినెల లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందించడంతో వారి ఇళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, అర్హులైన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి గడప వద్దకే అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :

రబీలో రైతులు సాగుచేస్తున్న వేరుశనగ పంటలో యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయశాఖ టెక్కలి ఏడీఏ కె.జగన్మోహన్‌రావు తెలిపారు. ఆయన శనివారం మండలంలోగల లఖందిడ్డి గ్రామంలో వేరుశనగ సాగు పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశెనగ పంటకు రెండవ గొప్పు పెట్టేముందు ఒక ఎకరాకి 200 కేజీల జిప్సం జల్లుకోవాలని, దీంతో అధిక దిగుబడి సాధించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, నీటి సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## పింఛన్లతో ఆర్థికాభివృద్ధి : టిడిపి మాజీ అధికార ప్రతినిధి గుడివాడ

వీరఘట్టం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రతి నెల అందజేసే పింఛన్లతో ఆర్థికాభివృద్ధితో ఎదగవచ్చని, ప్రజలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతా యని సీనియర్ టిడిపి నాయకులు, మాజీ అధికార ప్రతినిధి, మాజీ బీసీ సెల్ కన్వీనర్ గుడివాడ కూర్మి నాయుడు (మహేష్) అన్నారు. శనివారం మండలంలోని ఆయన సొంత గ్రామమైన విక్రమపురంలో పింఛన్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ పెన్షన్లు అవసరాలతో పాటు, ఇతర ఖర్చులకు కూడా వెసులుబాటు అవుతుందని ఆయన అన్నారు. ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఈ పెన్షన్లు బాసటగా నిలుస్తాయని ఆయన గుర్తు చేశారు. ప్రతినెల ఈ పింఛన్లు ప్రభుత్వ అధికారుల జీతాల కంటే ముందుగానే లబ్ధిదారులకు నేరుగా ఈ పెన్షన్లు ప్రభుత్వం అందించటం ఎంతో గొప్పతనం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులకు, వితంతువులకు, వికలాంగుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రెచ్చిపోతే తాటతీస్తాం...

**హుస్సేన్‌పురంలో పోలీసుల కార్డన్ సెర్చ్ ఆపరేషన్..డ్రోన్ పహారాలో గ్రామంలో నిఘా ..600 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం ..11 బైక్‌లు స్వాధీనం**

వీరఘట్టం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఎవరైనా, ఎంతటి వారైనా రెచ్చిపోతే తాటతీస్తామని పోలీసులు హెచ్చరించారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవరెడ్డి ఆదేశాల మేరకు వీరఘట్టం మండలంలోని హుస్సేన్‌పురం గ్రామంలో శనివారం వేకువ జామున పోలీసులు విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా ఆకస్మిక సోదాలు నిర్వహించారు. నేర నియంత్రణ, గంజాయి, నాటు సారా, మద్యం అక్రమ రవాణా, నిల్వలను గుర్తించేందుకు, అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఈ ఆపరేషన్‌ను చేపట్టారు. గ్రామంలో అడుగడుగునా జల్లెడ పట్టి మరీ తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమ మద్యం తయారీకి ఉపయోగిస్తున్న సుమారు 600 లీటర్ల బెల్లం ఊటలను పోలీసులు గుర్తించి ధ్వంసం చేశారు. అలాగే సరైన పత్రాలు చూపలేకపోయిన 11 ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా నాటు సారాను తయారు చేసిన, విక్రయించిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై ఎల్లప్పుడూ నిఘా ఉంటుందని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు ఘాటుగా హెచ్చరించారు. చినమేరంగి, ఎల్విన్ పేట సిఐలు టి.వి తిరుపతిరావు, బి.హరి నేతృత్వంలో జరిపిన కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో వీరఘట్టం ఎస్సై షణ్ముఖరావుతో పాటు పాలకొండ, సీతంపేట, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, ఎల్విన్ పేట, కురుపాం ఎస్సైలు డి.వెంకన్న, వై అమ్మన్నరావు, ఎన్.ప్రశాంత్ కుమార్, ఫక్రుద్దీన్, బి.శివ ప్రసాద్, పి.నారాయణరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జలుమూరులో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



జలుమూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీముఖలింగం పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు, మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల స్థాయిలో అనేక పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను జలుమూరు మండల పరిషత్ ఆదర్శ పాఠశాల, మండల పరిషత్ పాఠశాల పాగోడు, మండల పరిషత్ పాఠశాల కరకవలస విద్యార్థులు బహుమతులు సాధించారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన రోజునే దేశంలో జాతీయ సైన్స్ దినోత్సవం (నేషనల్ సైన్స్‌డే) గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఇందిరా దేవి

కవిటి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



పేద విద్యార్థులకు అండగా శ్రీ చింతామణి ట్రస్ట్ హైదరాబాద్‌కు చెందిన ఇందిరా దేవి నిలుస్తున్నారు. ఇందిరా దేవి శ్రీ చింతామణి ట్రస్ట్ హైదరాబాద్ పేరుతో సంస్థను స్థాపించి గత నాలుగేళ్ల కాలంగా ఎందరో పేద విద్యార్థులకు వారి చదువు నిమిత్తం లక్షల రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న విషయం పాఠకులకు విధితమే. అందులో భాగంగా శనివారం శ్రీ చింతామణి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో 16 మంది విద్యార్థులకు మూడు లక్షల 70 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించే కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇందిరా దేవి, కుమారుడు మణికుమార్ ప్రతి ఏటా చింతామణి అమ్మవారు ఆలయ అభివృద్ధికి అలానే ఎందరో పేద విద్యార్థులకు భరోసాగా నిలుస్తున్నారని వారి సేవలు ఉద్దానం ప్రజలు మరువలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, మాజీ సర్పంచులు ఆరంగి మధు, పాండవ చంద్రశేఖర్, ఉషోదయ అధ్యక్షులు ఆరంగి కృష్ణారావు, గ్రామ పెద్దలు బెందాళం కామరాజు, పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరంగి త్రివిక్రమరావు, బెందాళం రంగారావు, పొల్లాయి సింహాచలం, పొల్లాయి దేవరాజు, మొగిలిపురి నాగేశ్వరరావు, మొగులపురి కృష్ణారావు, పొల్లాయి కృష్ణారావు, తెప్పల మోహన్ రావు, మొగలిపురి సీతారాం, ఉషోదయ కార్యదర్శి పొల్లాయి రుద్రయ్య, గిరిబాబు, గోరకల రామా రావు, ఉపాధ్యాయులు, హెచ్ఎం విశ్వనాథం, మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, జానకిరామ్‌లతో పాటు పలువురు గ్రామ పెద్దలు ఉషోదయ సంఘం అధ్యక్షులు గౌరవ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ డే ఉత్సవాలు



కంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బూరగాం ఉన్నత పాఠశాల ఆవరణలో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు అనేక ప్రయోగాలను ప్రదర్శిస్తూ సందర్శకులను ఆకట్టుకున్నారు. తాము తయారు చేసిన ప్రాజెక్టులను ఉపాధ్యాయులకు చక్కగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముప్పన సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ సముద్రం నీలిరంగులో ఎందుకుంటుంది? ఆకాశం నీలిరంగులోనే ఎందుకుంటుంది ?పగలు నక్షత్రాలు ఎందుకు కనబడవు? అసలు రామన్ ఎఫెక్ట్ అంటే ఏమిటి? వీటన్నిటికీ సమాధానం సీవీ రామన్ కనుగొన్న సిద్ధాంతాలే ప్రామాణికమని విద్యార్థులు పేర్కొన్నారు. సైన్స్ రంగంలో ఎవరు చేయలేని పరిశోధనలను అత్యంత సునాయసంగా చేధించి ప్రపంచ విని వీధుల్లో మన దేశ పతాకాన్ని రెపరెపలాడించారని ఉపాధ్యాయులు కొనియాడారు. అలాగే వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి పొందిన శాంతి పుంజం, మహనీయుడు భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం సివి రామన్ శాస్త్రవేత్త అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జడత్వ నియమాలు, పర్యావరణం వేడెక్కడం, కాంతి పరావర్తన నియమాలు, కాంతినీడలు, జలచక్రం, జీవవైవిధ్యం, కొండ ప్రాంతంలో వ్యవసాయం, నీటి శుద్ధి మొదలగు ప్రయోగాలను చేసి విద్యార్థులకు ఆకట్టుకున్నారు కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ చంద్రశేఖర్, రోజా రాణి, కె.చలపతి, ఎంవి రమణ, నిరంజన్, కాంతారావు, గణేష్ ,సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం

పాతపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



ఆడపిల్లలను గౌరవంగా పెంచాలని, వారిని ఉన్నత చదువులు చదివించి తమకాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దాలని స్థానిక పియం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠరావు అన్నారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు స్త్రీ శక్తి పైనే ఆధారపడి ఉందని, నేటి ఆడశిశువే రేపటి బాలికగా, స్త్రీమూర్తిగా మారుతుందని పేర్కొన్నారు. సృష్టికి మూలమైన ఆడశిశువును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని ఆయన కొనియాడారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ జి.అనురాధ మాట్లాడుతూ బాలికలు శారీరకంగా, మానసిక దృఢత్వంతో పెరగాలని, ధైర్యంగా ఉంటూ పూర్తి జీవితాన్ని అనుభవించాలని ఆకాంక్షించారు. ఆపద సమయాల్లో బాలికలు, మహిళలు 1098, 181, 112, 100 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించి నిస్సహాయ స్థితిలో తక్షణ సహాయం పొందాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయురాలు భార్గవి మాట్లాడుతూ ప్రతి స్త్రీ అవసరమైన వేళ ధైర్యంగా ఉండాలని, ఒకరికొకరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శాంతామణి, కృష్ణారావు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో జాతీయ సైన్స్ దినోత్సవం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఎంపీపీ ఎస్ సంతబొమ్మాళి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ లు విద్యార్థులు తయారు చేసి దాని ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ జలుమూరు చిన్నవాడు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు చాలా ఆసక్తిగా తిలకించారు. దీనికి పాఠశాల హెచ్ ఎం అంగూరి రామారావు, సనపల నరసింహమూర్తి, హరి ప్రసాద్, మయూరి, ఆనందరావు, రోజా రమణి, సిమ్మన్న, రజిని, మొదలగు ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు.

## అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం : ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి

ఆమదాలవలస, ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త)



అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఆక్కులపేట ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం అక్కులపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిందని తెలిపారు. రూ.3 వేలు ఉన్న పెన్షన్ను రూ.నాలుగు వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నారని అన్నారు. నియోజవర్గంలో అన్ని గ్రామాల్లో రహదారుల సౌకర్యం కల్పించిన ఘనత ఎమ్మెల్యే రవికుమార్‌కే సాధ్యమన్నారు. గత వైకాపా పాలనలో నియోజకవర్గంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో ప్రజలు టీడీపీకే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఒక్కరోజు ముందు పెన్షన్ ఇవ్వడంతో పేదల కళ్ళల్లో ఆనందం కలుగుతుందని లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

vsp - 11_vsp - 11.qxd 3/1/2026 12:56 AM Page 1






## 82 వార్డు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి కార్పొరేటర్ సునీత

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)**



అనకాపల్లి జీవీఎంసీ 82 వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అవార్డు కార్పొరేటర్ మందపాటి సునీత శనివారం విశాఖ జీవీఎంసీలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జోన్ 82 వ వార్డు పరిధిలో ప్రజల అవసరాల కొరకు మంజూరు అయిన పనులను ప్రారంభించాలని, దోమలు బెడదను దృష్టిలో ఉంచుకుని ఇటీవల తొలగించిన మలేరియా సిబ్బందిని తిరిగి నియమించాలని , నగర కమిషనర్ కేతన్ గార్గ్ నీ కోరారు. వార్డు పరిధిలో పరశురాం పేట స్మశాన వాటిక పనులు వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు .

## ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో 40 జాతీయ సైన్స్ దినోత్సవం

**అనకాపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)**



స్థానిక ఏ.ఎం.ఏ.ఎల్. కళాశాలలో శనివారం 40వ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సి.వి. రామన్ చిత్రపటానికి కళాశాల గవర్నింగ్ బాడీ కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ జీవిత విశేషాలను తెలియజేసి, వారు కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గురించి వివరించి, ప్రతి విద్యార్థి కూడా ఒక సి.వి. రామన్ స్థాయికి ఎదగాలని, ఆ విధమైన ఆచరణ చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. నిరంజన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రీసర్చ్ జరగాలని ఆ దిశగా విద్యార్థులు ఆలోచన చేయాలని కోరారు. కెమిస్ట్రీ ఫ్యాకల్టీ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లోను కృషి, పట్టుదల ఉన్నట్లయితే ఒక ఋషిగా ఎదగవచ్చు అని సూచన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీ కార్యక్రమాలను నిర్వహించి వాటిలో మొదటి మూడు స్థానాలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు, కళాశాల సూపర్ఇంటెండెంట్ పి. అనురాధ, టీచింగ్, నాన్ టీచింగ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బొత్స సత్యనారాయణను పరామర్శించిన వైకాపా రాష్ట్ర నేత" వీసం"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

అస్వస్థకు గురై హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి శాసనమండలి వైకాపా ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ను రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. రామకృష్ణ తోపాటు సోదరులు వీసం నానాజీ,అచ్చిరాజు, శ్రీనివాసరావు, కుమారుడు సురేష్ లు ఉన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే నక్కపల్లి మండలంలోని రామకృష్ణ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు బొత్స సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని ఆలయాల్లో పూజలు చేశారు. సందర్భంగా రామకృష్ణ స్థానిక విలేకరులకు ఫోన్లో మాట్లాడుతూ బొత్స సత్యనారాయణ ఆరోగ్యం ఆయనతో మాట్లాడానని తెలిపారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ" గొల్ల బాబురావు"

**(నక్కపల్లి రూరల్/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త)**



ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా రాజ్యసభ సభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గొల్ల బాబురావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యనమల కృష్ణుడు దర్శించుకోవడానికి రావడంతో మండల పార్టీ అధ్యక్షులు ,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో బాబురావు ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పూజా కార్యక్రమంలో నిర్వహించిన అనంతరం ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు. ఎంపీ బాబురావు తో పాటు దర్శించుకున్న వారిలో తుని మాజీ ఎంపీపీ శేషగిరి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు లోడగల చంద్రరావు, గొర్ల బాబురావు, అల్లు రమణ, ఎలమంచిలి తాతబాబు ,గొర్ల నరసింహమూర్తి ,కొప్పిశెట్టి హరిబాబు, బచ్చుల రాజు, ప్రకాష్, ఎలమంచిలి గోవిందు, పళ్ళ చిన్నబ్బాయి ,సిద్ధ బత్తుల తాత, గొర్ల నాగ అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న "తోట"

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా శనివారం ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్, రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ దర్శించుకున్నారు. గోత్రనామాలతో ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు పూజా కార్యక్రమంలో నిర్వహించి పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి స్వామివారి చిత్రపటం అందజేశారు. వారితో పాటు దర్శించుకున్న వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దగ్గుపల్లి సాయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జగత శ్రీను, పాయకరావుపేట పంచాయతీ ఉపసర్పంచ్ జగతా శ్రీను దర్శించుకున్న వారిలో ఉన్నారు. జనసేన పార్టీ నాయకులు పాము గణేశ్వరరావులు ఉన్నారు.

## పదవీ విరమణ ఉపాధ్యాయునికి సత్కారం.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త**



మండలంలోని రమణయ్యపేట ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ శనివారం పదవి విరమణ చేసిన చిరికి అచ్చిబాబు లను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కీలమైన ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలకు ప్రభుత్వపరంగా కృషి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరానికి అమలులోకి తేవాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు వున్న బకాయిలు చెల్లింపులు వేగవంతం చేయాలని, గత ప్రభుత్వం ఇచ్చిన రివర్స్ పి ఆర్ సి నష్టాన్ని భర్తీ చేసిన తరువాత కొత్త పిఆర్సి అమలు చేయాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని, పదవ తరగతి పరీక్షలకు అనారోగ్య కారణాలు తో ఉన్న వారికీ మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ పూర్తి గా రద్దుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రద్దు చేయాలని కోరుతూ 57 మెమో ప్రకారం 2004 ముందు వారికీ తక్షణమే ఓ పి ఎస్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు కు ఇన్సూరెన్స్ తో కూడిన హెల్త్ కార్డ్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డి. గోపినాథ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సి. హెచ్. పెద్ది నాయుడు, నక్కపల్లి మండల అధ్యక్షులు టి. వి. రమణ, ప్రధాన కార్యదర్శి పి. శివాజీ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు.! పంపిణీ

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



మండలం గోడిచర్ల గ్రామంలో ఇంటికి పెద్ద కొడుకులా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒక్కరోజు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తున్నారని మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ అన్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హోమ్ విపత్తుల శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నల్లల నారాయణరావు, జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షుడు నీటి సంఘం అధ్యక్షులు, గెడ్డమూరి రమణ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వారాగాంధీ,గ్రామ శాఖ టిడిపి ఉపాధ్యక్షులు మొల్లి నాగరాజు, నల్లల సుబ్బు ,కక్కల అప్పారావు, కూటమి నాయకులు ఉన్నారు.

# నారా లోకేష్ ఆధ్వర్యంలో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమకు శంకుస్థాపన











**(రాంబిల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త)**

రాంబిల్లి మండలం జెడ్. చింతువా పంచాయితీ సీతపాలెం వద్ద బ్లూ జెట్ మెగా ఔషధ తయారీ పరిశ్రమకు శనివారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు చింతకుంట మునుస్వామి రమేష్(సీఎం రమేష్), ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, రోడ్లు భవనాల శాఖ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పాల్గొన్నారు, మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర పారిశ్రామిక అభివృద్ధిలో ముఖ్యమైన మైలు రాయిగా నిలుస్తుందని, ఆధునిక ఫార్మాస్యూటికల్ తయారీలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో నిలపడుతుందని అన్నారు, పెట్టుబడిదారులను బయట వ్యక్తులుగా కాకుండా అభివృద్ధి భాగస్వాములుగా చూస్తామని, మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విశ్వసనీయత, నమ్మకం కలుగుతుందని, మాట ఇస్తే నిలబెట్టుకుంటామని పెట్టుబడిదారులు నమ్మి ముందుకు వస్తున్నారన్నారు, రాష్ట్రంలో, కేంద్రంలో బలమైన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందుకు సాగుతుందన్నారు, రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, టెక్స్ టైల్స్,ఫార్మా స్యూటికల్స్, ఐటీ అండ్ డిజిటల్ సర్వీసెస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ ఇతరత్రా 22 క్లస్టర్ లను అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు, ఈ బ్లూ జెట్ పరిశ్రమ 102.48 ఎకరాల విస్తీర్ణంలో రూ 2300 కోట్ల పెట్టుబడి తో నిర్మిస్తున్నారని, ఈ పరిశ్రమ పూర్తయితే 2000 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు, అనకాపల్లి ఎంపీ మాట్లాడుతూ నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన రాష్ట్రమని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని, మన రాష్ట్రం ఎల్లప్పుడు అతిథి దేవోభవ అనే సిద్ధాంతాన్ని నమ్ముతుందని, అనకాపల్లి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నమ్ముతూ పెట్టుబడిదారులు వస్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో బ్లూ జెట్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ అక్షయ్ అరోరా, మేనేజింగ్ డైరెక్టర్ శివెన్ అరోరా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వేణుబాబు, సహ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరేష్ షా, బ్లూ జెట్ కుటుంబ సభ్యులు, పరిశ్రమ యాజమాన్యం, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ.!

**(పాయకరావుపేట, ప్రభాతవార్త)**



పాయకరావుపేట పట్టణంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడిఅనితమ్మ ఆదేశాల మేరకు మార్చి నెలకు సంబంధించిన అన్ని రకాల పింఛన్లను ఒకరోజు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్ల విలియం కేరి చేతుల మీదుగా అందజేశారు. వీరితోపాటు ఆయా వార్డులో గుటూరు శ్రీను, లోవరాజు నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బోడపాటి శ్రీను, పాయకరావుపేట టౌన్, తెలుగుదేశం పార్టీ టౌన్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎమ్మిలి దుర్గాప్రసాద్, కుంచె ప్రసాద్ , ఎర్ర నరేష్ , పెదపాటి నూకరాజు ,బందుల కనకరాజు, బూర్తి సతీష్ ల చేతుల మీదుగా అందజేశారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఏవో "దెందుకూరి"

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా మండల పరిషత్ ఏవో ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దెందుకూరు సీతారామరాజు దర్శించుకున్నారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



మండలం లోని అమలాపురం పంచాయతీలో ఈరోజు పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పి శెట్టి వెంకటేష్ , మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు లచేతి మీద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు, సత్తిబాబు, నాగు, రావి సత్తిబాబు, శివాజి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రహదారి పనులకు శంకుస్థాపన.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలం లోని అమలాపురం శివారు పాటిమీద గ్రామం లో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకి శనివారం నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ల చైతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇంచార్జ్ ఏరిపల్లి అప్పలరాజు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొల్లి గోవింద్,ఐ టీడీపీ పాయకరావుపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఏరిపల్లి సత్తిబాబు,టీడీపీ సీనియర్ నాయకులు రావి నాగు,పాలు సత్తిబాబు, శివాజీ, ప్రసాద్, శ్రీను తదితరు నాయకులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో నూతనంగా మంజూరు అయిన వితంతు పింఛన్లను శనివారం కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కుర్ర అర్జియ్య, టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మల లక్ష్మణ రావు, కీర్తి గోవింద రావు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, వంగలపూడి రమణ, కుర్ర ప్రసాద్, ఆవాల గోవిందు, గంధ్ర కత్తెర నాగేంద్ర,, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అబ్బురపరచిన సైన్స్ సంబరాలు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**





మండలంలోని పెదబోదుగల్లం హైస్కూల్లో శనివారం ఉదయం హెచ్.ఎమ్ ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వి.పద్మావతి,కొండా రమేష్ బాబు జాతీయసైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు సృజనాత్మకంగా తయారుచేసిన వివిధ సైన్సు నమూనాలు పలువురుని ఆకట్టుకున్నాయి.హెచ్.ఎమ్ జయశ్రీ మాట్లాడుతూ నేటి విద్యార్థుల రేపటి పౌరులని నిత్యజీవితంలో సైన్స్ ఒక భాగము కావున కేవలం పరీక్షల దృష్టితోనే కాకుండా నిజ జీవితంలో సమన్వయించుకుని వివిధ నూతన ఆవిష్కరణలు రూపొందించే దిశగా విద్యార్థులు ఆలోచనలు చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే సైన్స్ నేర్చుకోవడానికి ఉండవలసిన ప్రధాన లక్షణాలను ప్రశ్నించే తత్వం పరిశీలనాత్మక దృష్టి ఆలోచన అలవర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రవేత్త కాగలిగే ఆలోచనలు చేయాలని ఆమె పేర్కొన్నారు.అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు వి.పద్మావతి, రమేష్ బాబు ఏర్పాటుచేసిన వివిధ సైన్స్ ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎన్.వి.ఎస్.ఆచార్యులు,ఫాల్గుణ రావు, రమేష్ బాబు,వి.పద్మావతి ,దవరశింగినాగేశ్వరరావు,అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి హైస్కూల్ సందర్శించిన మండల ప్రత్యేక అధికారి "విజయ"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండల కేంద్రంలో ఉన్న బాలురు,బాలికల ఉన్నతపాఠశాలలను మండల పరిషత్ ప్రత్యేక అధికారి జి.విజయ శనివారం సందర్శించారు .ఇటీవల పదవతరగతి వందరోజుల యాక్షన్ ప్లాన్ పరిశీలనలో భాగంగా ఆమె తరచూ పాఠశాలలను సందర్శించి ఏవిధంగా అమలుజరుగుతుందో తానే స్వయంగా పరిశీలిస్తున్నారు.దీనిలో భాగంగా శనివారం పాఠశాలల్లో నిర్వహించిన జాతీయసైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. చిన్నారులు తయారుచేసిన వివిధ సైన్స్ ప్రోజెక్టులను చూసి వారిని అభినందించారు. అనంతరం పదవతరగతి విద్యార్ధులతో ముఖాముఖి నిర్వహించారు.ఇటీవల జరిగిన రోజువారీ స్లిప్ టెస్ట్ ల పేపర్లను పరిశీలించి ప్రగతి పరిశీలించారు. మంచి ఫలితాలు సాధిస్తే ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుందని ఆమె విద్యార్ధులకు తెలియజేశారు. ఆమె వెంట మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్,హెచ్.ఎమ్ లు పతివాడ విజయ, శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

## చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..

**ఎలమంచిలి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలోని జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎంఈఓ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ నేటి విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడం ఈ జాతీయ సైన్స్ దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. సుమారు 400 పైగా వివిధ వైజ్ఞానిక నమూనాలను విద్యార్థులు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల నమూనాలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల రీజినల్ ఇన్చార్జ్ ఏ సి ఓ పట్నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది, ప్రైమరీ ఇన్చార్జి శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ భవాని సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక ప్రశాంతి నికేతన్ ఎం.వీ.వీఎస్ మూర్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .స్కూల్ కరెస్పాండంట్ దొడ్డి వరాహ శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్ సి.వీ. రామన్ నోబెల్ పురస్కారాన్ని పొందిన సందర్భం గా ప్రతి ఏడాది ఈ రోజు సైన్స్ దినోత్సవాన్ని మనం నిర్వహించాకుంటున్నామని , విద్యార్థులు అందరు శాస్త్రీయ దృక్పదాని అలవర్చుకోవాలని అన్నారు . విద్యార్థులు ఉత్సహం గా పాల్గొని తమ తమ సైన్స్ ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు . కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు డి. శ్రీనివాస్ రావు , ఎం. బాలాకుమారి అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది పాల్గున్నారు

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**అనకాపల్లి ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)**



స్థానిక దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ కేఎల్ సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని పెద్దలు చెబుతుంటారు, సాక్షాత్తు కలియుగ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అనంతరం అన్నదానం చేయడం దేవాలయానికే కాక ఈ ప్రాంత ప్రజలు భక్తులు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నదానం అనేది ఎంతో మహత్యం కలిగినదని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు కార్యనిర్వహణాదికార కె చంద్ర తేజ,దేవాలయం ప్రధాన అర్చకులు పులకడం గిరిబాబు ధర్మకర్తలు గోలి మురళి, సిహెచ్ నూకరాజు, కొణతాల అరుణ, నిమ్మకాయల తులసి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్ డే.. పట్టణంలో ర్యాలీ నిర్వహించిన టైలర్లు..

**- 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ సదుపాయం కల్పించాలి. సత్యనారాయణ....**

**ఎలమంచిలి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



జాతీయ టైలర్స్ డే సందర్భంగా శనివారం పట్టణంలో ట్రైలర్స్ యూనియన్ అధ్యక్షుడు వియ్యపు సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ మండలం టైలర్ లందరూ పాల్గొని వైయస్సార్ విగ్రహం నుండి యూనియన్ బ్యాంక్ వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం పీవీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో బియ్యపు సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్ ఆర్థిక ఇబ్బందులు గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని, రెడీమేడ్ కంపెనీలు వచ్చిన తర్వాత టైలర్స్ జీవనో ఉపాధి క్లిష్టతరంగా ఉందని ఈ విషయంపై ప్రజాప్రతినిధులు అధికారులు పునరాలోచించి దర్జీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉన్న సొసైటీలను అభివృద్ధి చేయాలని, తమ మనుగడనకు ఉప్పు రాకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం ఆదుకోవాలని సబ్సిడీతో కూడిన లోన్లు మంజూరు చేయాలని, టైలర్ల షాపులకు 150 యూనిట్ ఉచిత విద్యుత్ అందించాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని, టైలర్లకు సామాజిక భవనం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుప్పట్ల శేషుబాబు, సత్యనారాయణ, డి సూరిబాబు, పిల్లా శివ, కారుకొండ భద్ర, శంకర్రావు, మల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు అండగా అనకాపల్లి జిల్లా పోలీసులు

**- రూ. 4.06 లక్షల ఆర్థిక సాయం అందజేసిన ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త)**



పోలీస్ శాఖలో నాలుగు దశాబ్దాల పాటు విశేష సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డుకు తోటి సిబ్బంది అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. అనకాపల్లి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో , కమ్యూనికేషన్ విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వహించి ఇటీవల రిటైర్ అయిన ఉప్పలపు రాజారావుకు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం తన కార్యాలయంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని హోంగార్డులు తమ ఒకరోజు డ్యూటీ అలవెన్స్ను స్వచ్ఛందంగా విరాళంగా సేకరించారు. ఇలా సేకరించిన రూ. 4,06,410/ విలువైన చెక్కును ఎస్పీ రాజారావుకు అందజేసి, ఆయన విశ్రాంత జీవనం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజారావు తన విధులను ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వహించారు. పదవీ విరమణ పొందిన సహోద్యోగికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో తోటి హోంగార్డులు చూపిన చొరవ వారి సేవా స్ఫూర్తి అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలన అధికారి సి.హెచ్.తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర 6వ మున్సిపల్ ఫెడరేషన్ మహాసభలను జయప్రదం చేయండి

**ఎలమంచిలి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గని శెట్టి ఏసుదాస్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ శానిటేషన్ గ్యారేజీ వద్ద ఎలమంచిలి మున్సిపల్ కార్మికులతో ఆరవ రాష్ట్ర మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులను అందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు పెంచాలని 12వ ఏరియర్స్ నీ వెంటనే అమలు చేయాలని తదితర రాష్ట్రవ్యాప్త మున్సిపల్ సమస్యలపై రాజమండ్రిలో జరిగే ఆరవ రాష్ట్ర మున్సిపల్ ఫెడరేషన్ మార్చి16.17.18. తేదీల్లో జరుగుతుందని ఈ మహాసభ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు సిహెచ్ వెంకటరమణ డి మహేష్ ఈ చంద్రరావు డి ఆది మూర్తి ఎం నాగరాజు భాస్కర్ రావు వై దుర్గారావు పాల్గొన్నారు.